"అధ్యాపకుల మేధస్సులో విద్యార్థి లోకపు ఉషస్సులు" "నలంద"కు అక్షర అధ్యాపకులే!

Nalanda
MAHILA KALASALA
(RESIDENTIAL)

STADIUM COMPLEX, BUNDER ROAD, VIJAYAWADA-10
PHONE:477193

శ్రీ I.V.కామేశ్వరరావు
శ్రీ K.బసవపూర్ణయ్య
శ్రీ A.V.సుబ్బారావు
శ్రీ K.రాంబాబు గార్ల
ఉత్తమ విద్యా బోధనలో నడుపబడుచున్న సంస్థ.

* అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన.
* సువిశాలమైన సురక్షిత వసతి.
* రూ.25/-లు చెల్లించి ఏప్రిల్ 15 నుండి అప్లికేషన్స్ పొందండి
* ఇం॥ ఇంటర్‌లో చేరువారికి ప్రవేశ పరీక్షల నిర్వహణ తేదీలు: 16-5-90 & 20-5-90
* క్లాసులు ప్రారంభం: 3-6-90

కరస్పాండెంట్: A.విజయబాబు

BHAVANI PUBS

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఆంగ్లేయ దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd No. H/HD 231

వ్యవస్థాపకులు: దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 77 సంచిక: 15 | హైదరాబాదు సోమవారం 16-4-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు

ఆదర్శమైన
రామ్ మేట్



ఖేతాన్
ఈ పేరే చాలు
available at
సప్లై బ్రదర్స్,
7-3-159 మెయిన్ రోడ్, హిందూపూర్
ఫోన్: - 21564.
మారుతి ఎంటర్‌ప్రైజెస్,
.ఎన్ రోడ్, ధర్మవరం.

యుద్ధభయాన్ని తొలగించండి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:
రెండుదేశాల విద్వంసానికి దారితీసే చర్యలేవీ భారత-పాక్ దేశాల నాయకులు చేపట్టరాదని 14 మంది ప్రముఖులు అదివారం విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ పరిస్థితి క్షీణించడంతో రెండు దేశాలమధ్య వైషమ్యం పెరిగిందని, రెండుదేశాల ప్రముఖనాయకుల ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాణాలు, ఆస్తులేకాక, రెండుదేశాల శత్రుత్వం పెరుగుతుందని, ఇప్పటికే పెరిగిన రక్షణఖర్చు మరింత పెరుగుతుందని ప్రకటనలో తెలిపారు.

భారత్-పాక్‌ల మధ్య పరిస్థితి సాధ్యమయినంత త్వరగా ప్రశాంతపడేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రకటన కోరింది.

లాని, శ్రీ ఎస్. ముల్లాకర్, శ్రీ బలరాజ్‌పూరి, జస్టిస్ ఆర్.ఎస్. నరుల(రిటైర్డ్), ప్రొఫెసర్ మహేష్‌సింగ్, శ్రీ భారత్‌పరివల, శ్రీ ఇందర్‌మోహన్, ప్రొఫెసర్ అమ్మిక్‌సింగ్, జస్టిస్ వి.ఎం. తార్కుండే, శ్రీ రజన్‌ద్వివేది, శ్రీ ఎన్.డి.పంచోలి ఉన్నారు. యుద్ధం జరిగితే అన్నిరకాల నష్టం తప్పదని ప్రకటనలో పేర్కొన్నారు.

భారత్, పాక్‌లకు ప్రముఖుల సూచన

...తో పరిస్థితి విషమించిందని ఇక్కడ ...రొక ప్రకటనలో పేర్కొన్నారు. ...మనమిప్పుడు మరో భారత-పాక్ ...ద్ధ సమీపంలోవున్నట్లుగా ఆందోళన ...వలసి వస్తోందని ఆయన అన్నారు. ...టనన్నవి సంతకాలుచేసిన వారిలో ...ఎనర్ రొమిల్లాథాపర్, లెఫ్టినెంట్ ...ల్ జె.ఎస్.అరోరా (రిటైర్డ్), ...ఫెసర్ రజనీ కొఠారి, శ్రీ రాం జెఠ్మ

కాశ్మీర్‌లో పరిస్థితి

జమ్ము, ఏప్రిల్ 15:
...శ్మీర్‌లోయలోని శ్రీనగర్, తదితర ...న పట్టణాలలో పారామిలటరీదళాలు ...ంటంటి తనిఖీచేసి అధికసంఖ్యలో ఉగ్రవాదులను అరెస్టుచేశాయి. ఆయుధాలు ...లు ...మార్తి (పేరూడా నిరవధికంగా సమా... పాది.

సిఆర్‌పిఎఫ్ ... వెంటరాగా ... దళాలు శ్రీనగర్‌లోని కకసరాయ్, ... లాల్‌బజార్ ప్రాంతాలలో గాలింపుచర్యలు కొనసాగించింది. బయటకు వెళ్ళే ప్రాంతాలలో సైనిక జవాన్లు మూసివేశారు. ...రాయి ప్రాంతంలో ఆదివారం ...మం ఉగ్రవాదులు సిఆర్‌పిఎఫ్‌పై ...పులు జరిపారు.

...వెళ్ళినవి చాలా మందిని నిర్బంధించినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

20న ఢిల్లీలో కార్మికమంత్రుల గోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:
...పారిశ్రామిక వివాదాలు, కార్మికసంఘాలలో మార్పులు తెచ్చే అంశాన్ని ...ల కార్మికమంత్రులు ఇక్కడ ఈ 20న జరిగే సమావేశంలో పరి...స్తారు. కేంద్ర కార్మికమంత్రి శ్రీ ...విలాస్‌పాశ్వాన్ అధ్యక్షతవహించే ఈ ...శంలో యాజమాన్యంలో కార్మి... భాగస్వామ్యాన్ని కూడా చర్చిస్తారు. ...తనిఖీదృష్ట్యా పరిశ్రమలవర్గీకరణను, ...నిధి పద్ధతులను సమావేశంలో చర్చిస్తారు. అసంఘటిత కార్మికసంక్షేమచర్యలను, సాంఘిక భద్రత పథకాలను, బాలలు, మహిళలు, విదేశాలకు వెళ్ళిన కార్మికచట్టాల అమలును సమీక్షిస్తారు.

సహకార రుణాల మాఫీకి చర్చలు

కాకినాడ, ఏప్రిల్ 15:
కేంద్ర ఆర్థికశాఖా మంత్రి శ్రీ మధు దండావతే త్వరలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయ సహకారరుణాల విషయమై చర్చించి రుణాలరద్దుకి సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంటారని సమాచార, ప్రసారాల శాఖా మంత్రి శ్రీ ఉపేంద్ర నేడు ఇక్కడ వెల్లడించారు.

మండల, జిల్లా ప్రజాపరిషత్ సమీక్షా సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ, జవహర్ రోజ్‌గార్ యోజన పథకాల్ని పరిశీలించామనీ పంచాయితీరాజ్ సంస్థలు, మున్సిపాలిటీలు ఈ పథకాన్ని విజయవంతం చేశాయనీ పేర్కొన్నారు.

గోదావరీ ప్రాంతంలో మురుగు నీటి పారుదల సౌకర్యాల్ని అధునీకరించి, వరదల్ని అరికట్టే చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

ఒళ్ళంతాకళ్ళతో ఢిల్లీకికాపలా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:
రాజధానిలో ఉద్రిక్తంగావున్న కీలక ప్రాంతాలలో భద్రతాఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయాలని కేంద్ర హోం మంత్రి శ్రీ ముఫ్తీమహ్మద్‌సయీద్ ఢిల్లీ పోలీసులకు, తదితర సంబంధిత అధికారులకు ఆదివారం ఆదేశాలు జారీచేశారు.

శుక్రవారంనాడు వాయువ్యఢిల్లీలో నడిచే బస్సులో బాంబుపేలి ఆరుగురి మరణానికి కారణమయిన సంఘటన అనంతరం శాంతిభద్రతల పరిస్థితి సమీక్షిస్తూ మంత్రి ఈ ఆదేశాలు జారీచేశారు. సీనియర్ పోలీసు, హోం మంత్రిత్వశాఖ అధికారుల సమావేశంలో పాల్గొంటూ శ్రీ ముఫ్తి వివిధప్రాంతాలలో తనిఖీని కట్టుదిట్టంగా అమలుపరచాలని కోరారు. భద్రతకు సంబంధించి పేర్వేరు విభాగాలమధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. శాంతిభద్రతల స్థాపనలో ప్రజల సహకారం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకుగాను ప్రజలను తమ కర్తవ్యం గుర్తించేలా చేయాలని, ఇందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సమీప రాష్ట్రాలతో సమన్వయం ఉండేలా చూడాలని హోం మంత్రి అన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కునేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఢిల్లీ పోలీసు కమిషనర్, డిటిసి చైర్మన్, హోం శాఖ సీనియర్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

అస్సాంలోని కోక్రాజార్, బొంగిగాన్ జిల్లాల్లో ఉగ్రవాద చర్యల పరిస్థితిని కూడా హోం మంత్రి సమీక్షించారు.

మెడినోవా డయాగ్నోస్టిక్ సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి వైద్య, ఆరోగ్య శాఖమంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డికూడా చిత్రం

లూధియానాలో పేలుడు

అయిదుగురి దుర్మరణం

చండీఘర్, ఏప్రిల్ 15:
పారిశ్రామిక పట్టణమైన లూధియానాలో ఉగ్రవాదులు ఒక ట్రాక్టర్‌లో పెట్టిన బాంబు పేలి ఐదుగురు మరణించారు. ఇరవై మంది వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

...ట్టీ-చేహాట్టాలు ముడిపడివున్న ఒక ట్రాక్టర్‌లో పెంచరిస్టులు ఈ బాంబు పెట్టారు. చాలా పెద్దశబ్దంతో బాంబు పేలిపోయి అక్కడికక్కడే ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు.

ఇది ఇలావుండగా భద్రతాదళాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు మరణించారు. 'భిండ్రన్‌వాలే టైగర్‌స్పోర్స్ ఆఫ్ ఖలీస్తాన్' సంస్థకు లెఫ్టినెంట్ జనరల్‌గా ప్రకటించుకున్న రవైన్‌సింగ్ అలియాస్ భాజీ అనే ఉగ్రవాది అతని అనుచరులు ఐదుగురు ఈ కాల్పుల్లో హతులయ్యారు. ఈ ఉగ్రవాద నరహంతకులు గత 24 గంటలలో పంజాబ్‌లో 13 మంది వ్యక్తుల్ని పొట్టన పెట్టుకున్నారు.

రాష్ట్ర పోలీస్ అధికారి శ్రీ కె.పి.ఎస్.గిల్ మాట్లాడుతూ రవైన్‌సింగ్ ఈ మధ్య చురుకుగా ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడనీ, అతనిని అతని అనుచరులు ఐదుగుర్నీ భద్రతాదళాలు తరన్‌తరన్ జిల్లాలోని ఫాలికా గ్రామంలో కాల్చిచంపాయనీ వెల్లడించారు.

గత రాత్రి కపుర్తలాజిల్లాలో ఉగ్రవాదులు జగజీత్‌సింగ్ అనే వ్యక్తిని కాల్చిచంపారు.

ఫిరోజ్‌పూర్ జిల్లాలోని జీరా పట్టణంలో ఉగ్రవాదులు బిట్టు అనే బాలుడ్ని కిడ్నాప్‌చేసి, తీసుకుపోగా, భద్రతాదళాలు గాలింపు చర్యలు చేపట్టి, అదేజిల్లాలోని లోఖాకలాన్ గ్రామంలోని బల్కార్‌సింగ్ నివాసంలో ఆ బాలుడ్ని కనుగొన్నారు. ఈ గాలింపులో భద్రతాదళాలు ఎ.కె.47 రివాల్వర్లు రెండు, 303 రైఫిల్, పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

ఆనందమార్గీయుల అరెస్టు

ఇద్దరు ఆనందమార్గీయులు అరెస్టుకావడంతో దేశంలో కొందరు సి.పి.ఎం. కార్యకర్తలను హత్యచేయాలని కుట్రపన్నుతున్న ఆనందమార్గీయుల వర్గం ఆచూకీ తెలుస్తున్నదని సరిహద్దు భద్రతాదళం అదనపు డి.ఐ.జి. బి.ఎస్. భిష్ట్ ఆదివారం చెప్పారు.

ఆనందమార్గీయులలో మానవ ముక్తి మోర్చా అనే వర్గం జనవరిలో ఏర్పడిందనీ, దీని సభ్యులకు పాకిస్తాన్ నుండి ఆయుధాలు అందుతున్నాయనీ విచారణలో తేలింది. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, బీహార్‌లలో సి.పి.ఎం. వారిని హత్యచేసేందుకు ఆనందమార్గ చీఫ్ అవదూత్ మహావీర్ ఆనంద్ నాయకత్వంలో ఈ ఉగ్రవాదదళం పనిచేస్తున్నది.

శనివారం సాయంత్రం మోర్చా సభ్యులు సురేష్‌కుమార్, రవీందర్‌సింగ్ యాదవ్ అలియాస్ సునీల్‌శర్మ అరెస్టయ్యారు. సరిహద్దులనుండి స్మగ్లయిన ఆయుధాలు వారి వద్ద ఉన్నాయి. విదేశాలలో తయారయిన 12 ఆటోమేటిక్ పిస్తోళ్ళు, 24 మేగ్జిన్లు, 345 రౌండ్ల మందుగుండు వారివద్ద దొరికాయి. పాకిస్తాన్ నుండి వచ్చిన ఈ ఆయుధాలు అజ్నవద్ద ఆనందమార్గీయులచేతికి చిక్కుతున్నాయి. ఆయుధాలు తెచ్చిన వ్యక్తి వాటిని ఇచ్చివేసి తప్పించుకున్నాడు.

అమృతసర్ వెళ్ళి ఆయుధాలు తెచ్చే వ్యక్తిని కలుసుకోవాలని వారికి ఆదేశాలు వచ్చాయి. యూరప్‌నుండి పనిచేసే ఉగ్రవాదదళం నుండి ఆదేశాలు అందాయి. వీటికోసం వారు అమృతసర్ రెండుసార్లు వచ్చారు. కానీ ఆయుధాలను తెచ్చే వ్యక్తిని కలుసుకోలేకపోయారు అని డి.ఐ.జి వెల్లడించారు. వారితో పాటు ఒకసారి ఒక అమ్మాయికూడా వచ్చింది.

మూడవసారి సురేష్‌కుమార్, రవీందర్‌సింగ్ యాదవ్ వ్యాపారస్థులతో అమృత్‌సర్ రైల్వేస్టేషన్ వద్ద గల ఒక హోటల్‌లో బస చేశారు. ఏప్రిల్ 10 నుండి వారక్కడ ఉండగా విదేశంనుండి అజ్ఞాతవ్యక్తి ఫోన్‌చేసి అక్షుద్రాలు అందాయా అని అడిగాడు. రెండు రోజుల తర్వాత ఒకవ్యక్తి వచ్చి వారిని అజ్నకు తీసికెళ్లాడు. అక్కడ వారికి ఆయుధాల సంచి ఇచ్చి ఆ వ్యక్తి అదృశ్యమయ్యాడు. వీరిరువురూ బస్టాండ్‌కు వస్తుండగా సరిహద్దు భద్రతాదళం వారిని అరెస్టు చేసింది.

వీరిరువురు విచారణలో ఈ వ్యవహారాన్నంతటినీ వివరించారు.

వారికి ఫోన్ చేసిన వ్యక్తి మాటలను బట్టి అతను ఫ్రెంచ్ దేశస్థుడని భావిస్తున్నారు.

ఆనందమార్గీయులపై సి.పి.ఎం వారి హింసాకాండ పెరుగుతున్న దృష్ట్యా ఆనందమార్గీయుల ఐదుగురు ఉన్నతస్థాయి నాయకులు జనవరి 5న సమావేశమై ఈ కార్యకలాపాల వ్యూహం పన్నారు.

అవదూత మహావీర్ ఆనంద్ నాయకత్వంలో మొదట సాంప్రదాయికమైన విల్లంబుల శిక్షణ ఇచ్చారు.

గిల్ 'ఉగ్రవాదంపై' గలభా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:
ఇటీవల 41 మంది ఉగ్రవాదులను నిర్బంధించవలసిందిగా ఆదేశిస్తూ, బంధించినవారికి రు.40,000 బహుమతినిస్తామని అంటూ పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ కె.పి.ఎస్. గిల్ జారీ చేసిన ఉత్తర్వులు తీవ్రంగా సంచలనం కలిగించాయి. ఆ 41 మంది పోలీసులు అన్వేషిస్తున్న ఉగ్రవాదులని శ్రీ గిల్ తన సిబ్బందికి పంపిన సర్క్యులర్ 5లో పేర్కొన్నారు.

అల్లకల్లోలంగా వున్న రాష్ట్రంలో సీనియర్ పోలీస్ అధికారి ఒకరు ఈ విధంగా ఉత్తర్వులు ఇవ్వడం ఆశ్చర్యం కలిగించలేదు. అయితే ఇంతక్రితం ప్రకటించిన 41 మంది పేర్లు తిరిగి పేర్కొనడం పలు అనుమానాలను లేవనెత్తింది. ఈ పేర్లతో గిల్ తిరిగి ఎందుకు సర్క్యూలర్‌లో పేర్కొన్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఈ పేర్లతో పేర్కొన్నవారికోసం పోలీసులు గాలిస్తున్నారని అంటూ శ్రీ గిల్ గత సంవత్సరం ఆగస్టు 30న ఒక

(మిగతా 2వ పేజీలో)

వచ్చేవారం కేంద్రమంత్రివర్గవిస్తరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:
ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కేంద్రమంత్రివర్గవిస్తరణ వచ్చేవారం జరుగవచ్చు.

కొందరుమంత్రులకు ఎక్కువపని ఉండడంతో మంత్రివర్గాన్ని స్వల్పంగా విస్తరించే యోచనతో ప్రధాని శ్రీ సింగ్ ఉన్నట్లు ప్రధానికార్యాలయం సమీపవర్గాల ద్వారా తెలిసింది.

కేబినెట్ సమావేశం, ఉపమంత్రులతో విస్తరణ జరగవచ్చు.

బుధవారంనాడు గోమాంగో పదవీస్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:
ఒరిస్సా కాంగ్రెస్(ఐ) కమిటీ అధ్యక్షునిగా శ్రీ గిరిధర్ గోమాంగో నియమితులయ్యారు. బుధవారం శ్రీ గోమాంగో పార్టీ పదవీబాధ్యతలు స్వీకరిస్తారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో ఐక్యతే పార్టీబలం అని శ్రీ గోమాంగో పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ పరువు ప్రతిష్టల్ని కాపాడుతూ ఒరిస్సా ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని మాజీ కేంద్రమంత్రికూడా అయిన శ్రీ గోమాంగో ఉద్బోధించారు.

రాష్ట్ర పార్టీలోని అన్నివర్గాల వ్యక్తుల అభిప్రాయాల్ని స్వీకరించి పార్టీ కార్యవర్గం ఏర్పరుస్తానని, క్లిష్టమైన పరిస్థితి ఎదురైతే కేంద్రనాయకత్వం పరిష్కరిస్తుందనీ ఆయన తెలియచేశారు.

వైద్యులకు 'డాక్టర్ సాబ్'

ప్రైవేటు ఆస్పత్రుల ఫీజులుపెండ...

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ ...
రాష్ట్రంలో ... తాము సివిల్ కేసులో ... క్రిమినల్ కేసులో సంగారెడ్డి ... రాష్ట్ర ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి చెప్పారు.

నగరంలోని పంజాగుట్టలోగల మెడినోవా డయాగ్నస్టిక్ సెంటర్ నూతన భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా అన్నారు. మెడినోవా డయాగ్నస్టిక్ సెంటర్ రోగులకు విస్తృత సేవలు అందించడంపట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు రాష్ట్ర ప్రభుత్వం సత్సంబంధాలు పెట్టుకొని రోగులకు అనితంగా సేవచేయడానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రైవేటు ఆసుపత్రులకు సరఫరా అయే వస్తువులపై ఎక్సైజ్ సుంకాన్ని 15 శాతం తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లపై పనివారు తీసుకోవల్సిన చర్యలపై త్వరలోనుండి ... చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శ్రేణి ఆసుపత్రులను నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుందని చెప్పారు. ఈ ఆసుపత్రులకు సంబంధించి 127 కోట్ల 50 లక్షల మూలధనం ఒకసారి కాగలదని మంత్రి చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరుపట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు కుంటుపడ్డాయని అన్నారు. సమావేశానికి మెడినోవా డయాగ్నస్టిక్ సెంటర్ చైర్మన్ శ్రీ టి.సి. రెడ్డి స్వాగతోపన్యాసం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఎక్సైజ్ సూపరింటెండెంట్
కార్యాలయం
రంగారెడ్డి జిల్లా.
L.No.E2/
/11/89 తేది:2-4-1990

వేలంనోటీసు

...క్ సూపరింటెండెంట్, రంగా... జిల్లా వారి కార్యాలయానికి చెం... ...త్య జీపు నం.AAU 3217 ...వున్న చోటనే వున్న విధంగానే ...తిమీద 19-4-90 నాడు ఉ... ...గంటలకు ఎక్సైజ్ సూపరింటెండెంట్, రంగారెడ్డి జిల్లా, నా... ...డా, కిషోర్ టాకీస్‌ఎదుట ...భాద్ వారి కార్యాలయంలో ...త్వరలోనుబడును.

జీప్ ...
...

'చెన్నా'ది 'కిచెన్ క్యాబినెట్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 15:
రాష్ట్ర ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గాన్ని 'కిచెన్ క్యాబినెట్'గా తెలుగుదేశంపార్టీకి చెందిన నలుగురు నాయకులు అభివర్ణించారు.

ఆదివారం ఉదయం తెలుగుదేశం లెజిస్లేచర్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో సర్వశ్రీ గాలిముద్దు కృష్ణమనాయుడు, ఎలిమినేటి మాధవరెడ్డి, రమాకాంత్, ఉమాపతి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖామంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం ఇటీవల శాసనసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో 99 లక్షలా 21వేల 768 రేషన్ కార్డులున్నాయని అయితే దీనిలో యాభైశాతం బోగస్ కార్డులున్నాయని మంత్రి ప్రకటించడంవల్ల వారుతీవ్రంగా విమర్శించారు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని వారు చెప్పారు. అయితే రాష్ట్రంలోని గ్రామాలలో పత్ర, భార్యా కూలీపనిచేస్తున్న వారికి సంవత్సరాదాయం మించిందని మండలరెవిన్యూ అధికారులు వారిదగ్గరున్న కార్డులను లాక్కొని రద్దుచేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అనుపచ్చకార్డులకు ఇస్తున్న 25 కిలోల సబ్సిడీ బియ్యానికి బదులు, 20 కిలోలే ఇచ్చి మిగతా 5 కిలోల స్థానంలో గోధుమలు సరఫరా చేయడంవల్ల వారు తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో గోధుమలు తినేవారి సంఖ్య చాలాతక్కువని వారు చెప్పారు.

సబ్సిడీ బియ్యం ధరపెంచేదిలేదని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె. లోకయ్య శనివారం రాజమండ్రిలో ప్రకటించారని అయితే శాసనసభలో పౌరసరఫరాల శాఖామంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం సబ్సిడీ బియ్యం కేజీను రెండు రూపాయలనుండి రెండున్నరకు పెంచుతామని ప్రకటించినట్లు వారుగుర్తు చేస్తూ మంత్రులిద్దరూ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తూ ప్రజలను తికమకపెడుతున్నారని వారు విమర్శించారు.

ఈ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి పాలిస్తు

(మిగతా 2వ పేజీలో)

మిట్టమధ్యాహ్నం

జంటనగరాలలో ఉష్ణోగ్రత
అత్యధిక-38.8 సెం.గ్రే
అత్యల్ప-28.2 సెం.గ్రే

వారం-వర్జ్యం

సోమవారం
ప్రమోదనామ సం. చైత్ర బహుళ షష్ఠి రాత్రి 10.31;
మూల సా. 7.47;
వర్జ్యం 6-1ల 7.47కు.

ఏప్రిల్ 19 విడుదల!



నైజాం: శ్రీ లక్ష్మీఫిలింస్, సీడెడ్: నాగార్జునఫిలింస్

మంచినీళ్లు ముడితే లేనిపోని రోగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15:

జంటనగరాలతో సహా రాష్ట్రంలోని 17 జిల్లాలలో భూగర్భజల కాలుష్యం తీవ్రమవుతోందట. ఆయా ప్రాంతాల్లోని అత్యధిక శాతం బావుల నీళ్ళలో ఫ్లోరైడ్, నైట్రేట్ లవణాలు, బాక్టీరియా క్రిములు ప్రమాదకరస్థాయిలో వున్నట్లు పౌర సర్వేలో వెల్లడయింది. అయితే ఈ 17 జిల్లాల్లో కృష్ణా, కర్నూలు, కరీంనగర్, గుంటూరు, నల్గొండ, ప్రకాశం జిల్లాల్లో మోతాదుకు మించిన ఫ్లోరైడ్, నైట్రేటు లవణాలున్నాయి.

ఫలితంగా ఫ్లోరైడ్ నున్నం నీటిద్వారా వెన్నెముకలోకి వెళ్ళి ఎముకల్లో పేరుకపోతుంది. ఈ నున్నం చురుకుగా వెన్నెముక వంగి నడుము వంగిపోతుంది. ఆకలి లాగా తగ్గిపోతుంది. యవ్వనంలోనే దంతాలు వూడిపోతాయి.

గ్రైనేట్ శిలలను ఆనుకునే ఫ్లోరైడ్ ఖనిజాలు భూమిలో నిక్షిప్తమైవుంటాయి. ఈ గ్రైనేట్ శిలలు జంటనగరాల్లోనూ మిగతా 17 జిల్లాలలోనూ వున్నందువల్ల ప్రమాదకరస్థాయిని మించిన ఫ్లోరైడ్ నీళ్ళలో మిళితమవుతున్నదని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

జంటనగరాలలోని దిల్‌సుఖ్‌నగర్, వైతన్యపురి, ఉప్పల్, ఘటకేసర్, బాలానగర్, పటన్‌చెర్వు, బోయిన్‌పల్లి, నల్లకుంట, మేడ్చల్, విద్యానగర్, బొలారం ప్రాంతాలలోని బావుల్లో ఫ్లోరైడ్ ఖనిజాలు ఏర్పడటంతో కాలుష్యం నెలకొన్నదని పరిశోధకులు పేర్కొంటున్నారు.

ఈ ప్రాంతంలోని నీటిని తాగవద్దనీ రసాయనిక పరీక్షజరిపిన తర్వాతే త్రాగమని అమద్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ ఆ మద్య ప్రజలను కోరింది కూడ. నీటిలో 0.82 మిల్లీగ్రాముల ఫ్లోరైడ్‌ను కలిపి విదేశాల్లో త్రాగుతారు. 0.82 మి.గ్రా. లకు [illegible] ఎముకలు దెబ్బతింటాయి. [illegible] లో 0.6 మిల్లీ గ్రాము [illegible] తీవ్రత [illegible]

ఫ్లోరైడ్ వున్నట్లు [illegible] బోయిన మోతాదుకు మించిన ఫ్లోరైడ్ వుంది.

'నాన్-నీస్'కు కారణమిదే!

నీటిలో ఫ్లోరైడ్‌శాతం హెచ్చుగా వున్నప్పుడు పిల్లలు తాగితే 'నాన్-నీస్' అనే జబ్బుకు గురవుతారు. ఈ జబ్బుకు గురైన పిల్లలకాళ్ళూ చేతులు సారించిన ధనుస్సుల్లాగా తయారవుతాయి. పోలియోనీస్‌నూ, నాన్- నీస్‌ను నయం చేసేందుకు మందులు లేవని డాక్టర్లు చెబుతున్నారు.

ఫ్లోరైడ్ కలిసిన నీళ్ళుతాగి పశువులు కూడ బలహీనమై పోతున్నాయి. పున రుత్పత్తి శక్తి కోల్పోయి, పాలివ్వటం కూడ తగ్గించేశాయి.

ఇది ఇలావుండగా తాగునీటిలో పరిమితికి మించిన ఫ్లోరైడ్ కృష్ణా, గుంటూరు, కర్నూలు, కరీంనగర్, ప్రకాశం, నల్గొండజిల్లాల్లో వుంది. ప్రకాశం జిల్లాలో అయితే ఈ ప్రమాదం మరి ఎక్కువగా వుంది. 1960-70 సంవత్సరాల మధ్య కాలంలో శాస్త్రవేత్తలు 556 గ్రామాల్లో బావుల్లోని ఫ్లోరిన్‌ను గణించి 486 గ్రామాలబావుల్లో 1.5 పి.పి. కన్నా ఎక్కువ ఫ్లోరిన్ వున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం ఆయా గ్రామాల్లో ప్రమాదకరమైన వాచ్చరిక బోర్డులు వేలాడదీసిందేతప్ప ఎలాటి చర్యలు తీసికోలేదు.

దర్శి ప్రాంతంలో కెల్లంపల్లి గ్రామంలోని మంచినీటిలో 20 పి.పి.ఎం. ఫ్లోరిన్‌వుండగా పాదిలి పరిసరగ్రామాల్లో 9 [illegible] 1 6 పి.పి.ఎం.దాకావుంది.

[illegible]పాదిలి, మర్రిపూడి, కొనకమిట్ల, దోన మండలాల్లోని 108 గ్రామాల్లో [illegible]

17జిల్లాల్లో భూగర్భజలకాలుష్యం

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

రక్తజ్వాల - సంధ్య35, రాజేశ్వర్, అమరావతి, వెంకటాద్రి
యమధర్మరాజు - ఓడియన్,అంజలి, మీరా డీలక్స్,నవరంగ్,రాజధాని, రామచంద్ర, శ్రీదేవి, సంపూర్ణ, శీష్‌మహల్
కోకిల - సుదర్శన్70,మీరా, శోభన,కోణార్క్,సత్యం, సురేష్, రాఘవేంద్ర, గీత(రామచంద్రాపురం)
పోలీస్‌అధికారి - తారకరామ,మనోహర్
శ్రావణశుక్రవారం - శాంతి
కలియుగఅభిమన్యుడు - దీపక్, కృష్ణచిత్రమందిర్(ఉప్పల్)
లాయర్‌విశ్వనాథ్ - శ్రీనివాస
ప్రేమయుద్ధం - సుదర్శన్35
పరమానందయ్యశిష్యులకథ - వెంకటేశ
కొండవీటిదొంగ - దేవి70,ప్రతాప్
ఇదేంపెళ్ళాంబాబోయ్ - స్వామి (సనత్‌నగర్)
కిరాతకుడు - ప్రశాంత్,విజయలక్ష్మి
శివ - శ్రీరమణ,సాధియేటర్
పోలీస్‌భార్య - సుభాష్, యాదగిరి, రాజ్
మాయింటికథ - అప్సర,రాధిక
రాముడుభీముడు - సంధ్య70
చెవిలోపువ్వు - శ్రీనివాస(ఉప్పల్)

హిందీ

బడ్‌నామ్ - జమ్మచ్,రాజాడీలక్స్, శ్యామ్,విలన్,షమా,తిరుమల
ఆజాద్‌దేశ్‌కేగులామ్ - పరమేశ్వరి, అంజు, ఆరాధన
దుష్మన్ - సప్న
దేశ్‌ప్రేమి - వెంకటరమణ
అమీరీగరీబీ - రామకృష్ణ35
బ్రేక్ - మహేశ్వరి
దీవార్ - ప్యాలస్
కిషన్‌కన్హయ్యా - సంతోష్
సనీఫ్ - నటరాజ్
మైనేప్యార్‌కియా - రామకృష్ణ70, అజంతా, విమల్, లంబా
మిస్టర్‌ఇండియా - గోకుల్
పాప్‌కాలంత్ - పద్మావతి
జీతేహైషాన్‌సే - లత

ఇంగ్లీషు

సిల్క్ - కుమార్70, లాంబా
బ్రైడ్‌టైడ్ - సప్తగిరి,శివ
హార్ట్‌అటాక్ - స్కైలైన్
సిరాక్ - పాలిటేర్

హాట్‌టార్గెట్ - స్టెర్లింగ్
మూన్‌రేకర్ - ఆనంద్
స్కార్‌ఫేస్ - సూర్య70
క్రోకడైల్‌డుండీ2 - సంగీత70
ఎటేల్ ఆఫ్‌లవ్ - కమల్
మోడరన్‌టైమ్స్ - సూర్య35

మలయాళం

ఎన్నైతేడి - లైట్‌హౌస్

ఉదయంఆటలు

తెలుగు

యమధర్మరాజు - మహేశ్వరి
కోకిల - రామకృష్ణ35,దీపక్,ప్రశాంత్
శ్రావణశుక్రవారం - సంధ్య35, సత్యం,అమరావతి,నటరాజ్
పులి - సుభాష్
పోలీస్‌భార్య - తారకరామ, మీరాడీలక్స్, కోణార్క్
ప్రేమయుద్ధం - పరమేశ్వరి,మంజు
దసరాబుల్లోడు - రాజధాని
తాతమనవడు - శ్రీదేవి
శివ - వెంకటరమణ
పోలీస్‌అధికారి - సుదర్శన్35, వెంకటాద్రి
దేశోద్ధారకుడు - సంధ్య70
చెవిలోపువ్వు - శాంతి
మోడల్‌గరల్ - విమల్
రావుగారింట్లోరౌడీ - మనోహర్
అంకుశం - మీరా
రక్తజ్వాల - నవరంగ్, మేనక, రామచంద్ర, సురేష్
కలియుగఅభిమన్యుడు - సుదర్శన్70, అంజలి
విచిత్రసోదరులు - రాజేశ్వర్, ద్వారకామాయి
ముత్యమంతముద్దు - శ్రీనివాస
చిన్నరాజా - పద్మావతి

హిందీ

మైఆజాద్‌హూ - ఆరాధన
మేరీజంగ్ - ఆనంద్
బడ్‌నామ్ - అజంతా,శోభన
అగ్నిపథ్ - సంతోష్
జాంబాజీ - సప్న
మత్‌చూక్ - విజయ్
యుద్ధ్ - జమ్మచ్
రాత్‌కేబాదీదేమ్ - రాజాడీలక్స్
మొహబ్బత్ - శ్యామ్

ఇంగ్లీషు

మోడరన్‌టైమ్స్ - సంగీత70
బాటిల్ క్రీక్ బ్రాల్ - సూర్య70

గిల్ 'ఉగ్రవాదంపై' గలభా

(1వ పేజీ తరువాయి)

సర్క్యులర్ జారీ చేశారు. దీని చట్ట బద్ధతను సవాల్ చేస్తూ అకాలీదళ్ చీఫ్ పదవి వగ్గాల ప్రముఖ నాయకుడు శ్రీ సిమ్రంజిత్‌సింగ్‌మాన్, శ్రీ ప్రకాష్ సింగ్ బాదల్, శ్రీ గురుచరణ్‌సింగ్ తోహ్రాలు కలసి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి ప్రతిగా శ్రీ గిల్ ఈ రెండవ సర్క్యులర్ జారీ చేసి వుంటారని భావిస్తున్నారు.

మొదటి సర్క్యులర్ ఈ ఉగ్రవాదులను 'నిర్బంధించడం లేదా అంతం చెయ్యడం' జరగాలని శ్రీ గిల్ ఆదేశించినట్లు అకాలీ నాయకులు పిటిషన్‌లో ఆరోపించారు. ఇది 'ప్రభుత్వ ఉగ్రవాదం' అని వారు వ్యాఖ్యానించారు. ఒకరిని చంపడానికి శ్రీ గిల్ అధికారాలు ఇవ్వడం రాజ్యాంగం హామీ ఇచ్చిన జీవించే హక్కును ఉల్లంఘించడమేనని వారు విమర్శించారు. రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రకారం చట్ట ప్రకారం హత్య చేసినట్లు నిరూపితమైతే తప్ప కోర్టులద్వారా కూడా మరణశిక్ష విధించడానికి వీలులేదు.

ఈ కేసు విచారణకు వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు వాయిదా కోరింది. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిని రద్దుగా చేసుకోడానికి సిద్ధంగాలేదు. అందువల్లనే శ్రీ గిల్ రెండవ సారి జారీ చేసిన సర్క్యులర్‌లో 'అంతం చేయడం' 'లిక్విడేషన్' అన్న పదం తొలగిపోయింది. సేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి మొదటి సర్క్యులర్‌తో ఎటువంటి సంబంధం లేనందున పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని మూడవ విచారణలో అటార్నీ జనరల్ శ్రీ సోరీ సోరాంజ్జి పిటిషనర్లకు విజ్ఞప్తి చేశారు.

నల్గొండరైతులను ఆదుకోండి

హైదరాబాద్, ఏప్రిల్ 15:

నల్లగొండజిల్లాలోని పలుప్రాంతాల్లో వడగళ్లవానవల్ల రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాలని ధామరభీమనపల్లి సర్పంచ్ శ్రీ సి.హెచ్. వెంకటరెడ్డి, తె.దే. స్థానికనాయకుడు శ్రీ జి. శౌరిరాయన్న, శివన్నగూడెం రైతు సేవాసహకారబాంక్ డైరెక్టర్ శ్రీ కె.జయరాజు ఒక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

మర్రిగూడా, నాంపల్లి మండలాల్లో వడగళ్లవానవల్ల రు. 2 కోట్ల మేరకు పరిపంట నష్టమైందని, అనేక ఇళ్ళకప్పులు నాశనమైనాయని వారు అన్నారు. బాధితులకు సహాయం అందించడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు.

శాసనసభలో ఈ వడగళ్లవాన గురించి రభస జరిగినా మంత్రులెవరూ యింతవరకు ఈ ప్రాంతంలో పర్యటించలేదని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి ఈ ప్రాంతాల్లో పర్యటిస్తే ప్రజలకు జరిగిన నష్టం తెలుస్తుందని వారు అన్నారు. ఇళ్ల కప్పులు ధ్వంసమైనవారికి రు. 500 వంతున, రైతులకు రు. 1000ల వంతున తక్షణమే ఆర్థికసహాయాన్ని అందించాలని కూడా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భూ పరిరక్షణ దీక్ష

బొంబాయి, ఏప్రిల్ 15:

వివిధ దేశాలలో ఈ నెల 22న 'భూమండల పరిరక్షణ దినోత్సవం' పాటిస్తారు. ఇంతకుముందుకనీవినీఎరుగని విధంగా ప్రదర్శనలు జరుగుతాయి. భూమండల పర్యావరణానికి విఘాతం కలిగించే చర్యలు ఆపవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ప్రపంచంలోని వివిధ వర్గాలను, ప్రజలను కలుపుతూ ఈ ప్రదర్శనలు జరుగుతాయి.

పల్లెపల్లెనా ప్రజలు అన్ని ఖండాలలో ఈ కార్యక్రమం జరుపుకొంటారు. భూమండల పరిరక్షణ చర్యలు తీసుకొంటామని ప్రతిజ్ఞచేస్తూ పర్యావరణ సమస్యలు పరిష్కరించడంలో విధాన నిర్ణాయకులకు సహకరించవలసిందిగా ప్రభుత్వాలను కోరుతారు. ఉష్ణమండల సతతహరితారణ్యాలు-పంట భూముల నాశనం, జనాభా పెరుగుదల, వాతావరణ మార్పులు, వ్యర్థ విషపదార్థాలు, పారిశ్రామిక కాలుష్యం, జీవజాతుల దైవిధ్య వినాశనం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ ప్రధాన సమస్యలు.'

భూమండల పరిరక్షణ దినోత్సవం నిర్వహించడానికి ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలలో సంస్థలు ఇప్పటికే ఒక్కటయ్యాయి. 20 సంవత్సరాల క్రితం మొదటిసారి 'భూమండల పరిరక్షణ దినం మొదటిసారి 1970 ఏప్రిల్ 22న నిర్వహించుకోవడం జరిగింది. ఆరోజున 2 కోట్ల ఫుంది అమెరికన్‌లు సీటీ, వాడు, శబ్ద కాలుష్యానికు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు.

10,000 స్కూళ్లు, 20వేల విశ్వవిద్యాలయాలు-కాలేజీలు ఈ 'భూమండల పరిరక్షణ దినం 'జరుపుకొన్నాయి. అప్పటి నుండి భూమండల పరిరక్షణకు తగుచర్యలు తీసుకోవడం ప్రారంభమైంది. వివిధ దేశాలలో ఈ మేరకు అవసరమైన చట్టాలు కూడా జారీ అయ్యాయి వీటిని అమలు జరపడం ఖర్చులాదిమందు ఉత్సాహంగా పాల్గొనడం ప్రారంభించారు. రెండు దశాబ్దాల తరువాత తిరిగి ఇప్పటికి ప్రతివారూ పర్యావరణాన్ని శుద్ధిచేయడానికి నడుంకట్టారు. ఓజోన్ పొరకు రంధ్రాలు పడడం, అమ్లవర్షాలు మొదలైనవి తీవ్రమైన సమస్యలుగా ప్రజలు పరిగణిస్తున్నారు.

తారస్థాయికి చేరినసోవియట్ ద్రవ్యోల్బణం

మాస్కో, ఏప్రిల్ 15:

సోవియట్ యూనియన్‌లో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోవడంపట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆర్థిక స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న బాల్టిక్ దేశాలలో యీ పరిస్థితి మరింత తీవ్రంగా వుంది.

బాల్టిక్ దేశాలలో పెద్దదైన లిథువేనియా రానున్న ఏప్రిల్లో ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి కార్యక్రమాన్ని రూపొందించుకుంది. అయితే లిథువేనియాకు స్వంత బాంకింగ్ వ్యవస్థ ద్రవ్యవిధానం వుంటేనే యీ కార్యక్రమం సఫలమవుతుందని దానిని రూపొందించిన వారు అన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను సహకార సంఘాలకు, వ్యక్తులకు, బృందాలకు విక్రయించడం యీ కార్యక్రమంలో ఒక భాగం. ఆదాయంరాని సంస్థలు, సర్వీస్ సెంటర్లు, నిర్మాణ మరమ్మత్తు సంస్థలు, నిర్మాణ యంత్రాల తయారీ కేంద్రాలు, ఉత్పత్తిదారులకు అవసరంలేని యంత్ర పరికరాలు, యితర సాధనాల విక్రయం అప్పుడే ప్రారంభమయింది. అయితే కొనుగోలుదారులు ఆ సంస్థ ఏ రంగంలో ప్రావీణ్యతను సాధించిందో ఆ రంగం నుండి దానిని మార్చరాదు.

లిథువేనియాలో వస్త్రాలు, చెప్పులు, ఆహారపదార్థాలు, డిపెండెంట్ల సరఫరా బాగా తగ్గిపోయింది. రూబుల్ కొనుగోలు శక్తి 13 నుండి 14 కోపెక్‌లకు పడిపోయింది.

వినియోగదారుల వస్తువులను విలాసవస్తువులు, నిత్యావసర వస్తువులుగా విభజించడం ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో ప్రధాన చర్య కాగలదని లిథువేనియా ఆర్థిక కళాశాస్త్రవేత్త, పార్టీ నాయకుడు కెస్తూతియాగ్లాదెకాస్ అన్నారు. విలాసవస్తువుల విక్రయానికి ప్రత్యేక దుకాణాలను తెరవాలని, లిథువేనియా బడ్జెట్ అవసరాలు తీర్చడానికి ఆ వస్తువుల ధరలు మార్కెట్ ధరకు సన్నిహితంగా వుండాలని కూడ ఆయన సూచించారు. నిత్యావసర వస్తువులు చవకగా, సాధారణ ప్రజానీకానికి అందుబాటులో వుండాలని ఆయన చెప్పారు.

సహకార సంఘాల పురోగతిని ప్రోత్సహించడం, సేద్యపు యూనిట్ల సామర్థ్యాన్ని పెంచడానికి వాటిని ప్రయివేటు పరం చేయడం, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు ధరలను పెంచడం, ఉత్పత్తి రంగంలో వేతనాలను క్రమబద్ధం చేయడంవంటి చర్యల ద్వారా వస్తువుల కొరతలను తీర్చవచ్చునని ఆయన సూచించారు.

ఆచితూచిఅడుగేస్తున్న రుమేనియా

బుఖారెస్ట్, ఏప్రిల్ 15:

రుమేనియా ప్రజాస్వామ్యం చరిత్రలో అతిక్లిష్టసమస్యను ఎదుర్కోబోతోంది. కమ్యూనిస్టు నియంతృత్వం పరిగగొట్టిన రుమేనియన్లు తమ లక్ష్య సాధనలో ఏ విధంగా ముందడుగు వేయాలన్నది నేర్చుకొంటున్నారు.

ఎటువంటి తప్పుచేసిన ప్రస్తుతం పాతి పెట్టిన గతకాలపు భూతం తిరిగి తలెత్తుతుందేమోనని భయపడుతున్నారు. సెసెస్కూ పతనం చెందినప్పటినుండి అనేక క్రొత్తపార్టీలు పుట్టుకొచ్చాయి. అవి అన్నీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకొంటూ కమ్యూనిజం విరుద్ధవైఖరిని అవలంబిస్తున్నాయి.

ప్రస్తుతం మూడుశక్తులు రుమేనియా ప్రజాస్వామ్యాన్ని ప్రగతివథంలో నడిపిస్తున్నాయి.

మితవాదులు, వివిధవర్గాల ప్రజలతో ఏర్పడిన నేషనల్ సాల్వేషన్ ఫ్రంట్‌లు ప్రధానమైనవి. ప్రస్తుతం క్రొత్తగా పుట్టిన అతివాద, మితవాదులకు మధ్య ప్రజాస్వామ్యవాదులు కొందరు పుట్టుకొచ్చారు. సుమారు 20 వర్గాలు లేదా పార్టీలకు చెందినవారు ప్రజాస్వామ్యవాదులుగా చెలామణి అవుతున్నారు. వచ్చేనెల 20న జరగనున్న ఎన్నికల్లో వీరు అధికారపీఠం చేపట్టవచ్చని భావిస్తున్నారు.

అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న నేషనల్ సాల్వేషన్ ఫ్రంట్ రుమేనియా భవిష్యత్తులోకూడా తన చేతిలో ఉండగలదన్న ధీమా వ్యక్తం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితులకు అనువైన వాస్తవమైన లక్ష్యంగల కార్యక్రమాలు తాను మాత్రమే రూపొందించగలనని పేర్కొంది. అతిశక్తుల సిబ్బందితో అంచెలవారీగా కమ్యూనిజం అంతం చేయడానికి తాను కట్టుబడివున్నానని సాల్వేషన్ ఫ్రంట్ తనను తాను అభివర్ణించికొంది.

మార్కెట్ వ్యవస్థను వ్యక్తులపరంచేయడానికి, ఆధునిక రాజకీయవిధానాలు అవలంబించడానికి నేషనల్ సాల్వేషన్ ఫ్రంట్ సుముఖత వ్యక్తం చేస్తోంది. కమ్యూనిస్టు వ్యవస్థ ఆర్థిక విధానాన్ని ధ్వంసం చేయడానికి జాతీయ ఆర్థికవిధానాన్ని సత్వరం వికేంద్రీకరణ చేయడం మంచిదికాదని ఈ పార్టీ అభివర్ణించింది.

మితవాద సజ్జాలైన క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ, నేషనల్ లిబరల్ పార్టీ, సోషల్ డెమొక్రటిక్ పార్టీలు ప్రంట్ విధానాలను విమర్శిస్తున్నాయి. సెసెస్కూలేని కమ్యూనిస్టుపాలనను ప్రజలనెత్తిమీద రుద్దడానికి ప్రంట్ ప్రయత్నిస్తోందని ఇవి విమర్శించాయి.

'చెన్నా'ది 'కిచెన్ క్యాబినెట్'

(1వ పేజీ తరువాయి)

న్నారాలేక మంత్రులు రోశయ్య, నమరసింహారెడ్డి, చెంగారెడ్డి పాలిస్తున్నారో అర్థం కావడం లేదని వారు చెప్పారు. ఒక మంత్రి శాఖకు సంబంధించి మరో మంత్రి మాట్లాడడం ఈ రాష్ట్రంలో ప్రథమమని వారు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం వల్ల మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు పేరు వచ్చిందన్న అసూయతోనే బియ్యం రేటును పెంచుతున్నట్లువారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఎంత బియ్యం కావాలన్నా ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని వారు అన్నారు.

హరిజనులపట్ల మొసలికన్నీరు

రాష్ట్రంలో హరిజన సంక్షేమానికి వందకోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి శనివారం జరిగిన అంబేద్కర్ జన్మదినోత్సవ సభలో ప్రకటించడం పట్ల వారు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో హరిజన సంక్షేమానికి 1988-89వ సంవత్సరంలో 97 కోట్లు, 89-90 లో 99 కోట్లు కేటాయించగా ఈ ప్రభుత్వం 1990-91లో కేవలం 71 కోట్లు కేటాయించి మొసలి కన్నీరు కారుస్తున్నదని వారు విమర్శించారు. బడ్జెట్‌లో హరిజన సంక్షేమానికి 100 కోట్లు కేటాయించకుండానే కేవలం నోటిమాటలతో ముఖ్యమంత్రి చెప్పడం పట్ల వారు తీవ్రంగా విమర్శించారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం 1988-89వ సంవత్సరంలో 115 కోట్లు, 89-90లో 120 కోట్లు కేటాయించగా 1990-91 వ సంవత్సరంలో 80కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని వారు విమర్శించారు. దీన్ని బట్టి చూస్తుంటే ఈ ప్రభుత్వానికి హరిజన-గిరిజన, బలహీన వర్గాలపై ఎంతప్రేమ ఉందో అర్థమవుతోందని అన్నారు.

హరిజనులపై దౌర్జన్యం

రాష్ట్రంలోని బడాయిగడ్డ, ఎలారెడ్డిపేట, అత్మకూరు, బతుకమ్మకుంట తదితర ప్రాంతాలలోని హరిజనులపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రికానీ, మంత్రులు కానీ, ఏమీపట్టనట్లు వ్యవహరించడంపట్లవారు తీవ్రంగా విమర్శించారు. చిత్తూరు జిల్లా నగరిలో ఇటీవల జరిగిన పోలీసు కాల్పులలో ముగ్గురు చనిపోగా 16 మంది గాయపడ్డా ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ప్రకాశం జిల్లా పేరిగడ్డ తెలుగుదేశం పార్టీకి చెందిన హరిజన సర్పంచ్ శ్రీ వెంకటేశ్‌ను కాంగ్రెస్ పార్టీ వారు దారుణంగా హత్యచేశారని, అలాగే కృష్ణాజిల్లా కంచికచర్లలో మంత్రి మొక్కపాటి వెంకటేశ్వరరావు అనుచరుడు ఒక హరిజన యువకుడిని హత్యచేసినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నదని వారు విమర్శించారు.

గోర్బచెవ్ సమర్థన

సమస్యలులేని దేశం లేదు

మాస్కో, ఏప్రిల్ 15:

'భూప్రపంచంలో ఎక్కడైనా అసలు గొడవలు లేకుండా శాంతివున్న ప్రదేశం ఉందా? ఉంటే చెప్పండి. నేను అక్కడకు వెళ్లి దాని అధ్యయనం చేసి నేర్చుకొంటాను' రష్యా అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ కొద్ది సంవత్సరాల క్రితం చెప్పిన సమాధానమిది. రష్యాలో జాతికల్లోలాలపై కారణం వివరించవలసిందిగా కోరుతూ ఒక పత్రికా ప్రతినిధి అడిగినపుడు ఆయన ఈ విధంగా బదులిచ్చారు.

సోవియట్ రాజకీయవ్యవస్థను కేన్సర్‌లా పట్టి పీడిస్తున్న వ్యాధుల ముసుగును క్రెమ్లిన్ గడ్డెనెక్కిన వెంటనే గోర్బచేవ్ తొలగించారు. జాతిపరమైన కలహాలు వాటిలో ప్రధానమైనవి.

గోర్బచేవ్‌పై ఈ విషయంలో ఉన్నత స్థాయి వ్యక్తులనుండే దాడి మొదలైంది. కె.జి.బి మాజీనేత యూరీ ఆంద్రిపోవ్ ఉద్రిక్తపరిస్థితి గురించిన వివరాలు మొదటిసారి బయటపెట్టారు. ఈ ఆందోళనలు వారసత్వంగా సంక్రమించినవేనని ప్రభుత్వం పేర్కొంది. పార్టీ సెంట్రల్ కమిటీ ప్లీనరీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆంద్రిపోవ్ ప్రభుత్వంపై ఎదురుదాడి చేశారు. ప్రభుత్వం చెప్పినదాన్ని ఖండించారు.

సోవియట్లు పెద్దన్నగా వ్యవహరించే తీరు, బాల్టిక్ రిపబ్లిక్‌లలో నివసించే గిరిజనుల మానసికస్థితి, మైనారిటీల 'సాంస్కృతిక ఆధిక్యత' భావన మొదలైనవన్నీ జాతిపరమైన కలహాలు తలెత్తడానికి ప్రధానకారణాలుగా నిలిచాయి. అక్కడి వాస్తవపరిస్థితి గురించి సి.ఐ.ఎతో సహా సోవియట్‌తరులకు చాలా తక్కువగా తెలుసు. లియొనిర్ బ్రెజ్నెవ్ మరణానంతరం అత్మహత్య చేసుకొన్న ఎస్.రషీద్ వంటి ప్రముఖులుకూడా ఉజ్బెక్ తదితర రిపబ్లిక్‌ల ప్రజలు పేరేజాతివారని బహిరంగంగా ప్రకటించిన సంఘటనలు కోకొల్లలు.

ఆంగ్లం తెలిసిన విదేశీయునితో మాట్లాడడానికి లిథ్వేనియన్లు, ఎస్టోనియన్లు, లాత్వియన్లు ఆంగ్లభాషనే ఉపయోగిస్తారు. రష్యా భాష వారికి సాంస్కృతిక అస్పృశ్యత క్రిందే లెక్క.

అక్కడ సమైక్యత ఎంత కృత్రిమంగా ఉంటుందో ఒక ప్రముఖుడు ఇలా వివరించాడు. 'రష్యన్లైన మనం, యుక్రేనియన్లు సహోదరులం' మనం' కలసి చైనాలో రష్యన్లను అణచివేద్దాం. ఉజ్బెక్‌ల పీచమణచడానికి రష్యన్లమైన మనం, బైలో రష్యన్లు, ఉక్రేనియన్లు ఏకమవుదాం.....' అలా సాగుతుంది. సమైక్యతకోసం లెనిన్ సృష్టించిన ఈ 'తంత్రాన్ని' స్టాలిన్- ఆయన వర్గం ఎలా విధ్వంసం చేసిందో వివరించాడు. రెండవ ప్రపంచయుద్ధసమయంలో స్టాలిన్ స్వతంత్ర రిపబ్లిక్ అయిన చెచెన్ ఇంగ్విషేను నామరూపాలులేకుండా చేశాడు. యుద్ధంలో గాయపడిన సైనికులను తీసుకువస్తున్న రైలును పేల్చివేసినందుకు చెచెన్-ఇంగ్విష్‌లపై స్టాలిన్ కక్షగట్టాడు. అక్కడ ఉన్న 30 లక్షల మంది ప్రజలను సైబీరియాకు తరలింపచేశాడు. సోవియట్ చరిత్రపుటల్లో మరకలున్న చరిత్రపుటలు ఇటువంటివి ఎన్నెన్నో!

కృత్రిమంగా ప్రజలపై విధించిన 'సమైక్యత' వల్లే ప్రస్తుత పరిణామాలు తలెత్తాయని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న ఆర్థికసమస్యలను గోర్బచేవ్ బృందం ఈ రోజుకాకపోతే రేపైనా పరిష్కరించగలుగుతుంది. అయితే జాతికలహాలు ఎలా నివారించాలో తెలియడం లేదు. ఒకనాటికి జాతిఐక్యంగా నిలవడానికి కారణమైన 'రష్యన్ జాతీయత' నేడు కనుమరుగవుతోంది.

జాతి కలహాలను పేర్చాటువాదానికి నేరైన సమాధానం చెప్పడానికి గోర్బచేవ్‌వద్ద, 'స్టాలినిజం' తప్ప తక్షణాయుధ మేదీలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రాజ్యరూపశిల్పి, ప్రతిఅంశంలోనూ రాజీపడే గోర్బచేవ్‌కు క్లిష్టమైనపరిక్ష ప్రారంభమైందనే పలువురి అంచనా.

ప్రధాని ప్రకటనపై బస్సు అసంతృప్తి

కలకత్తా, ఏప్రిల్ 15: పాకిస్తాన్ చర్యలను ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండమని మాత్రమే ప్రధాని శ్రీ వి.పి. సింగ్ దేశ ప్రజలను కోరారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు శుక్రవారంనాడిక్కడ అన్నారు.

ఢిల్లీలో జరిగిన అంతర్రాష్ట్ర మండలి ప్రదమ సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన అనంతరం శ్రీ బసు మాట్లాడుతూ "మాకు పాకిస్తాన్‌తో యుద్ధం వద్దు" అని అన్నారు. ప్రధాని చేసిన ప్రకటన యుద్ధ పరిణామాలను ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధం కండని దేశ ప్రజలకు చెప్పిందేతప్ప మరేమీ కాదని ఆయన అన్నారు.

ముఖ్యంగా పాకిస్తాన్ రెచ్చకొట్టడం మొదలుపెట్టిన తర్వాత కాశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితిని ఎదుర్కోవడానికి దౌత్య కార్యకలాపాల ద్వారా పటిష్టమైన [illegible] తీసుకోవడం అవసరమని ఆయన అన్నారు.

తెలుగుగంగపై తిరుపతిలో చర్చలు

తిరుపతి, ఏప్రిల్ 15: (నవవార్త):తెలుగుగంగ విషయమై తిరుపతిలో ముఖ్యమంత్రి చెన్నారెడ్డితో ఈనెల 21, 22 తేదీలలో ఏర్పాటు చేయబడిన ముఖ్యమంత్రుల స్థాయి సమావేశానికి హాజరుకావడానికి, కర్నాటక ముఖ్యమంత్రి తన అంగీకారాన్ని తెలిపారని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్ పవార్ తన హాజరు విషయమై ఇంకా నిర్ధారించవలసి వుందని వెంకయతిలాల్, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ చెంగారెడ్డి తెలిపారు.

**మద్రాసుకు 15టి.యం.సి.ల మంచినీటి

ఆదోని జీవిత భీమాశాఖ ప్రగతి

ఆదోని, ఏప్రిల్ 15: ఆదోని యల్.ఐ.సి. బ్రాంచి ప్రగతి వివరిస్తూ బ్రాంచి మేనేజరు శ్రీ ఆర్. వెంకటరామయ్య విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, 1987-88 లో రు. 7 కోట్ల వ్యాపారం, 88-89 లో రు. 11 కోట్ల వ్యాపారం 89-90 లో రు. 14 కోట్ల 50 లక్షల వరకు పెరిగిందని కేడవ యల్.ఐ.సి. డివిజన్‌లో ఆదోనిశాఖ ప్రముఖస్థానం వహించిందని అన్నారు. 1989-90 లో 5 వేల పాలసీలపై రు. 14 కోట్ల 50 లక్షల కొత్తన వ్యాపారం చేసి నిర్ణయించిన లక్ష్యాలను అధిగమించినట్లు ఆయన అన్నారు.

జీవితభీమా వ్యాపారాభివృద్ధికి ఏజెంట్లు, డెవలప్‌మెంటు ఆఫీసర్లు మూలస్తంభాలని ఆయన అన్నారు. శ్రీ సంతోష్‌కుమార్ అనే బ్రాంచి డెవలప్‌మెంటు ఆఫీసరు ఈ సంవత్సరం రు. 3 కోట్ల వ్యాపారం చేసి ఒక కొత్త రికార్డు నెలకొల్పారని, శ్రీ యన్. కె.వి. సుబ్బయ్య, రు. 2 కోట్లు, శ్రీ గంగాధరయ్య రు. 2 కోట్లు, శ్రీ నలింబేగ్ రు. 1.5 కోట్లు వ్యాపారం చేసినట్లు, ప్రముఖ ఏజెంటు శ్రీ పి. శంకరయ్యగుప్త రు. 1 కోటి వ్యాపారం చేసి కర్నూలుజిల్లాలో ప్రథమస్థానం వహించినట్లు శ్రీ వెంకట్రామయ్య తెలిపారు.

పాలసీదార్లకు సేవలను త్వరగా అందించుటకు, పాలసీగడువు పూర్తి అగు కారీకులు, కమీషన్ సెటిల్‌మెంట్లు, మెచ్యూరిటీ క్లైంస్ తెలియచేయుటకు 'సూపర్‌మాక్స్' కంప్యూటరు 31-1-90 న ప్రవేశంచేసినట్లు ఆయన తెలిపారు.

మురిగిపోయిన 1081 పాలసీలను పునరుద్ధరించి రు.2 కోట్ల 20 లక్షల వ్యాపారం అమలులోకి వచ్చి పాలసీదార్లకుమేలు కలిగించినదని, క్లైమ్స్‌సెటిల్ మెంటు వెనువెంటనే త్వరితంగా చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 1074 పాలసీలు మెచ్యూరిటీ క్లైమ్స్‌కు సంబంధించిన రు. 36 లక్షలు సెటిల్‌చేయడం జరిగిందని, చనిపోయిన 82 పాలసీదార్లకు చెల్లించవలసిన రు. 17 లక్షలు వారసులకు చెల్లించడం జరిగిందని,15 మందికి సుమారు రు. 6 లక్షలు గృహనిర్మాణానికి అప్పులు మంజూరు చేసినట్లు, మరో 20 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు బ్రాంచి మేనేజరు శ్రీ వెంకట్రామయ్య చెప్పారు.

గ్రామీణప్రాంతంలో జీవితభీమా కార్యకలాపాలు వ్యాప్తికిగాను రూరల్ కెరీర్ ఏజెంట్లును నియమించినట్లు, సుమారు 50 మంది 60 శాతం భీమా వ్యాపారం అభివృద్ధి చేసినట్లు ఆయన చెప్పారు. ఆదోని బ్రాంచి పరిధిలో 8 గ్రామీణ కెరీర్ ఏజెంట్లున్నారని, వారి ఖర్చులకుగాను మొదటి సంవత్సరం రు.120, రెండవ సంవత్సరం రు. 100 ఇవ్వడం జరుగుతుందని, త్వరలోనే వారికి వాహన సౌకర్యాలు సమకూర్చుటకు ప్రతిపాదనలున్నట్లు తెలిపారు.

యల్.ఐ.సి. వ్యాపారాభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన శ్రీ మోహనదాసు, శ్రీ ఉమాకాంతన్, శ్రీ వేణుగోపాలచారి, శ్రీ హాగ్డే, శ్రీ చంద్రమౌళికి బ్రాంచి మేనేజరు శ్రీ ఆర్. వెంకట్రామయ్య కృతజ్ఞతలు తెలిపారు.

అసిస్టెంటు బ్రాంచి మేనేజరు శ్రీ యం. ఆర్ మోహన్‌దాస్ వందన సమర్పణ గావించారు. (కం)

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సవ్యసాచి ముఖర్జీకి మొమెంటో అందజేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి.

వ్యవసాయరంగంలో ఉత్పత్తిలక్ష్యాలను అధిగమించిన రాష్ట్రం

తిరుపతి, ఏప్రిల్ 15: (నవవార్త): 1990-91 సంవత్సరానికి ఆహారధాన్యాలు 139 లక్షల టన్నులు గానూ, మామిడిగింజలను 24 లక్షల టన్నులు గానూ ఉత్పత్తి లక్ష్యాన్ని కేంద్రం నిర్ణయించినట్లు వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి తెలిపారు. ఇటీవల ఉప ప్రధాని దేవీలాల్ ఏర్పాటు చేసిన రాష్ట్రాల వ్యవసాయ శాఖామంత్రుల సమావేశానికి శ్రీ జనార్దనరెడ్డి హాజరైనారు. 1989-90 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 130 లక్షల టన్నులు కాగా,133 లక్షల టన్నులు ఉత్పత్తి అయ్యాయని ఆయన అన్నారు. అదేవిధంగా గత సంవత్సరం మన రాష్ట్రం సూమారుగింజల ఉత్పత్తిలో ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి ఆదనంగా 4 లక్షల టన్నులను ఉత్పత్తి చేయటం జరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ యొక్క గణనీయ కృషికి కేంద్రం ఎంతో సంతృప్తి చెంది, రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి తన కేటాయింపును పెంచిందని ఆయన అన్నారు. ఈ కేటాయింపు గత సంవత్సరం16.75

జనార్దనరెడ్డి

కోట్ల రూపాయలుండగా, ఈ సంవత్సరం 25.75 కోట్ల రూపాయలు ఉందని ఆయన వివరించారు. ఇది 1990-91 సంవత్సరానికి అన్ని రాష్ట్రాల కేటాయింపు కంటే అధికమని మంత్రి అన్నారు.

కేంద్రం రాష్ట్రాలకు సరిపడినంత ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సరఫరా చేయకుండా, ప్రతి రాష్ట్రానికి ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించి చేతులు దులుపుకుంటున్నదని, ఈ విషయంలో సమగ్రమైన విధానం అమలరించాలని తాను ఢిల్లీ సమావేశంలో డిమాండ్ చేసినట్లు శ్రీ జనార్దనరెడ్డి తెలిపారు.

వ్యవసాయ కూలీల సంక్షేమానికై ఒక నిర్దిష్ట పథకాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని తాను ఆ సమావేశంలో కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

కర్షక పరిషత్ భవిత్యం ఏమిటని ప్రశ్నించినప్పుడు, దీన్ని గురించి ముఖ్యమంత్రితో ఏప్రిల్ 17వ తేదిన తాను సమావేశమవుతున్నట్లు, దీని విషయమై తుది నిర్ణయాన్ని ప్రస్తుత విధాన సభ సమావేశాలు ముగింపులోగా తీసుకోవటం జరుగుతుందని అన్నారు.

స్వాతంత్ర్యయోధులపై ఇంత నిర్లక్ష్యమా?

కర్నూలు, ఏప్రిల్ 15: స్వాతంత్ర సమరయోధులకు ఎలాంటి ఉచిత బస్ ప్రయాణాలు, నెలసరి భృతితో పెంపుదలలు కల్పించలేమని రాష్ట్ర ఆర్థిక మంత్రి పేర్కొనడం స్వాతంత్రయోధులను నిర్లక్ష్యంచేయడమేనని, ఒకవైపు కేంద్ర ప్రభుత్వం వీరికి అనేక సౌకర్యాలు కల్పిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం విచారకరమని, గత 'దేశం' ప్రభుత్వం కూడా వారికి ఎలాంటి రాయితీలు కల్పించక విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వంకూడా అదే బాటలో నడవడం అభిలషణీయం కాదని, వీరికి రాయితీలు కల్పించడంలో విముక్త విడనాడాలని కర్నూలు జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షుడు శ్రీ గుర్రం వెంకటరెడ్డి, ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మాకురావలసిన వేతనం ఇవ్వండి

తుంగతుర్తి, ఏప్రిల్ 15: ప్రతి సంవత్సరం వయోజన విద్యాబోధనకు కొత్త వ్యక్తుల్ని నియమిస్తున్నారు. 1989 సంవత్సరంలో వయోజనులకు విద్యాబోధన చేసిన తమకు ఒక నెలలో జల వేతనము, మూడునెలల కిరోసిన్ బిల్లు చెల్లించవలసి వున్నదని శ్రీ పి. యాదగిరి, శ్రీ యన్. నర్సమ్మ తెలియచేశారు. తమకు రావల్సిన బకాయిల విషయమై సంబంధిత సూపర్‌వైజర్ని ప్రశ్నిస్తే, నిర్లక్ష్యంగా జవాబిస్తున్నారనీ, కనుక ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తమకు రావల్సిన వేతనం ఇప్పించవలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు.

రింకూగుప్తా వివాహం

ఇండోర్, ఏప్రిల్ 15: ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి రింకూగుప్తా ఈనెల 11న తోటి క్రీడాకారుడు జయేష్ ఆచార్యను వివాహమాడింది. మల్‌హార్‌గంజ్‌లోని ఒక దేవాలయంలో జరిగిన ఈ వివాహానికి ఇరువురి బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు హెచ్చు సంఖ్యలో హాజరైనారు.

నగరంలో ఆత్మహత్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: నగర శివారులో వివిధప్రాంతాలలో నివశిస్తున్న ఐదుగురు మహిళలు వివిధ కారణాలవల్ల ఒకేరోజు ఆత్మహత్యలు చేసుకున్నారు.

ఉప్పల్ ప్రాంతంలో శ్రీమతి నర్సమ్మ (70) అనే వృద్ధమహిళ కడుపునొప్పిని భరించలేక విషయం తాగి ఆత్మహత్య చేసుకుంది.

ఈ కేసును ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కుషాయిగూడా ప్రాంతంలోని కృష్ణానగర్ కాలనీలో నివశిస్తున్న శ్రీమతి కొండమ్మ(40) కూడా కడుపునొప్పిని భరించలేక బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసును కుషాయిగూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్ నివాసి శ్రీమతి పోచమ్మ(50) కుటుంబ తగాదాలవల్ల విషం తాగి ఆత్మహత్య చేసుకుంది

ఈ కేసును మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అదేవిధంగా రాజేంద్రనగర్ పరిధిలోని సహదేవ్‌షరీఫ్ ప్రాంతనివాసి శ్రీమతి కె. రాజమణి(30) అనే గృహిణి కుటుంబ తగాదాలవల్ల విషం తాగి ఆత్మహత్య చేసుకుంది.

ఈ కేసును సహదేవ్‌షరీఫ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

షాబాద్ ప్రాంతంలో నివశిస్తున్న శ్రీమతి నాగమణి(25) కుటుంబతగాదాలవల్ల విషం తాగి మృతి చెందింది.

ఈ కేసును షాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కరెంటుషాక్‌తో వ్యక్తిమృతి

నాచారం ప్రాంతంలోని పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న శ్రీ హరిబాబు(20) అనే యువకుడు విద్యుత్ ఘాతంవల్ల మృతి చెందాడు.

ఈ కేసును నాచారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దారిదోపిడి

దిల్‌షుక్‌నగర్ ప్రాంతంనుంచి లూనా మీద వెళ్తున్న శ్రీ జి. విఠల్‌రెడ్డి, ఆయనమిత్రుణ్ణి రోడ్డుమీద ఆపి, గుర్తు తెలియని ఆరుగురు వ్యక్తులు దౌర్జన్యంగా ఆయనమెడలోని బంగారుగొలుసును దొంగిలించుకుని పారిపోయారు.

ఈ కేసును సదార్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య

మీర్‌చౌక్ ప్రాంతంలోని ఆంధ్ర కేఫ్ వద్ద మహ్మద్‌బిన్ అహ్మద్ అనే పేరు మోసిన రౌడీని కొంతమంది దారుణంగా హత్య చేశారు.

అబ్దుల్‌ఘని, అబ్దుల్‌రసూల్, మహ్మద్ షా తదితరులు నేరస్తులుగా పోలీసులు తెలిపారు.

ఈ కేసును మీర్‌చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కలర్‌టీవీచోరీ:

మోండా మార్కెట్‌లో నివసిస్తున్న శ్రీ భిందాస్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలుపడి రూ. 12 వేల విలువైన కలర్ టీవీని దొంగిలించారు.

ఈ కేసును మార్కెట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అనంతపురంజిల్లా ఐ.ఎన్.టి.యు.సి సభ

అనంతపురం, ఏప్రిల్ 15: అనంతపురం జిల్లా ఐ.ఎన్.టి.యు.సి కార్యవర్గ సమావేశం ఈ నెల 22వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు అనంతపురంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుందని ఐ.ఎన్.టి.యు.సి అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ పి. ఖలీఖుల్లాఖాన్ తెలిపారు. (వి)

స్వేచ్ఛ,న్యాయంపరిరక్షణ బాధ్యతకోర్టులపై ఉంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజలకు సమగ్రన్యాయం పరిరక్షించాల్సిన బాధ్యతను రాజ్యాంగం న్యాయవ్యవస్థపై ఉంచిందని, ఈ వ్యవస్థ ఎంతో ఉన్నతమైనదని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సవ్యసాచి ముఖర్జీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ అధికారులసంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.

న్యాయనిర్వహణ ఒక శాస్త్రీయదృక్పథంతో, సంప్రదాయానుసారంగా ఉండాలనీ, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా న్యాయవ్యవస్థ రూపొందాలని, అందుకోసం న్యాయమూర్తులందరూ అంకిత భావంతో తమ విధులను నిర్వర్తించాలని ఆయన అన్నారు.

రాష్ట్ర న్యాయశాఖ అధికారులసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం.జె.విజయవర్ధనరావు మాట్లాడుతూ తాము సివిల్ కేసుల్లో ఐదేళ్ళ నుండి, క్రిమినల్ కేసుల్లో మూడేళ్ళనుండి పెండింగ్ కేసులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. న్యాయమూర్తుల జీతభత్యాలు సవరించాల్సిన ఆవశ్యకతను గమనించాలని హైకోర్టు బెంచిలోకి జిల్లా జెడ్జీలను తీసుకొనే విధానాన్ని కూడా పునఃపరిశీలించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యోగేశ్వరదయాల్ కూడా విచ్చేశారు.

వ్యవసాయ మార్కెట్‌లో దోపిడికి నిరసనగా రైతు సదస్సు

ఆదోని, ఏప్రిల్ 15: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా, రైతుల వంటలకు గిట్టుబాటు ధరలకు గ్రేడింగు కోతకు వ్యతిరేకంగా ఆయకట్టు భూములకు, సాగునీటి సరఫరాకు, పీటీ పరువా తగ్గింపుకు, నుందులు, ఎరువులు సర తగ్గింపుకు తదితర రైతాంగసమస్యలపై ఈ నెల 20 న ఆదోని ఉన్నత విద్యాలయ ఆవరణలో రైతు సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆదోని ప్రాంతం పోరాటకమిటీ కన్వీనర్ శ్రీ బి. నారాయణ తెలిపారు. రాష్ట్ర రైతుసంఘం, అఖిలభారత కిసాన్ సభ్యుడు [illegible] పాల్గొన్నారు. [illegible] రైతులు దోపిడీకి గురి అవుతున్నారనీ, వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి తక్కువ ధర నిర్ణయించడం, తూకాలలో మోసం, గ్రేడింగులో మోసాలు, సరుకు అమ్మన వెంటనే డబ్బు చెల్లించకపోవడం, వెంటనే డబ్బు కావాలంటే 2 శాతం వడ్డీ రైతులనుండి వసూలు చేయడం సరుకు అమ్మినవెంట రాత రైతు దళారికి రు. 2 కమీషను చెల్లింపు, ఇనేకాక గుమాస్తాలు, సీవర్లు, కాటాదారులు హమాలీలు తదితరులు రైతులను దోచుకోవడం జరుగుతోందనీ వారన్నారు. యార్డు అధికారులు ఏమీ పట్టించుకోక రైతులను దళారీల దయాదాక్షిణ్యాలకు వదిలివేశారని వారన్నారు.

పార్టీలు, ప్రభుత్వాలు మారినా రైతు సమస్యలు పరిష్కరించడం జరుగలేదని, రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, ధర నిర్ణయంలో రైతుకు ఏ మాత్రం అవకాశం కల్పించడం జరుగలేదని, గిట్టుబాటు ధర లేక రైతు అప్పరపాలై గ్రామాలు వదలి వలస పోతున్నారని వారన్నారు. కరెంటు కోతతో రైతులు నష్టపోతున్నారని, మోటార్లు ఎన్నోకాలిపోయాయని వారన్నారు. కె.సి. కెనాలు, తుంగభద్రకాలువల క్రిందగల ఆయకట్టు భూములకు నీరు అందడం లేదని, అధికారులు అండదండలతో వాన్ ఆయకట్టు రోజుకు రోజు పెరిగిపోతున్నదని ఎన్నో సంవత్సరాల నుంచి కాలువల మరమ్మతులకు నోచుకోలేదని వారన్నారు. కేంద్రం ప్రకటించిన రైతుల ఋణాలమాఫీ పథకం ఆచరణలోనే గండికొట్టిందని, పాలకవర్గాలు చెప్తున్న సబ్సిడీలు, రాయితీలు భూస్వాములకే పరిమితం అవుతున్నాయని వారన్నారు. రైతు సమస్యలపై ఒక సదస్సు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు.

అప్పుల విషయం తేల్చకపోతే ఆందోళన చేపడతాం

మెదక్, ఏప్రిల్ 15: చిన్న, సన్నకారు రైతులకు పదివేల రూపాయలలోపు బ్యాంకు అప్పులను రద్దు చేస్తామని వాగ్దానం చేసిన జనతాదళ్, అధికారంలోకిరాగానే జాతీయ బ్యాంకులకు పరిమితం జేసి, కో ఆపరేటివ్ బ్యాంకు అప్పులను గాలికొదిలేయడం శోచనీయమని, మండల ప్రజాపరిషత్తు వీఎంపీ శ్రీ వి. జగదీశ్వర్ విమర్శించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి బ్యాంకు అప్పులకోసం రైతులను వేధించమని ఒకవైపు ప్రకటిస్తుండగా, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. రోశయ్య మరో వైపు అధికారులను రైతులపై ఉసిగొల్పుతుండడం వలన రైతులకు దిక్కుతోచటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చిల్లిగవ్వలేని రైతువద్దకు అప్పులవసూలుకు పోయిన అధికారులు వేధిస్తున్నారని ఆయన తెలిపారు.

చిన్న,సన్నకారు రైతులు సహకార బ్యాంకుల ద్వారానే ఋణాలు పొందారని, జాతీయబ్యాంకుల నుండి అప్పతీసుకున్నవారు కేవలం ధనిక రైతులు, భూస్వాములేనని, కేంద్రప్రభుత్వనిర్ణయం ఉన్నవాళ్ళకు మేలు చేయడమేనని ఆయన అన్నారు.

ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

రైతుల ఋణాల విషయం తేల్చకపోతే పెద్ద ఎత్తున సమ్మెలను, బంద్‌లను; రాస్తారోకోలను నిర్వహిస్తామని ఆయన తెలియచేశారు.

హోమియోవైద్యం ప్రయోజనకరం

అనంతపురం, ఏప్రిల్ 15: పేదలు అధికంగా కలిగిన భారత్‌లో హోమియోపతి వైద్యం ఎంతైనా అవసరం అని అనంతపురం జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ బి. నారాయణరెడ్డి పేర్కొన్నారు. డా, హానీమన్ 235 వ జయంతి ఉత్సవ సభకు ముఖ్య అతిథిగా శ్రీ నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హోమియో వైద్యులు డా.సి.ఎ.జి. కృష్ణమూర్తికి సన్మానం చేశారు.

ఈ సభలో డా. గంగిరెడ్డి, ప్రొఫెసర్ కామక్షయ్య, డా. విజయ్‌కుమార్, డా. యన్.వి. రమణ, డా. పుల్లయ్య తదితరులు పాల్గొని డా. హానీమన్ జీవిత విశేషాలు, వైద్యరంగంలో ఆయన సేవల్ని గూర్చి ప్రసంగించారు.

ముందుచూపువల్లే మందగించింది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: రాష్ట్రంలో నక్సలైట్ల సమస్యని రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు భూతద్దంలోంచి చూపెడుతున్నారనీ, అయితే రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించటంవల్ల నక్సలైట్ల హింసాకాండ తగ్గిందని, నగరాలలో జరిగే మత ఘర్షణ, భూమి తగాదాలలో జరిగే హింసాకాండతో పోల్చితే నక్సలైట్ల హింసాకాండ చాలా స్వల్పమైనదనీ మాజీ మంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కేశవరావు ఆదివారంనాడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదనీ, నక్సలైట్ల సమస్య మన ప్రజాస్వామ్య విధానానికి ఒక ఛాలెంజ్ లాంటిదనీ, దీన్ని కేవలం శాంతి భద్రతల సమస్యగా భావించరాదనీ, ప్రజల సమస్యలను పట్టించుకొనే రాజకీయ, పరిపాలనా విధానాల ద్వారా ఈ సమస్యను ఎదుర్కోవచ్చునని ఆయన అన్నారు.

మన రాజ్యాంగం, చట్టాలు ప్రజా ప్రయోజనాలకై ఉద్దేశితమైనవే అయినా ఆచరణలో మాత్రం ప్రజలకు చాలా దూరంగా వున్నాయనీ, ఈ స్థబ్దతనైనే గ్రామీణ ప్రాంతాల్లో అలజడి జరుగుతున్నదనీ, తమ హక్కుల సాధనకై పోరాడాలనే చైతన్యం ప్రజలలో కలిగిందని శ్రీ కేశవరావు అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు తగిన న్యాయం జరిగేటట్లుగా అన్ని రాజకీయ పక్షాలూ ప్రయత్నించాల్సిన సమయం ఆసన్నమైందనీ, కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన 20 సూత్రాల ప్రణాళికను అమలు చేయాలనీ, గ్రామీణులకు నీరు, విద్యుత్ సరఫరా, విద్య, రైతుకూలీలకు సరియైన వేతనాలు తదితర అంశాలపై పని చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై వున్నదనీ, కాంగ్రెస్ కార్యకర్తల సేవా కార్యక్రమాలు గ్రామాల్లోనే అట్టడుగు స్థాయిల్లోకి చేరాలని శ్రీ కేశవరావు కోరారు.

దినఫలం

16-4-1990 సోమవారం

గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. చైత్ర మాసం బ. షష్ఠి, సోమవారం.

1990 సం.ఏప్రిల్ 16, సోమవారం, సోమ: బ. షష్ఠి, రా. 10-31, మూల : పా. 7-47.

వర్జ్యం : పా. 6-01 మొదలు 7-47 వరకు.

1990 సం.ఏప్రిల్ 17 మంగళవారం, మంగళ: బ. సప్తమి, రా. 12-01, పూ.షా : రా. 9-55.

వర్జ్యం : ప. 6-14 మొదలు 7-58 వరకు.

ఈ

మేషం : పత్రికాధిపతులకు, పాత్రికేయులకు, దర్శక నిర్మాతలకు అనుకూల సమయం, విద్యావేత్తల సహాయమున్నది. సాంఘికంగా మేలే.

వృషభం : వ్యవహారరీత్యా మేలైన దినం. శుభదాయకం. కృషి లోపం లేకుంటే అన్ని విధాలా మేలే. ఆరోగ్య లోపం లేకుండా చూసుకోండి.

మిథునం : చలనచిత్రరంగాభివృద్ధి, కృషి లోపం లేకుంటే అన్ని విధాలా మేలే. బంధువర్గాన ఏదో మేలు చేకూరనున్నది. బహుశా వివాహ చర్చలు కావచ్చు.

కర్కాటకం : ధనలోపం లేదు. మాతవ మిత్రులు చేరుతారు. యత్న కార్యసిద్ధి, సజ్జన సాంగత్యం. సుఖశాంతులు, శుభదాయకమైన దినమే.

సింహం : అపూర్వ వస్తుపేకరణకు అస్కారం. మాతవ మిత్ర సమాగమం. రాజకీయరంగాభివృద్ధి. చలనచిత్ర రంగాభివృద్ధి, గ్రహించాలి.

కన్య : ధనలోపం లేదు. వ్యాపారలోపం లేదు. ధన కనక వస్తు వాహనాసుకూలం. సభా మర్యాద యున్నది. యత్న కార్యసిద్ధి, సుఖశాంతులు.

తుల : ప్రచారంగావ అభివృద్ధి, రాజకీయంగా మేలు, ధనాధ్యుల సహాయమున్నది, యత్న కార్యసిద్ధి, శ్రీమూలకానందం, గ్రహించండి.

వృశ్చికం : శుభదినం. వ్యాపారాన అనుకూలత యున్నది. ధనలోపం లేదు. పరులవలన చిక్కిన డబ్బు వసూలగుటకు అస్కారమున్నది.

ధనుస్సు : మాతవ మిత్రులు చేరుతారు. చాలాకాలంగా రాని డబ్బు, యత్నించి సాధించుకోవాలి. స్థితియందు మార్పు లేదు. లాభదాయకమే.

మకరం : వ్యవహారరీత్యా మేలైన సమయం. ఆదరించేవారున్నారు. కళారంగాన వృద్ధి యున్నది. రచయితలకు చక్కని అవకాశాలున్నాయి. పాత్రికేయులకు మేలైన దినం.

కుంభం : ప్రసిద్ధులను కలుసుకొంటారు. ధనలోపం లేదు. సుఖశాంతులున్నాయి. ఆదాయం లేకపోలేదు. చలనచిత్రరంగానకాశాలున్నాయి. దూర ప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యమున్నది.

మీనం : సుఖశాంతులు, ఆదాయమందు పెంపు, రచయితలకు, గాయకులకు, పత్రికాధిపతులకు మేలు, సజ్జన సాంగత్యమున్నది, మేలే.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

మురికికాలువల పూడికతీసే ఉద్యోగిని నియమించండి

తుంగతుర్తి, ఏప్రిల్ 15: జవహర్‌రోజ్‌గార్ నిధులతో తుంగతుర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోని గ్రామాలు కొన్ని సమ్మెలకు నోచుకున్నాయి. పంచాయితీకి స్వంతభవనాలు, మురికినీరు కాలువల నిర్మాణం బదులుకు తరగతి గదులు ఇలా అన్ని గ్రామాల్లోనూ కొన్ని పనులు చేశారు. అయితే మురికి కాలువల్లో పూడుకుపోయిన మట్టిని తొలగించటానికి ప్రతి పంచాయతి కనీసం ఒక ఉద్యోగిని అయినా నియమించవలసినదిగా ప్రజలు కోరుతున్నారు.

ఆదర్శమైన రూమ్ మేట్



ఖేతాన్
ఈ పేరే చాలు

Available at
గుప్తా బ్రదర్స్,
7-3-159మెయిన్‌రోడ్,హిందూపూర్
ఫోన్: 21564.
శ్రీ మారుతి ఎంటర్‌ప్రైజెస్,
ఆర్.ఎన్ రోడ్, దర్శనవరం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ
ది ఎక్సైజ్ సూపరింటెండెంట్
కార్యాలయం
రంగారెడ్డి జిల్లా.
C.R.No.E2/12711/89 తేది:2-4-199

వేలంనోటీసు

ఎక్సైజ్ సూపరింటెండెంట్, రంగారెడ్డిజిల్లా వారి కార్యాలయానికి చెం[illegible] ప్రభుత్వ జీవు నం.AAU 3217 అదివున్న నోటీసు వున్న విధంగానే పర్దతిమీద 19-4-90 నాడు ఉ[illegible] 11 గంటలకు ఎక్సైజ్ సూపరింటెండెంట్, రంగారెడ్డి జిల్లా, నా[illegible] గూడా, కిషోర్ టాకీస్‌ఎదుట [illegible]బాద్ వారి కార్యాలయంలో వేయబడును.

[redacted]

(సం)భాజీమొహియుద్దీ[illegible]
ఎక్సైజ్ సూపరింటెండెం[illegible]
రంగారెడ్డి జి[illegible]

తెలుగుసమాచారం
R.O.No.13/AD1/C2/90

ఏప్రిల్ మొదటి సంచిక వెలువడింది!



ప్రత్యేక వ్యాసాలు:-
- ఊపిరితిత్తుల వ్యాధులు, నివారణ
- రకరకాల జ్యూస్‌లు
- షాపింగ్ చేయటం కూడా ఓ కళే!

కథలు:-
★ డ్యూటీ
★ అజిత
★ మౌనవ్రతం
★ ఏమి మనసులో ....
★ అంతరాలు
★ ట్రీట్‌మెంట్

సీరియల్స్ :- - ప్రగతి పథంలో ....
- బల్లకట్టు - నన్ను వెళ్ళిపోనీరా

శీర్షికలు :- కుట్టు శిక్షణ, సుభాషితాలు, కుక్కరి జాగ్రత్తలు శ్రీరామ పెళ్ళి ఎస్తరి, నాటికీ, నేటికీ స్త్రీ ప్రతిపత్తి, పాకశాస్త్రం బట్టలు ఎక్కువ కాలం మన్నాలంటే, చిన్నారి చిలిపి పనులు, మహిళావికాసం, ప్రసారభారతి వస్తే టి. వి. బాగుపడుతుందా?

కలువ బాల
ఆంధ్రపత్రికవారి వనితాభ్యుదయ పక్షపత్రిక!

Printed and Published for NageshwaraRao,EstatesLtd., by S. Nageshwara Rao, at the Andhra Patrika Press 1-2-365/5, Gaganmahal,Domalguda,Hyderabad-29. Editorial Adviser: S.Radhakrishna,Editor: C.V. Rajagopa Rao[Hyderabad], Phones: Business:68092, Editorial:68037

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు MINAR FANS

మరో మన్వంతరం

66

జొల్లిముంత నాగేశ్వరరావు

శ్రీధర్‌గారు తనవంక ఆశ్చర్యంగా చూస్తూ అలాగే నిలబడిపోయేసరికి ఆనంద్‌కు విషయం అర్థం కేలేదు.

'నమస్తే అంకుల్!'

'... ... ...'

'నన్నుచూడాలన్నారంటు...'

వెనుగ్గా నిలబడిన సంధ్య వైపుకి తిరిగి,

'బేబీ...నీవు చెప్పిన కుర్రవాడు-' మధ్యలోనే ఆగిపోయాడు.

'అవునుడాడీ! ఆనంద్ బావగారి పేరును మాత్రం సూచించకుండా ఆయనలో వున్న మీకు తెలీని విషయాలన్నింటినీ, నాకు తెలిసినంతవరకు చెప్పేశాను.' సంధ్య చిన్నగా నవ్వింది.

'ఇష్టంలేక కట్టుకథా?' అనుమానాన్ని ముఖమంతా పులుముకుని శ్రీ ధర్‌గారు అడిగారు.

'మాశారా డాడీ ఎదుట వున్న వ్యక్తి బావనేనరికి మీకు అన్నీ అనుమానాలు తలెత్తాయి. అయినా ఇప్పుడేముంచుకుపోయింది డాడీ! ఇప్పటికీ బావ నన్ను ఆరాధిస్తూనేవున్నారు. మీరు మీ అభిప్రాయాన్ని చెప్పండి.'

'బేబీ! నన్ను మానసికంగా ఎందుకు చిత్రవధకు గురిచేస్తావ్! నువ్ చెప్పిందే నిజమైతే ఆ స్థానంలో ఎవరున్నా సహించను-' అంటూ ఆనంద్ వైపుకి తిరిగి -

'మిస్టర్ ఆనంద్ ! నీవు సంధ్యను ప్రేమిస్తున్నావా?'

ఈ అనుకోని ప్రశ్నకు ఆనంద్ కాస్సేపు బిత్తరపోయాడు. వెంటనే తమాయించుకుని-

'అదేమిటంకుల్! పెళ్లికూడా చేసుకోవాలనుకున్నాం, సంధ్యను మొదటి నుండీ ప్రేమిస్తూనే వున్నాను.'

'ఇంకా ఎవరినీ నువ్ ప్రేమించలేదా?'

'ఏమిటంకుల్! నేనేమిటి? ప్రేమించటమేమిటి?'

ఆనంద్ గుటకలు మ్రింగాడు. అవినాష్ శైలజ విషయం వీరికి చెప్పాడేమొనన్న అనుమానం వచ్చింది.!

ఈలోపు ప్రక్కగదిలోకివెళ్లి సంధ్య ఒక ఫొటో తీసుకొచ్చి తండ్రి చేతికిచ్చింది! ఆయన ఆ ఫొటో ఆనంద్ చేతి కిచ్చాడు!

'ఈ ఫొటోలో అమ్మాయిని గుర్తుపట్టగలవా ఆనంద్!' సంధ్య ప్రశ్నకు ఆనంద్ గతుక్కుమన్నాడు.

తనకు తెలీదంటే సంధ్యకు కోపం.

తెలుసంటే శ్రీధర్‌గారికోపం!

అవినాష్ ఎక్కడ తనను దెబ్బతీయాలో అక్కడే తీశాడు. అది శైలజ ఫొటో! అవినాష్ మూవ్‌మెంటే ఒక మిస్టరీ-నాటకీయంగా తన బ్రతుకులోకి ప్రవేశించాడు. తనను తన యిష్టంవచ్చినరీతిలో ఆడించాడు.

కసిగా ఏదో ముగింపు ఇచ్చామనుకుంటే అది కూడా నాటకీయంగానే ఫెయిల్ చేశాడు.

'ఏం ఆనంద్ బావగారూ! కొండమీది నుండి క్రింది నెట్టి చంపిన రమా ఫొటో ఈ సంధ్య చేతికెలావచ్చిందని కదూ నీ అనుమానం! రమా బ్రతికేవుంది! సరిగ్గా ఈ అమాయకురాలిని నీవు కొండమీద నుండి క్రింద నదిలోకి నెట్టినప్పుడు ఓ పోలీసు క్లబ్ అక్కడ ఈతల పోటీని నిర్వహిస్తూంది! శైలజ అదృష్టంకొద్దీ గజఈతగాళ్ల మధ్య పడింది! వారు రక్షించారు. ప్రపంచానికి తన దురదృష్టాన్ని చెప్పుకోవటానికి సిగ్గుపడేసి అక్కడనుండి ఆమె ఎటో పారిపోయింది. కానీ జరిగింది జరిగినట్టు మిలటరీలో పనిచేసే తన అన్నగారైన అవినాష్‌ను లెటర్లద్వారా తెలియజేసింది. అక్కడే వచ్చింది మనకు చిక్కు-ఆ తరువాత నీకున్న అవినాష్‌తో అనుభవం నేనుగా వివరించాల్సిన అవసరం లేదనుకుంటాను!

ఆ అవినాష్‌కు కూడా చంపాలనే అనుకుంటున్నావ్!

కానీ బుర్రడు ఈ విషయంలో నీ బుర్రను తినేశాడు బావా! పాయిజన్ కలపకుండానే కలిపానని చెప్పాడు! నీవు పనిగట్టుకు నీటిలో వేసింది అవినాష్ బరువు బొమ్మను ఇప్పటివరకూ నీకీవిషయాలు తెలీవు!

సంధ్య చెప్పి కాస్సేపు తండ్రివంకా, పాములా బుసలు కక్కుతున్నా ఆనంద్ వంకా చూసింది! తరువాత మెల్లిగా -

అయినా బావా! ఇన్ని జరిగినా... నేను నిన్ను కాదనటంలేదు. ఇప్పటికీ నిన్నే పెళ్లి చేసుకోవాలనే అనుకుంటున్నా! మన పెద్దలు నిర్ణయించిన సంబంధంగదా! కాదంటే వాళ్ళ మనసులూ, నీ మనసూ ఎక్కడ నొచ్చుకుంటాయోననే ఆవేదన!...

బైది బై... ఆనంద్ బావా! నీ పుట్టిన రోజులు ఎన్నో జరిగాయి. వాటిని గురించి నాకు పూర్తి సమాచారం మొన్నటివరకూ అందలేదు.

ఎన్నో వెలుగు నివ్వాల్సిన క్రొవ్వొత్తులారిపోయాయి. పోతే పోయినయ్‌లే - మగవాడివిగదా! ఆమాత్రం సరిపెట్టుకోకపోతే... భారతదేశంలో స్త్రీ లోకంలో నాకేం స్థానముంటుంది చెప్పు!

అందుకని మా డాడీ... ఇప్పుడు క్షణాల్ని ఆశీర్వదిస్తాడు. అందుకే నిన్ను పిలిచాను" సంధ్య మాటలు పూర్తికాకుండానే...

'బేబీ!' అంటూ శ్రీధర్‌గారు బిగ్గరగా అరిచాడు!

'వాట్ డాడీ!' తండ్రి ముఖంలోని కదలికల్ని గమనించింది సంధ్య!

అప్పటికే ఆయన కళ్లు ఎరుపెక్కాయి. ఆనంద్ కంటే ఆవేశంగా ముందుకూ, వెనక్కూ ఊగిపోతున్నాడు. కుమార్తె మాటల్లోని వ్యంగ్యం కొట్టవచ్చినట్టు వినపడింది!

ఇప్పుడు తన కుమార్తె చెప్పిందంతా నిజమే అయివుంటుంది. ఆనంద్ దానికి వ్యతిరేకంగా ఒక్కమాట కూడా పెదవి విప్పి పలుకలేదు!

ఆనంద్ కుటుంబంతో తనకెంత చుట్టరిక మున్నా ఇప్పటి ఆనంద్ పరిస్థితి మాత్రం సహించరానిది! మంచినుండి క్రొత్త చుట్టరికాల్ని సృష్టించుకోవచ్చు! పాత చుట్టరికాల్లోని చెడును ప్రతిక్షణం దూరంగా ఉంచాల్సిందే...

వ్యాపారంలో 'మనీ' దొరకుతుంది. మనిషి విలువలు దొరకవు. ఈ ఆనంద్‌లో ఇంకా ఏంచూసి తను సంధ్యను కట్టబెట్టాలి!

శ్రీధర్‌గారు మెల్లిగా ఆనంద్ దగ్గరకు కదలివచ్చాడు.

"చెప్పు ఆనంద్! ఇవన్నీ నిజమే కదూ!" అతని కళ్ళల్లోకి చూస్తూ సూటిగా ప్రశ్నించాడు.

ఆనంద్ మాట్లాడలేదు.

"అవును... నువ్ మాట్లాడవ్! ఇంతటి నయవంచకుడిగా మారతావని, అమాయకుల మాన, ప్రాణాల్తో ఆడుకునే కసాయి ప్రవృత్తికి దిగజారుతావనీ ఈ క్షణం వరకూ తెలుసుకోలేకపోయాను. ఇంకా నయం. నా చేతులు కాలలేదు. ఆకులతో అవుసరం లేకుండానే బయటపడే అదృష్టం కలిగింది!"

ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ మై బేబీ! నా సంధ్య నా కళ్ళ ముందు ఎంతో ఎదిగిపోయింది! ఇప్పటి వరకూ నాకు వ్యాపార విలువలే తెలుసు! ఆమెకు జీవితం విలువలు తెలుసు! అవి నాకు తెలియటం కోసం చాలా సేర్పుగా 'బిహేవ్' చేసింది!

అందుకే చెప్తున్నాను. జీవితంలో నువ్ నాకు నీముఖం చూపించకు. వెళ్ళు- శ్రీధర్‌గారు గట్టిగా అన్నారు.

ఆనంద్‌కు ఒక్కసారి భూమి కంపించినంత పనయ్యింది. వెంటనే నిలదొక్కున్నాడు. ఆ సమయంలో అతని బ్రెయిన్‌లో ఆలోచనలు మరుగ్గా పనిచేసాయి.

ఇప్పటివరకూ ఏ సంధ్యా, అవిడకు సంబంధించిన ఆస్తీ తనదనుకున్నాడో అవన్నీ ఈ క్షణం నుండీ తనవికావని తెలిసిపోయాయి. సాగర్ స్వంతం చేసుకోబోతున్నాడు. ఈ కళ్ళముందు జరుగుతున్న" చేదు వరిణామాన్ని మౌనంగా సహించి వెనుతిరిగి వెళ్లిపోవాలా?

'నో'

అతని హృదయం గట్టిగా అరిచింది.

(ఇంకాఉంది)

మినార్ ఫ్యాన్లు-ఎవరైతే మచ్చలేని పనితనమొక్కటే నిజమైన గ్యారంటిగా, నమ్మి కోరుకుంటారో-వారి కోసమే ..!



MINAR
ఇంటిని మైమరపించేది

మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్,
134, 1వ అంతస్తు, చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003. ఫోన్: 844992; 841341.

రచయితతో ముఖాముఖీ.....

జి. లావణ్య,
విజయనగరం.

సీరియల్ నవలలోని సాగర్‌కూ, ఇప్పటి జనగాయకుడు గద్దర్‌కీ దగ్గర సంబంధాలేమయినా ఉన్నాయా?

ఒకవిధంగా చెప్పాలంటే గద్దర్ ఛాయలు సాగర్ పాత్ర మీదున్నాయి. గద్దర్ ఎన్నుకున్నది జనం పాటలు. జనం భాష. సాగర్ పాడేదికూడా జనం భాషలోని జనపద గీతాలే. అధోజగత్ సహోదరుల్ని చైతన్యవంతుల్నిచేసి ఒక సామాజిక సామూహిక తిరుగుబాటు కోసం గద్దర్ తనను తాను అంకితం చేసుకున్నాడు. ఈ మార్గంలోఅ తనిది రాజీలేని పోరాటం. సాగర్ చుట్టూ వుందికూడా ఈ దేశం పదిలేసిన అనాదలు అధోగతిపాలయిన పసి బాలలే!

పొలిటికల్ కమిట్‌మెంటు లేదుగానీ -సాగర్ హృదయం గొప్పది.

హిందీ సాహిత్య చరిత్ర

యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

(ఏప్రిల్-9 సాహితి' తరువాయి)

కొందరు ప్రతిభావంతులైన కవులను ఈ సంకుచిత భావన నొప్పించింది. అందుచేత వారు శాస్త్రాల బంధాలనుండి విముక్తులై, ఈ దుర్భరతను, సంకుచిత భావాలను దూరంచేయటానికి నడుంకట్టారు. సంత్ కవులు, సూఫీకవులు, హిందూ-ముస్లింల మధ్య ధార్మిక-సాంస్కృతిక ఐక్యత కోసం, రెండు మతాలను సమన్వయంచేసే ప్రయత్నంచేశారు. ఆ విధంగా ప్రయత్నం చేసినవారిలో కబీర్‌దాస్, బాయసీలను ప్రముఖంగా పేర్కొన్నారు. ఈ రెండు మతాల సమన్వయంలో నుండి భగవంతుని నిరాకార ఉపాసనా పద్ధతి ఉత్పన్నమయింది.

ఉత్తర భారతంలోని భక్తియుగపు కవులపై దక్షిణ భారతంలోని భక్తి సంప్రదాయపు ప్రభావం విశేషంగా ఉన్నది. దక్షిణ భారతదేశానికి చెందిన శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు, నింబార్కాచార్యులు, రామానందుడు, వల్లభాచార్యులు మొదలగు మహనీయులు భగవంతుని విభిన్న స్వరూపాలను గురించి వివేచన చేసారు. రామానుజాచార్యులు ఉత్తర భారతదేశంలో భక్తి మార్గాన్ని ప్రచారంచేసారు. ఆయన శిష్యుడైన రామానందుని సిద్ధాంతాలచేత ప్రభావితుడైన తులసీదాస్ రామభక్తి సంప్రదాయాన్ని పోషించాడు. చైతన్యమహాప్రభు బెంగాల్‌లోనూ, వల్లభాచార్యుడు వ్రజప్రాంతంలోను, కృష్ణ భక్తిని ప్రచారంచేసారు. వల్లభాచార్యుని భక్తి భావాల ప్రేరణతోనే సూరదివ్ కృష్ణభక్తి సాహిత్యాన్ని సృష్టించాడు. దక్షిణ భారతదేశంలో ప్రారంభమైన ఈ రామభక్తి, కృష్ణ-భక్తి సంప్రదాయాలు ఉత్తర భారతంలో సాకారభక్తి సంప్రదాయ స్థాపనకు దోహదం చేసాయి.

భక్తియుగం నిరాకారభక్తి సంప్రదాయంగానూ, సాకారభక్తిసంప్రదాయంగానూ విభజింపబడింది.

నిరాకారభక్తి సంప్రదాయం

భక్తియుగపు సాహిత్యం భగవంతుని నిరాకారుడుగా భావించి, జ్ఞానంతో, ప్రేమతో భగవంతుని పొందవచ్చునన్న సంప్రదాయం నిరాకార భక్తి సంప్రదాయంగాను, భగవంతుని సాకార రూపాన్ని, అవతారవిధానాన్ని నమ్మి ఉపాసన, అర్చనల ద్వారా భగవంతుని చేరవచ్చునన్న సాంప్రదాయం సాకారభక్తి సంప్రదాయంగాను విభజించబడింది. భగవంతుని నిరాకారుడుగా భావించిన నిరాకార భక్తి సంప్రదాయం కూడా సాధనా పద్ధతులలోనే భిన్నత కారణంగా జ్ఞానాశ్రయాశాఖ, ప్రేమాశ్రయాశాఖగా విభజింపబడింది.

జ్ఞానాశ్రయాశాఖ

కఠినమైన సాధనావద్ధతుల కారణంగానూ, వ్యవహారికతకు దూరమవటంతోనూ నాథ్ సంప్రదాయం క్షీణించిపోతున్న దశలో వివిధ మతాలలోని మంచి విషయాలు క్రోడీకరించబడగా ఏర్పడిన నూతన ధార్మిక సంప్రదాయానికి సంబంధించిన సాహిత్యమే హిందీ సాహిత్యంలో జ్ఞానశ్రయాశాఖా సాహిత్యమని పిలువబడింది. ఈ జ్ఞానాశ్రయాశాఖా కవులు జ్ఞాన మార్గం ద్వారా భగవంతుణ్ణి ఆరాధించి మోక్షాన్ని పొందవచ్చునని విశ్వసించారు. ఈ కవులు 'సంత్ కవులుగానూ' వీరు సృష్టించిన సాహిత్యం 'సంత్ సాహిత్య'గానూ ప్రసిద్ధి చెందింది. రామానందుడు, కబీర్‌దాస్, రైదాస్, నానక్‌దేవ్, జంభనాథ్, హరిదాస్‌నిరంజని, సంగా, లాల్‌దాస్, దాదూదయాల్, మూలక్‌దాస్, బాబాలాల్, సందరదాస్, మొదలగువారు జ్ఞానాశ్రయాశాఖ కవులలో ప్రసిద్ధులు. వీరుకాకుండా ధర్మదాస్, రజ్జబ్, బావరీ సాహిబా, సదనా, బేసీపీపా, సేన్, ధన్నా, అంగద్ ప్రభృతి సిక్కు గురువులు, షేక్ ఫరీద్, బీషన్, వీరభాన్, నిపట నిరంజన్, స్వామి మొదలగువారు కూడా ఈ కాలంలో తమ సాహిత్యం ద్వారా సమాజంలో అజ్ఞానాంధకారాన్ని పారద్రోలడానికి ప్రయత్నం చేశారు. ఈ సంత్ కవులందరూ సంస్కరణ వాదులే. వీరు ధార్మిక, సామాజిక బాహ్యాడంబరాలను వ్యతిరేకించి ఏకేశ్వర వాదాన్ని ప్రబోధించారు. వీరిపై భక్తి, యోగం, ఏకేశ్వర వాదం మొదలగు రూపాలలో సిద్ధి నాథ సంప్రదాయాల ప్రభావము, మరోవైపున ప్రేమ, తీవ్రత, భక్తి, మాధుర్య ఉపాసనా రూపాలలో వైష్ణవుల అహింసా వాదం, సూఫీ సంప్రదాయపు సంకుచిత నియమాలను, ధార్మిక భావాలను వీరు మన్నించలేదు. వీరు విగ్రహారాధనను, బహుదేవ్ పాసనను ఖండించారు. తమ సంప్రదాయ ప్రచారం కోసం వీరు కవితలల్లారు. వీరు ధార్మిక ప్రచారకులే కాక భావుకత నిండిన భక్తులైన కారణంగా, తమ భావ వ్యక్తీకరణలు వారికి తెలియకుండానే కావ్యపు సహజ సరసత వీరి సాహిత్యంలో వెల్లివిరిసింది.

సంత్ సాహిత్యపు విశేషతలు

నిరాకార భగవంతుని ఉపాసన:- భగవంతుని వివిధ రూపాలలో ఆరాధించే హిందువులకు, ఏకేశ్వర వాదులయిన మహమ్మదీయులకు మధ్య సమన్వయాన్ని సాధించాలనే భావనతో జ్ఞానశ్రయా శాఖ కవులు నిరాకార భగవంతుని ఆరాధనను ప్రబోధించారు. భగవంతుడు సర్వాంతర్యామి అని, ప్రతి ప్రాణిలోనూ ఉన్నాడని, ఆయన కోసం దేవాలయాలలోను, మసీదులోను, పుణ్య క్షేత్రాలలోనూ వెదకటం అవివేకమని వీరు బోధించారు.

జ్ఞాన- ప్రతిష్ఠ:- ఈ కాలపు కవులు జ్ఞాన సాధన ద్వారా భగవంతుని పొందవచ్చునని విశ్వసించారు. భక్తి తత్పరతలోను, తాదాత్మ్యతలోను భక్తి యుగపు ఏ కవికి వీరు తీసిపోరు. ఆలోచనా సక్షం, విశ్లేషణ దృక్పథం మిగతా భక్తి కవుల కంటే వీరిలో ఎక్కువగా వున్నది. వీరి సంస్కరణవాదం ఇందులో ఇమిడివుంది.

గురు మహిమ:- భగవత్ప్రాప్తికై మార్గ నిర్దేశకతకు, లక్ష్యసాధనలో అవరోధాలను అధిగమించటకు, గురువు తప్పని సరి అని, ఈ కవులు భావించి గురు మహిమను ముక్తకంఠంతో కీర్తించారు. ఈ విషయంలో నాథ్ సంప్రదాయపు ప్రభావం వీరిమీద ఉందని చెప్పవచ్చు.

ఏకాంతసాధన:- జ్ఞానశ్రయా శాఖ కవులు ఆడంబర మయమైన బాహ్యారాధనను అవహేళన చేసి, అంతరికారాధనను ప్రబోధించారు. అంతమాత్రంచేత వీరికి సమాజంపట్ల ఉపేక్షాభావం లేదు. వ్యక్తిగత ఆరాధనలో ఆత్మశుద్ధికి, ఇంద్రియ నిగ్రహానికి, పవిత్రాచరణకు విశేష ప్రాధాన్యత నిచ్చిన వీరు సామాజిక రంగంలో సమతాభావన, బేధభావ విసర్జన, పరోపకారం మొదలగు వాటి అవశ్యకతను ప్రబోధించారు.

రహస్యవాద ప్రవృత్తి:- హిందీ సాహిత్యంలో రహస్య వాదం మనకు ఈ కాలపు సాహిత్యంలోనూ కనిపిస్తుంది. ఈ కాలపు కవుల రహస్యవాద భావనలపై శంకరుని అద్వైతం, సూఫీ సంప్రదాయపు ప్రేమ తత్వాల ప్రభావమున్నది. వీరు పరమాత్మను పురుషునిగాను, ఆత్మను స్త్రీగాను చిత్రించే భారతీయ సంప్రదాయాన్నే పాటించారు. వీరి జ్ఞాన మూలకమైన రహస్యవాదంతో, సూఫీ సంప్రదాయపు ప్రేమతత్వం మిళిత మవటంలో, దీనిలో రమణీయత, సరసత నిండాయి.

సంస్కరణవాదం:- ఈ యుగపు కవులు కేవలం కవిత్వం కోసం కవిత్వం వ్రాయలేదు. సమాజ సంక్షేమాన్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని, దాని కోసమే కవితా రచన చేసారు. ఆ కారణంగానే వీరి సాహిత్యంలో, ఆనాటి సమాజంలో వ్యాపించి ఉన్న మూఢాచారాలు, అంధవిశ్వాసాలపట్ల తీవ్రమైన వ్యతిరేకత చోటుచేసుకున్నది. జనతపాలు, బాహ్యాడంబరాలు, నమాజులు, పూజలు మొదలగు కార్యక్రమాలే మతంగా చలామణీ కావటాన్ని వీరు తమ కవిత్వంలో తీవ్రంగా నిరసించారు. నమ్మకంతోనూ, నిజాయితీతోనూ జీవనం సాగిస్తే భగవంతుడు తప్పక అనుగ్రహిస్తాడని వీరి విశ్వాసం. హిందూ-ముస్లిం అనైక్యతనూ కులవ్యవస్థను వీరు తీవ్రంగా ఖండించారు.

సరళమైన అభివృద్ధి :- ఈ కాలపు కవులు విద్యావంతులు కారు. అందుచేత విద్యాపరంగా లభించే చమత్కారాలు, కృత్రిమతలు వీరి సాహిత్యంలో మనకు కనిపించవు. ఉన్నత శ్రేణికి చెందిన కవిత్వపు విలువలు వీరి సాహిత్యంలో మనకు కనిపించవు. అయితే సహజత, సరసత, భావాన్ని సూటిగా జనసామాన్యానికి అందుబాటులో ఉండే రీతిగా వ్యక్తంచేసే తీరు వీరి కవిత్వంలోని ప్రతి పంక్తిలోనూ వెల్లివిరుస్తాయి. భవసాగరంలో మునిగిపోతున్న ప్రాణులను ఉద్ధరించటమే వీరి లక్ష్యం. ఆ లక్ష్యసాధనకు ఆడంబర పూరితమైన సాహిత్యపు విలువలు అవసరంలేదని వారు భావించారు. ఎంతో నిగూఢమైన ఆధ్యాత్మిక సత్యాలను మిక్కిలి సరళమైన రీతిలో వ్యక్తంచేశారు.

భాషాశైలి :- ఈ కవులు జనసామాన్యపు భాషనే ఉపయోగించారు. సమాజంలోని విద్యావిహీనులు, దళితులు, ఉపేక్షిత వర్గాల కోసం ఉద్దేశించిన ఈ సంప్రదాయపు సాహిత్యం, ఆడంబరతకు, కృత్రిమత్వానికి దూరంగా సరళమైన, సహజమైన ప్రజాభాషలో వ్రాయబడింది. సాధువులచేత వ్రాయబడిన సాహిత్యమైన కారణంగా, సాధువులు సహజంగా పలుప్రాంతాలు తిరుగుతూ ఉండటంచేత, ఆయా ప్రాంతాల భాషానుడికారాలు, ఈ సాహిత్యంలో మనకు కనిపిస్తాయి. ఈ 'సంత్' సంప్రదాయం, ఎక్కువగా ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌లలో వికాసం పొందిన కారణంగా, ఈ సంత్ సాహిత్యంలో వ్రజ, అవధీ, భోజపురీ, పంజాబీ మరియు రాజస్థానీ భాషలు ఎక్కువగా వినియోగించబడ్డాయి.

నిరాకారోపాసకులైన ఈ 'సంత్ కవులు' కావ్యాలనుగాని, కావ్యరూపాలనుగాని కావ్యశాస్త్రపు దృష్టితో చూడలేదు. కావ్యంద్వారా జనసామాన్యానికి చేరువ కావాలన్న ఉద్దేశ్యంతో సాహిత్య సృజన చేసిన వీరు రస నిర్దేశపు ముఖ్య విశేషమైన సాధారణీకరణను ప్రముఖంగా పాటించారు. ఈ 'సంత్ సాహిత్య' మంతా శాంతరసం లేక భక్తిరసంతోనే నిండివుంది. అక్కడక్కడా కూడా చిత్రించబడిన విరహవర్ణనలో విప్రలంభ శృంగారం, హఠయోగవర్ణనలో బీభత్స, అద్భుతరసాలు చోటుచేసుకున్నాయి.

కావ్యశాస్త్రపు దృష్టితో రచన చేయనికారణంగా ఈ సంప్రదాయపు సాహిత్యంలో అలంకారాల ప్రయోగం ఉద్దేశ్యపూర్వకంగా జరగలేదు. అయితే ఆత్మాభివ్యక్తి, భావాల నిరూపణ సందర్భంలో వివిధ అలంకారాలను ప్రయోగించినప్పటికీ ఈ కవులు రూపక, ఉపమ, దృష్టాంత, ఉత్ప్రేక్ష, శ్లేష, యమక, అనుప్రాస అలంకారాలనైనే ఎక్కువ మక్కువ చూపారు.

ఈ సంత్ కవులలో ఒక్క సుందర్‌దాస్ మినహా మిగిలిన కవులెవరికీ ఛందస్సుల స్వరూపంగాని, విశిష్టతగాని ఏమాత్రం తెలియవు. ఈ కవులకు జన్మసిద్ధాంతమైన లేదా ప్రకృతి ప్రసాదితమైన కావ్యప్రతిభ ఉన్నది. తమ అనుభూతులను, జ్ఞానాన్ని, సంప్రదాయ సిద్ధం ప్రాప్తించిన వివిధ తత్వాలను ప్రజలకు ప్రభావోత్పాదకంగా అందించటానికి, వాటిని చిరస్మరణీయం చేయటానికి వీరు తమ భావాలను ఛందోబద్ధం చేసారు. వీరి రచనలు ఎక్కువగా సాఖీ మరియు సబదలలో సాగాయి. సాఖీల రచన దోహాఛందస్సులో సాగింది. సుందరదాస్ 'పవైయా' ను ఉపయోగించటంలో సిద్ధహస్తుడు. ఈ కాలపు సాహిత్యంలో చౌపాయి, కవిత, పాంసవేద్, మొదలగు ఛందస్సులు కూడా ఉపయోగించబడ్డాయి.

ప్రముఖ కవులు :- భక్త యుగపు జ్ఞానాశ్రయా శాఖ కవుల భావాలు మనకు ప్రారంభయుగపు సిద్ధనాథ సాహిత్యంలో కనిపిస్తాయి. జ్ఞానాశ్రయాశాఖగా పేరొందిన ఈ సంప్రదాయపు కవులలో కబీర్‌దాస్, రైదాస్, నానక్‌దేవ్‌వారిని ఉపేక్షించలేం. వారి దాస్, నిరంజన్, సీంగా, లాల్‌దాస్, దాదూదయాల్, మూలక్‌దాస్, బాబాలాల్, సందరదాస్, ధర్మదాస్, రజబ్, బావరీ సాహిబా, సదనా, బేసీ, పీపా, సేన్, దన్నా, అంగద్, షేక్ ఫరీద్, బీషన్, వీరభాన్, నిపట్ నిరంజన్ స్వామి ప్రముఖులు. ఈ సంత్‌కవులను గురించి తెలుసుకునేముందు, జ్ఞానాశ్రయా శాఖ ప్రవర్తకుడైన కబీర్‌దాస్‌కు మార్గదర్శకుడు, దీక్షాగురువు అయిన రామానందుని గురించి తెలుసుకోవటం తదుపరి అధ్యయనానికి ఉపయుక్తంగా ఉంటుంది.

రామానందుడు :- తన కాలంలో సర్వశ్రేష్ఠుడైన సాధకునిగా, అభ్యుదయ భావాలు కలిగిన విమర్శకుడిగా రామానందుడు లబ్ధప్రతిష్ఠుడు. ఈ జ్ఞానాశ్రయా శాఖ ప్రాదుర్భావానికి మూలకారకుడు రామానందుడే. రామానందునికి అనంతదాస్, కబీర్, పీపా, ధన్నా మొదలగు ప్రముఖులైన శిష్య ప్రశిష్యులున్నారని నాభాదాస్ తన 'భక్తిమాల్' గ్రంథంలో పేర్కొన్నాడు. రామానందుడు పవిత్రంగా, చాలాకాలంపాటు సాధనాత్మకమైన జీవితం కొనసాగించాడు. అయితే రామానందుని జీవితచరిత్రాదు లకు, జీవిత వివరాలకు సంబంధించిన ఖచ్చితమైన ఆధారాలు, ప్రామాణికమైన వివరాలు ఇంతవరకు లభించలేదు. రామానందుడు రామానుజాచార్యుని శిష్యపరంపరలో నాలుగవవాడని, కబీర్‌దాస్, పీపాలకు గురువయిన కారణంగా 14వ శతాబ్దాంతంలో జన్మించి ఉంటాడని 'భక్తిమాల్' గ్రంథం ఆధారంగా పేర్కొనవచ్చు. అయితే రామానందుని మరణానికి సంబంధించి రెండు వాదాలు వాడుకలోవున్నాయి.

కొందరు క్రీ.శ. 1463లో మరణించాడని పేర్కొనగా, మరికొందరు క్రీ.శ. 1448లో మరణించాడని అభిప్రాయపడ్డారు. కొన్ని గ్రంథాల ఆధారంగా రామానందుడు క్రీ.శ. 1368 ప్రాంతంలో జన్మించి, సంపూర్ణ ఆయుర్దాయంతో జీవించి క్రీ.శ. 1468 ప్రాంతంలో మరణించి ఉంటాడని చెప్పవచ్చు. ఈయన ప్రయాగలోని కన్యాకుబ్జ బ్రాహ్మణకులంలో జన్మించాడని, కాశీలో స్వామి రాఘవానందుని వద్ద దీక్ష పొందాడని 'శ్రీ భక్తిమాల్ సటీక్'లో పేర్కొనబడింది.

రామానందుని సాధనా విధానంలో నామస్మరణకు విశేష ప్రాముఖ్యత నిచ్చాడని, ఆయన గురువు రాఘవానందుడు తన 'సిద్ధాంత పంచమాత్ర'లో పేర్కొన్నాడు. రామానందుని నుండి పొందిన ప్రేరణతోనే కబీర్‌దాస్ భక్తివిధానాన్ని, సాధనా పద్ధతులను అన్ని వర్గాలవారికీ, వర్ణాలవారికి సులభగ్రాహ్యం చేసాడు. రామానందుడు ఎంతో ఉదార చరితుడుగా గణతికెక్కాడు. సమాజంలోని అశ్మన్యూన తాభావాన్ని సమూలంగా తుడిచివేసి పద్మలకు ప్రవేశయోగ్యమైన దివ్యసాధనా విధానాన్ని రూపొందించాడు. రామానందుని రచనలలో ఆయన యొక్క అభ్యుదయకరమైన భావాలు ఆధ్యాత్మిక సాధనా విధానాలు కోకొల్లలుగా దర్శనమిస్తాయి. తీర్థయాత్రలు, విగ్రహారాధనలు, వేదాలు తదితర ధర్మగ్రంథాల పఠనను పూజాదికార్యక్రమాలోని బాహ్యాడంబరాలను రామానందుడు విశితంగా విమర్శించి, అంతస్సాధన మార్గాన్ని ప్రబోధించాడు. భగవంతుని పట్ల ప్రేమతో కూడిన భక్తి రామానందునికి రచనలో కనిపిస్తుంది. ఈయన చాలావరకు స్వచ్ఛమైన భాషలో రచనలు చేసాడు.

(మిగతా ఏప్రిల్ 23 'సాహితి'లో)

శ్రీ పాద అలభ్య రచనలు- ఒక విన్నపం

కథ కహువా పాటి శ్రీ పాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారు ఖర నామ సంవత్సర చైత్ర శుద్ధ చతుర్దశినాడు (23-4-1891) జన్మించారు. 1991 ఏప్రిల్‌లో వారి శత జయంతి సందర్భంగా గ్రంథ రూపంలో రాని వారి చిన్న కథలను, నాటక నాటికలను, అనువాద రచనలను, ప్రబుద్ధాంధ్ర సంపాదకీయాలను, వ్యాఖ్యానాలను, మీగడతరకలను, అనేకానేక ఇతర రచనలను లేఖలను సంపుటాలుగా తేవాలనే సంకల్పంతో పది సంవత్సరాల క్రిందటే సేకరించి వున్నాను. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్న కథలు-సమగ్ర సమీక్ష అనే పేరుతో శాస్త్రిగారి 75 చిన్నకథలపై నా సిద్ధాంత గ్రంథాన్ని 1986లో ప్రకటించాను.

శాస్త్రిగారి రచనలలో కొన్ని నేటికీ నాకు లభించనవి ఉన్నాయి. ఆ రచనలు ఏ మూరు మూలనైనా, ఎవరి దగ్గరైనా, నేను చూడని ఏ గ్రంథాలయంలోనైనా ఉండే అవకాశం వుంది. నేటికీ నాకు లభ్యం కాని, శాస్త్రిగారి రచనలకు సంబంధించిన వివరాలు కొన్ని ఇక్కడ పొందుపరుస్తున్నాను. ఆ రచనలు, ఆ పత్రికలు తమ దగ్గరున్నవారు (అవి ఏ గ్రంథాలయంలోనైనా ఉంటే ఆ వివరాలు) నాకు పంపినా, తెలియజేసినా వాటిని ఉపయోగించుకుని నా ఖర్చుతో తిరిగివారికి సురక్షితంగా అందజేయగలనని మనవి.

(1) 'ఆంధ్ర చంద్రిక' పత్రికలు : 1914 ప్రాంతంలో ప్రొద్దుటూరు నుండి శ్రీ బి.ఎన్. స్వామిగారి సంపాదకత్వంలో 'ఆంధ్ర చంద్రిక' అనే పత్రిక వెలువడేదట. అందులో "ఇది ఇప్పుడావశ్యకమ్" అనే శీర్షికతో శాస్త్రిగారు వ్యాఖ్యలు వ్రాసేవారట. ఆ వ్యాఖ్యలు లభించలేదు. "మెరుపు దెబ్బలు" శీర్షికతో శాస్త్రిగారు ఏ పత్రికలోనైనా ఫీచర్ వ్రాసేవారా? వీటి వివరాలు కావాలి.

(2) కడవటి ముద్దు, (3) జీవిత వసంతం : 1915లో శాస్త్రిగారు ప్రకటించిన 'వీరపూజ' (చరిత్ర గ్రంథం)లో "ఇది వరలో వెలువడిన శాస్త్రిగారి గ్రంథాల" జాబితాలో పేర్కొన్న కడవటి ముద్దు అనే రచన (అది కథోనవలో, నాటకమో కూడ తెలీదు), "రాబోవు (గ్రంథాల"ని ప్రకటించిన జాబితాలో "జీవిత వసంతం" అనే రచన-ఇది లభించలేదు. ఈ రెండోది అసలు వెలువడిందో లేదో కూడ తెలీదు-వీటి వివరాలు కావాలి.

(4) చంద్ర కాంత చరితము(నాటకము)., (5) కీచక వధ (నాటకము) (6) బొబ్బిలి యుద్ధము (నవలా? నాటకమా?)-ఈ మూడూ 1923 ప్రాంతంలో తూ.గో. జిల్లా రాయవరం నుండి వెలువడిన 'రెడ్

సాహితి

ఉర్దూ ఛందఃప్రక్రియ 'గజల్' స్వరూపం

ఉర్దూ సాహిత్యంలో ఛందః ప్రక్రియలన్నీ పారసీకి చెందినవే. పారసీ ఛందస్సు మాత్రాగణబద్ధమై ఉంటుంది. ఖసీదా, మస్నవీ, మస్నవీ, రుబాయీ, గజల్,-ఇవి ప్రసిద్ధమయిన పారసీ ఛందోరీతులు. పారశీకులు ఇతి వృత్తాన్ననుసరించి ఛందస్సునెన్నుకొంటారు. ఇది వారి ప్రత్యేకత, ఉర్దూలోను ఇదే ధోరణి ప్రారంభమైంది. ఆఛందః ప్రక్రియలే ఉర్దూలోను పోషించబడ్డాయి. ఈ ప్రక్రియల్లో 'గజల్' ప్రధాన స్థానం ఆక్రమించింది.

రెండువందల సంవత్సరాల క్రితం ఉర్దూ కవితలో గజల్ రచన ప్రారంభమైంది. గజల్ శృంగార రసాత్మకమైన భావకవిత. ఇది ప్రణయ కలాపాలకు సంబంధించిన రచనకు ఉద్దిష్టమైంది. ప్రియా విరహం, వసంతం, ద్రాక్షాసవం, ఉద్యానవనం, ప్రియురాలు సౌందర్యవర్ణనం, ప్రియుని త్యాగం-మొదలైన శృంగార విషయాలు ఈ ఛందస్సులో వర్ణించబడతాయి. గజల్ అంటే అనేక అర్థాలున్నాయి. అయితే స్థూలంగా "ప్రియురాలితో రహస్య సల్లాపం" అనే అర్థం చెప్పుతారు.

'శృంగారానికి నైసర్గిక ప్రాధాన్యముంది. అందువల్లనే సాహిత్యం నుండే శృంగారాన్ని బహిష్కరించే ప్రయత్నాలు ఎక్కడనూ చిరకాల సాఫల్యము పొందలేదు. కొంతకాలం అదుపులో ఉండవచ్చు. కొంత సంస్కరించవచ్చు. అంతే కాని దానిని వెలివేయటానికి వీలులేదు. ఉర్దూ సాహిత్యంలో ఎన్నో మార్పులు కలిగాయి. అయినా 'గజల్' తమ ప్రాధాన్యాన్ని తగ్గించుకోలేదంటే కారణం ఇదే అయివుంటుంది. వికసిత మహోవృత్తుల పరిణత భావాలను వ్యక్తీకరించుటకు కనువగు వరణీ గజల్ కవితలో ఆధునికుల కలవడినది.'- అని బూర్గుల రామకృష్ణరావుగారు గజల్‌ను గురించి తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

కాలానుగుణంగా సాహిత్యంలో జరిగే మార్పులననుసరించి గజల్ రచనలోనూ పరివర్తనం కలిగింది. శృంగార ప్రేమ విషయాలే కాక సూఫీతత్త్వం, దర్శనశాస్త్రం గజల్ వర్ణించబడడం ప్రారంభమైంది. అవంతరం దేశభక్తి నీతి, రాజనీతి మున్నగు విషయాల సహితం గజల్ రచనలో చోటు చేసుకున్నాయి. ఈ విధంగా గజల్ పరిధులు విశాలమయ్యాయి. జాతీయ జీవనంలో, సాంఘిక వాతావరణంలోనూ సంభవించే మార్పులను గజల్ రూపొందించుకోడం జరిగింది. విప్రలంభ శృంగారాన్ని అధిగమించి నాటి స్వాతంత్ర్య సమరానికి అనుగుణంగా దేశభక్తి కవితను గజల్ అందించింది. అర్జగౌరవానికి భాష్యం చెప్పింది. కవితా కవ్యకు ఉండవలసిన వన్నెలెలాంటివో చూపింది. భావవ్యక్తీకరణలో మెరుగులు దిద్దుకోవల్సిన నూత్న విధానాన్ని ప్రదర్శించింది. భావానికి కల్పనకు పెండ్లి చేసింది. రాగయుక్తంగా పాడబడుతుంది.

గజల్‌లోని పదాలన్ని సరళములో, సరసములో, మధురములో ఇవన్ని భావమయ శబ్దాలే. సామాన్య ప్రజల్ని ఆకర్షించేవే. పండితుల్ని మురిపించజేసేవే. 'మీర్' 'గాలిబ్' 'మోమిన్' 'హస్రత్' మున్నగు ఉర్దూ కవులు ఉన్నత శ్రేణికిచెందిన గజల్లు రచించారు. ఆరుద్ర, కొనరాజు, శ్రీశ్రీ, దాసరథి, నారాయణ రెడ్డి వంటి ఆధునిక కవి ప్రముఖుల తెలుగు గేయాల్లో గజల్ స్వరూపం కనిపిస్తుంది. నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు "ఒక జాతి పార్శి గజలు యొక్క నడక ముత్యాల సరములో తెమ్చులకు నే యత్నించి ఉంటిని" అని పారశీక గజల్ నడకను అనుసరించినట్లు స్వయంగా అన్నారు. గజల్ పోకడ, అందచందాలు ఇంకా ఎక్కువమంది ఆధునిక తెలుగు కవుల్ని విశేషంగా ఆకర్షించాయి.

గజల్‌లోని ఒక్కొక్క చరణము రెండేసి పంక్తులు కలిగి ఉంటుంది. సాధారణంగా 4 ,5 చరణలకు తక్కువ కాకుండా గజల్ వ్రాస్తారు. గజల్‌లో మొదటి చరణాన్ని ఉర్దూలో 'మత్లా' అంటారు. మత్లా అంటే ఉదయించే చోటని అర్థం. చివరి చరణాన్ని 'మక్తా' అంటారు. 'మక్తా'లో కవి తన 'తఖల్లుస్' (కలం పేరు) వెల్లడి చేస్తాడు.

మొదటి చరణమే (మత్లా) వల్లవి. ఈ చరణంలోని రెండు పంక్తులు అంత్యప్రాసనియమం కలిగి ఉంటాయి. తరువాతి చరణాల్లో మొదటి పంక్తులకు అంత్యప్రాసనియమం లేదు. రెండవ పంక్తులకు ఈ నియమం తప్పనిసరి. అంటే మొదటి చరణపు అంత్యప్రాస రెండో పంక్తుల్లో పాటించబడుతూ ఉంటుంది.

'మీర్' అనే కవి రచించినకింది గజలు గమనించదగింది-

"హస్తీ అస్నీ హబాబ్ కీసీ హై
యెనుమాయిష్ సురాబ్ కీసీహై
నాజూకీ ఉస్కేలబ్ కీ క్యాకహియే
పంఖిడీ ఏక్‌గులాబ్ కీసీహై
బార్‌బార్ ఉస్కేదర్ పె జాతాహూ
హాలత్ ఏక్ ఇజ్రైరాబ్ కీసీహై
'మీర్' ఉన్‌సీస్ బాత్ అంఖో మే
సారీమస్తే షరాబ్ కీసీహై"

ఇది నాలుగు చరణాల గజల్. వల్లవి చివరిలోని 'కీసీహై' తరువాత రెండో చరణాల్లో అంత్యప్రాసగా నిలిచింది. చివరిచరణమైన మక్తాలో తఖల్లుస్ 'మీర్' అని ఉంది. అంత్యప్రాసకు ముందు మరో ప్రాసపదం కూడా ఉండవచ్చు. వీటినే 'రదీఫ్ ఖాఫియా' అంటారు. పై గజల్‌లో ఇవి-సూరాబ్, గులాబ్, తెరాబ్, షరాబ్.

తెలుగులో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి ఎన్నో గజలులు వ్రాశారు. 'నా గజళ్లలో ప్రణయానికి బదులుగా మానవీయ దృక్పథాన్ని, ప్రగతిశీలాన్ని, మెత్తన్ని అధిక్షేపాన్ని ప్రవేశపెట్టానని' డా.సి.నా. రె. స్వయంగా అన్నారు.

నమాజానికి ఒక చురక, ఒక అధిక్షేపం ఉన్న సి.నా.రె.గారి క్రింది గజల్‌ను చూడండి.

"పరులకోసం పాటుపడని
నరుని బ్రతుకు దేనికని?
మూగనేలకు నీరందివ్వని
వాగువడుగు దేనికని?
తాతలు తాగిన నేతుల సంగతి
నీతులుగా పలికెను మన సంస్కృతి
జల్లుకు నిలవని ఎండకు అగని
చిల్లుల గొడుగు దేనికని?
ఆదర్శాలకు నోళ్లు చాలవు
ఆశయాలకు పైళ్లు చాలవు
పదపదమంటూ పలకులెగాని
కదలని అడుగు దేనికని?
జలవిద్యుత్తుకు కరువేలేదు
జనసంపత్తికి కొరవలేదు.
అవసరానికి మీటనొక్కితే
అందని వెలుగు దేనికని?
శిశు పృథదయానికి కల్లలు లేవు
రసరాజ్యానికి ఎల్లలు లేవు
లోపలి నలువు 'సిరా'కు తెలుసు
పైపై తొడుగు దేనికని?

గజల్‌లో ఛందోబద్ధమైన అంత్యప్రాసనియమం పాటించబడాలి. అయినా ప్రతిపాదం స్వతంత్ర్య భావంతో సాగవచ్చు కనుక కవికి స్వేచ్ఛా విహారం చేసే అవకాశం వుంది. ఒకే విషయాన్ని గజల్‌లో చెప్పాలనే నియమం లేదు. ఏ చరణానికి ఆ చరణం ప్రత్యేక భావం కలిగి ఉండవచ్చు.

కవుల సృజనాత్మకశక్తికి, అపూర్వ భావ సంపత్తికి, సమయస్ఫూర్తికి ప్రతీక అయిన గజల్ కవిత అల్ప కవితా శిల్ప కళాద్వారాల్ని తెరుస్తుందనడంలో సందేహం లేదు. ఉత్తమ మానవత్వాన్ని బోధిస్తుందనడంలో విప్రతిపత్తి లేదు.

-డాక్టర్ షేక్‌మహమ్మద్ ముస్తఫా

సోవియట్ సాహిత్యం: పెరిస్త్రోయ్‌క

భారత సాహిత్యం గురించి అనుకోగానే రబీంద్రనాథ టాగూర్లు, బంకించంద్ర, శరత్, ప్రేమ్‌చంద్, గురజాడ తదితరుల పేర్లు చటుక్కున స్ఫురిస్తాయి. అదేవిధంగా రష్యన్ సాహిత్యం అనుకోగానే టాల్‌స్టాయ్, చెకోవ్, గొగోల్, డాస్టోవ్‌స్కీ, టర్గెనేవ్, పుష్కిన్, గోర్కీ తదితరుల రచనలు మన కళ్ళ ముందు నిలుస్తాయి. పైన చెప్పుకున్న భారతీయ మహా రచయితలు బ్రిటిష్ వలస పాలనాకాలంలో - దారిద్ర్యం నిరక్షరాస్యతా తాండవమాడుతూండిన రోజుల్లో - అత్యుత్తమ కళాఖండాలను సృష్టించారు. అలాగే రష్యాలో కూడా జార్ రాజుల పాలనాకాలంలోనే మహత్తర ప్రతిభావంతులయిన రచయితలు సాహిత్య సేద్యం సాగించారు. అటుతర్వాత ఈ రెండు దేశాల్లోనూ పరిస్థితులు మెరుగయ్యాయి. కానీ పైన చెప్పుకున్న మహానుభావులకు తులతూగగల రచయితలు మాత్రం పుట్టుకురాలేదు.

ఈ వాస్తవాన్నిబట్టి చూస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. అర్థిక రాజకీయ కారణాలు సాహిత్య ప్రచురణనూ వ్యాప్తినీ ఒక మేరకు ప్రభావితం చేయగలవు తప్ప, అత్యుత్తమ సాహిత్యాన్ని మాత్రం సృష్టించజాలవు. కొన్ని కొన్ని కాలాల్లో అత్యున్నత ప్రతిభాశాలులయిన మహానుభావులు జన్మించి సాహిత్య ప్రమాణాలను ఉన్నతస్థితికి తీసుకెళ్తారు. అయితే గొప్ప సాహిత్యం ఫలానా పరిస్థితుల్లో జన్మిస్తుందని ఎవరూ చెప్పజాలరు. రచయితకు కావలసింది ప్రతిభ. అది ఉంటే ఉత్తమ సాహిత్యం వెలువడుతుంది. లేకపోతేలేదు.

నిజాయితీపరుడయినరచయిత మంచి రచయితకు నిజాయితీ అన్నది తప్పనిసరిగా ఉండాల్సిన సుగుణం. సర్వకాల సర్వావస్థల్లోనూ జీవిత వాస్తవాన్ని జీర్ణించుకో గలుగుతాడు. నిజాయితీ ఉన్న రచయిత, తన రచనలు అచ్చుకావేమోననే భయంతో, నిజాన్ని చిత్రించకుండా ఉండడు. భారతదేశంలో బ్రిటిష్ పాలనా కాలంలో ఎన్నో పుస్తకాలు నిషేధాలపాలబడ్డాయి. రష్యాలోకూడా ఎన్నో జార్ చక్రవర్తుల పాలనలోనూ, అటుతర్వాత స్టాలిన్ పాలనా కాలంలోనూ కూడా ఎన్నో పుస్తకాలను నిషేధించడం జరిగింది. కానీ అనేకమంది గొప్ప రచయితలు తాము జీవిత వాస్తవంగా భావించినదాన్నే సాహిత్యంగా సృష్టిస్తూ పోయారు.

ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో పెరిస్త్రోయ్‌క, గ్లాస్నోస్ట్ విధానాలు అమల్లో ఉన్నాయి. మేధావులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించాయి. అయితే, గత నాలుగేళ్ల కాలంలోనూ సోవియట్ సాహిత్యంలో అత్యుత్తమ కళాఖండాలూ వెలువడ్డాయి అనుకోవచ్చునా? సోవియట్ సాహిత్య విమర్శకులు మాత్రం అలా అనుకోవడంలేదు. పెరిస్త్రోయ్‌క, గ్లాస్నోస్ట్ పర్వ పానంగా ప్రచురణ పరిధి విస్తృతం కావడానికి మించి గొప్ప మార్పులేం సంభవించలేదని సోవియట్ విమర్శకులు అంటున్నారు. గతంలో ప్రచురణ బాగ్యానికి నోచుకోకుండా పడిఉన్న పుస్తకాలు ఇప్పుడు అచ్చయి పాఠక జనానికి అందుబాటులోకి వచ్చాయి. అంతే.

1956లో సోవియట్ రచయితల సంఘం నుంచి బహిష్కృతుడయిన ప్రఖ్యాత సోవియట్ రచయిత బోరిస్ పాస్టర్నాక్‌కు 'పునరావాసం' కల్పించడం జరిగింది. ఆయనకు నోబెల్ సాహిత్య పురస్కారం సంపాదించి పెట్టిన 'డాక్టర్ జివాగో' నవలను సోవియట్ యూనియన్‌లో తొలిసారిగా అచ్చువేస్తున్నారు. అలాగే అనతోలి ర్యబకోవ్ రాసిన 'చిల్డ్రెన్ ఆఫ్ ద అర్బత్' - స్టాలినిస్టు క్రూరత్వాన్ని చిత్రించిన నవల - కూడా ఇప్పుడు రష్యాలో అచ్చవుతోంది. అదేవిధంగా అన్న ఆఖ్మాతవ, అసీప్ మెండిల్‌స్టామ్ తదితరుల రచనలు - ఒకప్పుడు నిషేధాల పాలబడినవి - ఇప్పుడు సోవియట్ పాఠకులకు అందుబాటులో కొచ్చాయి.

ఈ రచనలన్నీ ఎప్పుడో వెలువడినవే. ఈ రచయితలందరూ ప్రతిభావంతులయిన కళాకారులుగా ఎప్పుడో గుర్తింపుపొందినవాళ్లే. వీళ్ల రచనలు తిరిగి పాఠకులకు అందుబాటులోకి రావడం మినహా సోవి

బోరిస్ పాస్టర్నాక్ చెంగిజ్ అయిత్మతోవ్

యట్ సాహిత్యరంగంలో -సృజనాత్మకత పరంగా - పెద్ద మార్పులేమీ జరగలేదు. డ్రూజ్బనరోడవ్ పత్రిక సంపాదకుడు, ప్రముఖ సాహిత్య విమర్శకుడు లేవ్ అన్నీస్కీ ఇదే అభిప్రాయాన్ని ఇలా ప్రకటించారు: 'ఈనాడు సాధ్యమయిన ఉన్నత సాహిత్య ప్రమాణం గతంలో ఎన్నడో రాసిన రచనలవల్లనే సాధ్యమయింది. వర్తమాన సాహిత్యం ఈ స్థాయిని నిలబెట్టే రీతిలో లేదు.' మరో విమర్శకుడు వ్లదిమిర్ బందరెంకో మరొక్క అడుగు ముందుకేసి ఇలా అంటున్నారు.

'పదివేలమంది సోవియట్ రచయితలు సాధించిందేమిటి? బండినున్న. గత మూడేళ్ల కాలాన్ని ఒక్క ప్రముఖ సాహిత్యఖండాన్నికూడా సృష్టించలేక పోయిన సాహిత్య స్తబ్దతాయుగం అనవచ్చు.'

ఇటీవలి సోవియట్ యూనియన్‌లో డాక్యుమెంటరీ సాహిత్యం - అంటే స్మృతులూ రేఖలూ, డైరీలూ లాంటివి-పెద్ద ఎత్తున వెలువడుతున్నాయి. సోవియట్ పత్రికల్లో విభిన్న సామాజిక సమస్యలకు సంబంధించిన విమర్శలూ ఆత్మ విమర్శలూ ప్రతి విమర్శలూ చర్చలూ అచ్చవుతున్నాయి. రస్పూటిన్, అస్తవయేవ్, అయిత్మతోవ్, ఎవ్తుషెంకో తదితర రచయితలు సామాజిక విలువలు క్షీణించడం గురించీ నైతిక ప్రమాణాలు పతనం కావడం గురించీ రాస్తూనే ఉన్నమాట వాస్తవమే. అయితే ఈ రచయితల ఇటీవలి రచనల్లో తత్కాలీన ప్రచార స్వభావం మరింత ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

అయితే, సోవియట్ సమాజంలో సంభవిస్తున్న మార్పులను రచయితలు ఇంకా గ్రహించనే లేదని అనేకమంది విమర్శకులు అనుకుంటున్నారు. సామాజిక పరివర్తనను జీర్ణించుకుని, దాని సారాంశాన్ని కళాత్మకంగా అభివ్యక్తీకరించడానికి కొంతకాలం పట్టి తీరుతుంది. సోవియట్ సమాజ పరిణామాల స్వరూపం స్పష్టమయినప్పుడు మాత్రమే - అస్థిర పరిస్థితుల స్థానే సుస్థిరత చోటు చేసుకున్నతర్వాత మాత్రమే - రచయితలు నూతన వాస్తవాన్ని జీర్ణించుకోగలుగుతారు. తద్వారా సాహిత్యాన్ని సృష్టించగల్గుతారు.

అయితే ఈ కాలంలో కొట్టొచ్చినట్లు కనిపించిన ఒక లక్షణమేమిటంటే రచయితలు తమ వ్యక్తిత్వాన్ని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గట్టిగా ప్రకటిస్తున్నారు. గతకాలపు సాహిత్య మూసలు - అంటే జీవిత వాస్తవానికి భిన్నంగా అసాధారణ వ్యక్తిత్వంతో కథానాయక పాత్రలు చిత్రించడం, తప్పనిసరిగా ఆశావాదంతో మాత్రమే కథలు ముగించడం, సాహిత్యం గురించీ కళాదూపాల గురించీ ప్రభుత్వ నేతల దృక్పథాలను సమర్థించేందుకు తంటాలు పడటంలాంటివి - క్రమంగా అంతరించిపోతున్నాయి. గతంలో రచయితలు ముఠాలుగా ఏర్పడి కొన్ని సిద్ధాంతాల నమూనాలు తయారుచేసుకుని వాటి ప్రకారం రాస్తూండేవాళ్ళు. రచయితలు నిలదొక్కుకోడానికి అలా చెయ్యాల్సి వచ్చిందారోజుల్లో. ఇప్పుడా పరిస్థితి లేదు. యువ రచయితలు పాతకాలపు సైద్ధాంతిక నమూనాలను తోసిరాజని, సొంత వ్యక్తిత్వాన్ని ప్రకటించుకుంటున్నారు. ఇది ప్రధాన సాహిత్య ధోరణిగా రూపుదిద్దుకుంటోంది. ఇది బహుశా ఉత్తమ సాహిత్య సృష్టికి దోహదం చెయ్యవచ్చు. బూతు సాహిత్యం - హింసా ప్రతిహింసనూ ఇతర దుర్గుణాలనూ రెచ్చగొట్టే సాహిత్యం - బహిరంగంగా సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారంచేసే సాహిత్యం - తప్పితే ఇప్పుడు దేన్ని గురించయినా రాయొచ్చు. ప్రచురించుకోవచ్చు.

సోవియట్ సాహిత్య అంతర్గత విమోచనాక్రమం పరిశుద్ధమయిన కళాత్మక సృజనమ ఆవిష్కరిస్తుందని సోవియట్ విమర్శకులు ఆశిస్తున్నారు. దాపరికంలేని వాతావరణం, ప్రజా స్వామ్యం పాదుకుంటే ఉత్తమ సాహిత్యం సోవియట్ యూనియన్‌లో ఆవిర్భవించి తీరుతుందని ఈ విమర్శకుల ప్రగాఢ విశ్వాసం.

-బొమ్మి రెడ్డిపల్లి సూర్యారావు

కవితలు

కవిత్వపు తీరని దాహం

"వాడు స్వర్గస్తుడయ్యాడు కాబట్టి"

వాడు స్వర్గస్తుడయ్యాడు కాబట్టి కాస్త ఎక్కువగా మాట్లాడుతాడు
అనవసర సన్నివేశంలో అసందర్భపు పాత్రలా
ఎంత గొప్ప విదూషకుడైనా నవ్వించబోయి నవ్వులపాలౌతాడు
వాడు స్వర్గస్తుడయ్యాడు కాబట్టి భ్రమిస్తాడు
యింతకాలం వాడు మాత్రమే నాటకం ఆడినట్టు
మనం కేవలం ప్రేక్షకుల్లా వుండిపోయినట్టు.
మనవైపు నుండి వాడికో అర్జీ వెళ్తుంది
అందులో మాట్లాడటం మానేసి రంగు కడిగేసుకోమని వుంటుంది
చచ్చిపోయాడు కాబట్టి రంగు కడిగేసుకోడు
'మాగబత్' నాటకంలో మాట్లాడే చెట్టు మీది రెండు దెయ్యాల్లా
గతాన్ని ఏడుస్తాడు, వర్తమానాన్ని అవమానపరుస్తాడు
భవిష్యత్తుని త్రిశంకుస్వర్గం చేస్తానంటాడు

యుద్ధభూమిలో పాత్రలు, ప్రేక్షకులు వేరుకాదని
కత్తులు దూసినా కర్టెన్లు మోసినా
అంతా సూత్రధారులేనని, సాంకేతిక నిపుణులేనని
తెలుసు వాడికంతా తెలుసు అయినా
స్వర్గస్తుడయ్యాడు కాబట్టి కాస్త ఎక్కువగా మాట్లాడుతాడు
దేవతలు, దెయ్యాలు యుగాలకొద్దీ మాట్లాడుతారు కాబట్టి

వాడి ప్రక్కన యింకొకడు, ఆ యింకొకడి ప్రక్కన మరొకడు
ఆ మరొకడి ప్రక్కన ఎవడోవకడు, పారిపోయిన ప్రతిఒక్కడు
వాడి ముక్కు వంకరైంది కాబట్టి అందరి ముక్కులు వంకరచేస్తానని
పోలీసుల తేనీటి విందులో పత్రికల్తో ఇంటర్వ్యూ చేస్తాడు
బ్రతికున్నవాళ్లని శ్మశానానికి ఆహ్వానిస్తుంటాడు
చితిమంటల చలికాక్కుంటూ సుఖంగా వుందనుకొంటాడు.

పాత్రలూ ప్రేక్షకులూ వేరుకాని సువిశాల రంగస్థలం మీద
కురుక్షేత్రం మూడో అంకం జరుగుతోందని
సుదీర్ఘమైన ఈ చివరి రంగంలో
ఎవరి ఖడ్గానికి వారు పదునుపెడ్తున్నారని
విజేత ఏకవచనంకాదు, బహువచనమని
తెలుసు వాడి కంతా తెలుసు అయినా
స్వర్గస్తుడయ్యాడు కాబట్టి, స్వర్గానికి వెళ్తున్నాడు కాబట్టి
భూమ్మీద సమస్త సంబంధాల్ని తెంచుకున్నాడు కాబట్టి
పోరాటాన్ని అరాచకమంటాడు, ప్రజల్ని ప్రేక్షకులంటాడు.

- జి. కళ్యాణరావు

భిక్షగత్తె పాట!

ఆమె 'భిక్షాందేహి' గీతం
గడప గడపన
జీవితాన్ని ఆవిష్కరిస్తోంది!
ఆమె వేదనై
ఆమె రోదనై
ఎండిన గోదావరై
పట్టెడు మెతుకుల కోసం
వీధి వీధిన గంపెడు విషాదాన్ని కుమ్మరిస్తోంది!

ఆమె పాట ఏ అలంకార శాస్త్రాన్ని చదివిందో
ఏ శిల్ప సౌందర్య రహస్యం నేర్చిందో
పాటపాటంతా వర్షంలో తడిసిన
పడ్రంగిపిట్టె
నన్ను నిలువునా ముంచిన వేదనాసముద్రమైంది!
నేనింకా సచేతుణ్ణి కాకముందే
నా గుండెమీద ఓ విషాదపు మొక్కనాటి
ఏ కుట్రా ఎరుగని ఆమె
మరో పాటతో మరో వీధిలోకి మాయమైంది!
ఆమె దూరమవుతున్నకొద్దీ....
ఆమె విషాదం వెనుక 'కుట్ర'మాత్రం
నాకు మరీ దగ్గరైంది!

- కోట్ల వెంకటేశ్వరరెడ్డి

అక్ష పిడికిళ్ల హెచ్చరిక

మన దేశానికి ఒక విచిత్రమైన సంస్కృతి వుంది. అది అదీ ఇదీకాదు. నికృష్టమైన పాలకవర్గ సంస్కృతి. మన ఈ సంస్కృతిని ఏ దేశ సంస్కృతి అధిగమించలేకపోయింది. ఇక్కడ శాంతి వద్దనరు. దోష్టోబాంబులు వండుతూ ఉంటారు. ఇక్కడ స్వేచ్ఛను కాదనరు. చుట్టూ ఇనుప కట్టడాలు నిర్మిస్తారు. ఈ దేశ ప్రజలకు ఎంత విలువ నిస్తారంటే పారదీప్‌లోని తాబేలు గుడ్ల కంటే తక్కువ విలువ నిస్తారు. దేశాన్ని కాపాడటం కోసం కుప్పలు కుప్పలు విదేశీ అప్పులు తేవటానికి కూడా వెనుకాడరు. చివరకు దేశాన్ని అప్పజెప్పడానికైనా వెనుకాడరు. తప్పదుమరి, మనల్ని మనం రక్షించుకోవాలి కదా ! అందుకని మనల్ని ముందు బలిపెడతారు.

అందులో భాగమే ఒరిస్సా రాష్ట్రంలోని బాలాసోర్ జిల్లా బలియపాల్ భోగ్రాయ్ తాలుకాలో 126 గ్రామాల ప్రజలను ఎక్కడో బంజరు వల్లకాటిలోకి పొమ్మని అక్కడ దేశరక్షణ కోసం అణుక్షిపణి కేంద్రం ప్రభుత్వం నిర్మింపజూస్తోంది. ఇది అక్షరాల దేశ రక్షణ కోసమే ! కాదనం. అక్కడ జనం భయపడి చచ్చిపోతున్నారు. అపురూపమైన తాబేలు గుడ్లు కాపాడుకోవటం కోసం, దేశాన్ని కాపాడుకోవటం కోసం వారు బలికాలేకపోతున్నారు. ఇది విచారించవలసిన విషయం.

కాని బలియపాల్ సువర్ణరేఖ నదీతల్లి వడిలోంచి అక్కడి ప్రజలను ఎక్కడో బంజరు స్మశానాలకు బలిపెట్టాలని ఎన్నో రాజకీయ పార్టీలు కృషిచేశాయి. పాపం వారి కృషి నమ్మయింది. లొంగిపోక తప్పలేదు. అయితే వారు ఉత్తుత్తినే లొంగిపోలేదు. అక్కడ తమలపాకులు బాకులైనాయి. ప్రశాంతంగా భూమితల్లిని నమ్ముకుని కడుపు గింజలు పండించుకొనే మట్టి చేతులు ఉక్కు పిడికిళ్లయినాయి. సువర్ణరేఖ తన బిడ్డల్ని అక్కున చేర్చుకుని అలల ప్రకంపనలు చేస్తోంది. చివరకు ముక్కు మూసుకొని జపం చేసుకొనే బౌద్ధ భిక్షువులను సైతం నిరసన పర్వంలోకి లాగింది. "భూమితల్లి నొదలడం కంటే చావటం మేలంటున్నా"రు అక్కడి ప్రజలు. ఘోషాలో పరవు రుషుడి ఛాయలు సోకినీని అక్కడి వనితలు వీర వనితలై చెక్‌పోస్టులు కాపు కాస్తున్నారు. పాపం దేశాన్ని "రక్షించే" భటులను మూడు చెరువులు నీళ్లు తాగిస్తున్నారు.

అకలికి తాళలేక నవమాసాలు మోసి కన్నబిడ్డను 60 రూపాయలకు అమ్ముకున్న తల్లి గుండె కోతను ఏ ప్రభుత్వం తీర్చలేకపోయింది.

ఫలసాయం, వ్యాపారం, శ్రమ విలువ మొత్తం కలిపి ఒక్క ఏడాదికే 300 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే ప్రాంతాన్ని, అందులో ఒక వెనుకబడిన రాష్ట్రంలోని ప్రదేశాన్ని బీడువారించి ఆయుధాలు వండిస్తామంటే అక్కడి ప్రజలు ఆయుధాలవక మానరు.

బలియపాల్‌లోని ఈ అణు క్షిపణి కేంద్రం ఒక బాలసోర్ జిల్లాకో, ఒరిస్సా రాష్ట్రానికో కాదు. యావత్ భారత దేశానికీ, మరీ ముఖ్యంగా ప్రపంచంలో శాంతికాముకులమని చెప్పుకొంటున్న వారి నెత్తిపైన కుంపటి కాజాలదని ఏ నాయకుడూ సెలవివ్వడు.

ఆయుధాలు సంకలో పెట్టుకొని ప్రపంచ శాంతి బహుమతి నందుకొనే నాయకులు దేశాన్ని పరిపాలిస్తున్నప్పుడు ప్రజలు ఉద్యమించక మానరు. ప్రాణాలర్పించటం తప్పదు.

ప్రజలే కాదు ప్రజల పక్షాన అక్కడి కవులుకూడా కలాల్ని సాయుధం చేశారు. బ్రిజ్‌నాథ్, సురేంద్రనాయక్, గణనాథ్ పాత్రో వంటి అనేకమంది కవులు ప్రజలపక్షాన నిలబడ్డారు.

ఈ "అక్ష పిడికిళ్ల హెచ్చరిక - బలియపాల్" అక్షర రూపంలో ఉన్నప్పటికీ, అది సాహిత్యం మాత్రమే కాదు. ముఖ్యంగా చెప్పేదేమంటే అందులో సాహిత్యం కోసం చెతకొద్దవి మనవి.

జనసాహితి సాంస్కృతిక సమాఖ్య కార్యకర్తలు బలియపాల్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి అక్కడ కవుల కలాల నుంచి, జనం గళాల నుంచి రాలిన అక్షర ముత్యాల్ని, పోరాట వల్లవిని అక్షర రూపంలో మనకందించిన పుస్తకమిది.

బలియపాల్ పోరాట సాహిత్య పరిశీలనతోపాటు అక్కడ ప్రభుత్వం స్థాపించదలిచిన అణుక్షిపణివల్ల జరగబోయే తీవ్ర నష్టాల్ని ప్రజల కళ్లకు కట్టిన 'రాకెట్ రాకాసి' వీధి నాటకంపై కె. రాజేంద్ర సమీక్ష, ఉదయ్ కవితానువాదాలూ, చక్కని శైలిలో స్వాతంత్రమోధుణ్ణి ప్రతికగా తీసుకొని బలియపాల్ పోరాట అంతర్భావాన్ని ఆవిష్కరించిన ఉషా ఎస్., డానీ 'క్షిపణి' కథ తప్పక చదవాలి.

ఈ పుస్తకాన్ని చదివిన తరువాత ఏ ఒక్కరైనా ఒక్క నిట్టూర్పు విడిస్తే, అది బలియపాల్ ప్రజల పోరాటానికి ఊపిరి అవుతుంది.

- కొల్లూరి వెంకట్

(అక్ష పిడికిళ్ల హెచ్చరిక - బలియపాల్, వెల:రు. 3 లు. సంపాదకుడు : ఉదయ్, ప్రతులకు : మైత్రి బుక్‌హౌస్, మసీదు వీధి, కారల్ మార్క్స్ రోడ్, విజయవాడ-2).

నరకంలో నవ్వుల [redacted]

అమృతాన్ని దోసిళ్ళతో తాగినవాడు
అది అమృతమని తెలియనితనంనాది.
పూదోట వెలుపల ఏవో
క్రిక్కిరిసిన పళ్ళతోటలున్నాయని భ్రమించానప్పుడు.
పూదోటను విడిచే 'శుభ' సమయం కోసం
వెర్రిగా ఎదురుచూశాను.
ఉల్కలా నిష్క్రమించింది బాల్యం!
బతుకు కక్ష్యలో ప్రవేశించగానే
మనిషితనం భగ్గునమండి బూడిదవుతోంది.
నేను విచ్చుకోవలసిన మొగ్గనే;
విచ్చుకుందామనుకున్న మొగ్గనే
విధిలేక విచ్చుకత్తినైపోయాను.
నాకు నేనే అంగరక్షకుణ్ణై
ఆ విధి నిర్వహణలో నన్ను నేనే చంపుకున్నాను.
ఇప్పుడు సత్యం పరమ చేదు-
వచ్చే జన్మలో సైతం జిహ్వను పీడనంత చేదు!
ఆహా! నేనెంత దూరదర్శిని,
ఎంత దయార్ద్రత నాలో!
నాపితృదేవత లెవరో ఎరగని
ఆ పూర్వపు సూపర్ నోవా అనాథ ప్రేతాలకి అంత్యక్రియలు చేస్తాను.
చెట్టుకి వేలాడే శవం అస్థిపంజరంగా అవతరిస్తుంది,
కాలువలో ఉబ్బి తేలిన శవం కాకులకీ, చేపలకీ
రోజులతరబడి కదిలే నాన్‌వెజ్ బస్సే విందవుతుంది,
ఫుట్‌పాత్ వేదికమీద ముసిలి బిచ్చగాణ్ణి
అదృష్టం మృత్యువై వరిస్తే ఆ వేడుక
ఐరేని పెళ్ళిలా ఒక్కనాడే ముగియక కొనసాగుతుంది.
నేనప్పుడు
మనిషి ఘనతను పాటకట్టే ఉత్సాహంతో
కట్టుకోని గంతలతో ఆ పక్కగా నడిచిపోతాను.
(ప్రాణవిత్తమానవంగా అందైనా సరే,
అబద్ధమేకాదు, ఒక్క దొంగ చిరునవ్వు చాలు-
వ్యక్తిత్వాన్ని నరికే వధ్యశిలకావటానికి!)
పాడే అవసరం లేని చావులు రోజూ
పదేపదే చస్తాను.
నేను కవినై
అక్షరాన్ని అమ్మకపు సరుకుని చేస్తాను.
వైద్యుణ్ణై
ప్రాణ హాణిజ్య వేత్తనవుతాను.
ప్రజా నాయకుణ్ణై
లాఠీ, తుపాకీలకి మనుగుడుపు మేపుతాను.
న్యాయవాదినై
గాలివాటును ప్రేమించే గడ్డిపోచనవుతాను.
న్యాయమూర్తినై
అత్యంత గౌరవనీయుణ్ణైన ముద్దాయినవుతాను.
అధికారినై
నా సంతకాన్ని సొంత టంకశాలగా మార్చుకుంటాను.
గురువునై
ఇరుకు చీకటి గదుల్లో నివసిస్తూ
గాలీ, వెలుతుర్ల గొప్పతనాన్ని బోధిస్తుంటాను.
మనిషినై
నా చుట్టూ తవ్వుకున్న కందకాలపై
రత్నకంబళ్ళు కప్పుకుంటాను.
నిత్యం నరక మధ్యంలోనే
నా నవ్వుల్ని పండించుకుంటాను.

'శివ'

ఇన్నేళ్లుగడిచినాఅస్పృశ్యతేనా?

హైదరాబాద్, ఏప్రిల్ 15: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి నాలుగు దశాబ్దాలు దాటినా లక్షలాది గ్రామాలలో అస్పృశ్యత రాజ్యమేలుతున్నదని, నమత్వాలలో అగ్రకులాల పెద్దల ఆధిపత్యం కొనసాగుతుండడం దీనికి ప్రధానకారణమని కరీంనగర్ జిల్లా డా. బి.ఆర్. అంబేద్కర్ ఆదర్శ దళితసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వెన్న ఆనంద్‌కుమార్ పేరున ప్రకటించిన ఒక కరపత్రంలో ఆరోపించారు.

మనరాష్ట్రంలో దాదాపు 30 వేల దేవాలయాలు ఉన్నాయని, వీటి పాలనా కమిటీలలోగాని, కార్యనిర్వాహక సిబ్బంది నియామకంలోగాని దళితులకు రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లను మచ్చుకు కూడా అమలుపరచడంలేదని విమర్శించారు.

ఇప్పటికీ కొన్ని దేవాలయాలలో హరిజనులకు ప్రవేశంలేదని, దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోకపోగా హరిజనుల కాలనీలలో, పల్లెలలో ప్రత్యేక దేవాలయాలు నిర్మించడం అంటరానితనాన్ని పెంచి పోషించడమేనని అందులో తెలియచేశారు.

దేశంలో పేరుప్రఖ్యాతులు సాధించుకున్న శ్రీ తిరుమల తిరుపతి దేవాలయ కమిటీలో 52 సంవత్సరాలనుండి ఒక్క హరిజనుడినైనా ఎగ్జిక్యూటివ్ అధికారిగా నియమించలేదు. పాలకకమిటీ అధ్యక్షునిగాకూడా ఎంపిక చేయలేదు. దళితులలో ఎందరో సమర్థులు ఉన్నా ప్రభుత్వం వారికి అవకాశం కల్పించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.

టి.టి.డి చరిత్రలో ప్రప్రథమంగా ఒక హరిజనుడిని టి.టి.డి. డిప్యూటీ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేస్తే, టి.టి.డి కార్యనిర్వహణాధికారి శ్రీ వెంకటపతిరాజు ప్రభుత్వ ఉత్తర్వులనే ఉల్లంఘించి ఆ హరిజన అధికారిని ఉద్యోగంలో చేర్చుకోకుండా దేవాదాయ శాఖకు తిరిగి పంపించడంలో "కులవివక్ష" లేదా? అని ప్రశ్నించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహప్రతిష్టకు తిరుపతి పట్టణ ప్రజలు సంకల్పించగా ఒక దళిత నేత విగ్రహం పట్టణంలో ఉండటం ఇష్టంలేని టి.టి.డి. ఇ.వో. వెంకటపతిరాజు కుట్రపన్ని విగ్రహాన్ని స్థాపించకుండా అడ్డుకున్నారని వారు ఆరోపించారు.

వేములవాడ దేవాలయ కార్యనిర్వాహక అధికారిగా దళితుడైన ఎం. భూతలింగంను ఇటీవల నియమించారు. ఆయనకు ప్రమోషన్‌కు అర్హతలు ఉన్నా అవకాశం కల్పించక జూనియర్లకు ప్రమోషన్లు ఇవ్వటం దారుణమైన చర్య అని వారు అన్నారు.

దేవాదాయశాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీ ఎన్. కృష్ణమూర్తి (హరిజనుడు)ని ఆ శాఖ ఉన్నతాధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని వారు విమర్శించారు.

దేవాదాయశాఖలో దళితులపై జరుగుతున్న అన్యాయాలపై "దళితమేధావుల కమిటీ" తో సమగ్రదర్యాప్తు జరిపించి దళితులకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కులవృత్తులవారికి ప్రాధాన్యంకావాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 15.

సామాజికంగా, విద్యావిషయకంగా వెనకబడిన వారుగా రాష్ట్ర ప్రభుత్వం, మండలకమిషన్ గుర్తించిన వర్గాలకు కమీషన్ సేల్కొన్నట్లుగా ప్రత్యేక నదుపాయాలూ, సౌకర్యాలూ కల్పించాలని రాష్ట్ర బలహీన వర్గాల మైనారిటీల సంఘం అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మన్ బాపూజీ డిమాండ్ చేశారు. మత్స్య, చేనేత పరిశ్రమలలో ఆయా కులవృత్తుల వారికి ప్రాధాన్యత ఇవ్వాలనీ, ఇతరులను ప్రవేశించనీయకుండా తగిన చర్యలు తీసుకోవాలనీ అంటూ చేనేత పరిశ్రమలో ఎనభై శాతం కులవృత్తులవారే ఉన్నారని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు.

ఫలితాలు న్యాయంగా రావల్సిన వారికి అందటంలేదనీ, ప్రభుత్వ విధానాలలో మౌలికంగా మార్పులు రావాలనీ ఆయన అన్నారు. తాము నిన్న ముఖ్యమంత్రిని కలిసి వివిధ సమస్యలపై ఒక మెమొరాండాన్ని సమర్పించామని తెలుపుతూ ప్రభుత్వం బలహీనవర్గాల అభివృద్ధికై నిర్ణయాలు తీసుకునే ముందు ఆయా నాయకులతో చర్చించటానికే ఒక "సలహా సంఘాన్ని"ఏర్పాటు చేయాలనీ, రాజకీయాలకు అతీతంగా ఈ ఏర్పాటు జరిగినట్లయితే మంచి ఫలితాలు కనిపిస్తాయని ఆయన అన్నారు. ఆయనతో పాటు బలహీన వర్గాలమైనారిటీల సంఘం కార్యదర్శి శ్రీ కె. భాస్కరరావు తదితర నాయకులు కూడా విలేకరులతో మాట్లాడుతూ కులవృత్తిని అరికట్టే ప్రభుత్వ విధానాలు మార్చుకోవలసిందిగా తాము ముఖ్యమంత్రికి సూచించామనీ, ఉదాహరణకు చెరువులలో చేపలుపట్టేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న 'వేలం' విధానాన్ని రద్దుచేసి, గంగపుత్రులకే ఆ హక్కు ఉండేలా చూడాలనీ, ఇలాగే ఉన్ని పరిశ్రమలలోకూడా ఆయా వంశానుగత కులవృత్తులవారికి స్థానం ఉండేలా చూడాలనీ తాము ముఖ్యమంత్రికి సూచించినట్లు వారు తెలిపారు.

ఇంక్రిమెంట్లు రాని పశువైద్య సిబ్బంది

దరిశి, ఏప్రిల్ 15: (సవార్త): ప్రకాశం జిల్లాలోని కందుకూరు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పశువైద్య అటెండర్లకు గత సంవత్సరం జాలై నుండి నేటికి ఇంక్రిమెంట్లు అందకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కాంపౌండర్లకు సకాలంలో ఇంక్రిమెంట్లు అందజేస్తున్నారని, అయితే అధికార్లు తమ పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, సిబ్బంది తెలియజేశారు.

సి.పి.డబ్ల్యు.డి., హైద్రాబాద్

టెండరునోటీసు

ఈ క్రింద తెలిపిన పనులు చేయుటకుగాను సెంట్రల్ పి.డబ్ల్యు.డికి చెందిన ఆమోదిత మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండియును మరియు ఎం.ఇ.ఎస్/రాష్ట్ర పి.డబ్ల్యు.డి రైల్వేలు, పిటిటి (సివిల్)నకు చెందిన కాంట్రాక్టర్లనుండి ఇటువంటి టెండర్లు భారతరాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్III సి.పి.డబ్ల్యు.డి., సుల్తాన్‌బజార్, హైదరాబాద్-500 195 వారిచే ది.24-4-1990నాడు మ.3 గంటల వరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనిపేరు	టెండరు ఖరీదు రూ.	అంచనా ఖరీదు రూ.	ధరావత్తు సొమ్ము రూ.	కాల పరిమితి
1.	హైదరాబాద్ ఉప్పల్ వద్ద కేంద్రీయ విద్యాలయ నం.Iసిబ్బంది కొరకు అదనపు వసతి గృహములు నిర్మాణం S.H: మొదటిఅంతస్తులో2 నంలుటైపు-Iక్వార్టర్లు, రెండవ అంతస్తులో4నం. లుటైపుIIమరియు4నం. లుటైపు-III క్వార్టర్లు నిర్మాణం	100 + ఎస్.టి. నగదుగా	5,39,732/-	10,795/-	330 రోజులు

టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు తెరువబడును. ధరావత్తు సొమ్మును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్, సెంట్రల్ డివిజన్ నం.III, సి.పి.డబ్ల్యు.డి, హైదరాబాద్ పేర్న రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానందు జమకట్టి ఆపై పొందిన ఫలానాను టెండరుతోపాటు సంపవలెను. లేదా రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ ఇవ్వబడిన ఏదేని షెడ్యూల్డ్ బ్యాంక్‌లో డిపాజిట్ ఎట్ కాల్ రసీట్ రూపంలోనైనా జమకట్టవలెను. షరతులు మరియు టెండరు ఫారములకుగాను ఆఫాయువునన్ను క్లియరెన్స్ సర్టిఫికేట్‌మ దాఖలుపర్చి రూ.100 +అమ్మకపువన్ను చెల్లించి (వాపను చేయబడు) ఈ క్రింది సంతకందారునుండి ది.21-4-1990 వరకు ఏ పని రోజునైనా సా.4 గంటలవరకు పొందవచ్చును.

ఈ తరహా స్వభావంగల్గివుండి ఒక్కొక్కటి గత అయిదేండ్లకాలంలో 5,00,000/- (ఐదు లక్షలు మాత్రం) తక్కువగాని ఇటువంటి స్వభావంగల కనీసం రెండు పనులను నిర్వహించినట్లు సంబంధిత అధికారుల నుండి ధృవీకృతమైన నిదర్శనం దాఖలు పరిచినవుడే తగిన తరగతిలోని నాన్-సి.పి.డబ్ల్యు.డి కాంట్రాక్టర్లకు టెండరుఫారాలు జారీ చేయబడును. పైన చెప్పిన పద్ధతిలోకాకుండా ధరావత్తుసొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

(సం)ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం.III,
సి.పి.డబ్ల్యు.డి, సుల్తాన్‌బజార్,
హైదరాబాద్ - 500 195.

సి.పి.డబ్ల్యు.డి హైద్రాబాద్

ఈ దిగువ తెలిపిన పనులకొరకు సి.పి.డబ్ల్యు.డి యొక్క అనుమతించబడిన కంట్రాక్టరునుండి మరియు ఎం.ఇ.ఎస్/రాష్ట్ర పి.డబ్ల్యు.డి, పిటిటి మరియు రైల్వేలయొక్క తగిన జాబితాలోగల వారినుండి ఇటువంటి టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం.Iసెంట్రల్ పి.డబ్ల్యు.డి నిర్మాణ్ భవన్, 4-5-364, సుల్తాన్ బజార్, హైదరాబాద్ - 500 195 వారిచే 2-5-90నాడు మ.3-00 గంటల వరకు కోరబడుచున్నవి.

పనిపేరు: హైదరాబాద్, హకీంపేటవద్ద సి.ఐ.ఎస్.ఎఫ్ ట్రయినింగ్ కాలేజికొరకు 12నం. టైపు-I మరియు 15 నం.లు టైపు-II క్వార్టర్లు నివాసితవసతి ఏర్పాటు దశ-III

అంచనాఖరీదు:13,47,296/-
ధరావత్తుసొమ్ము:20,000/-
అనుమతించినకాలం:270 రోజులు

టెండర్లు అదేరోజు మ. 3.30 గంటలకు తెరువబడును. నిబంధనలు మరియు టెండరుఫారములకుగాను ఆదాయువునన్ను క్లియరెన్స్ సర్టిఫికేట్లు దాఖలుపర్చి రూ. 100 + అమ్మకంవన్ను చెల్లించి (ఒక వంద రూపాయలు+ అమ్మకంవన్నుమాత్రం) (తిరిగి ఇవ్వబడదు) క్రింది సంతకందారుని కార్యాలయం నుండి 30-4-1990 తారీఖు వరకు ఏ పని దినమునైనా సా 4.00 గంటలవరకు పొందవచ్చును.

గత అయిదేండ్లకాలంలో ఒక్కొక్కటి రూ.8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)ల విలువకు తగ్గని ఇదేతరహా మరియు విలువ కలిగిన పనులు కనీసం మూడింటిని పూర్తిచేసినట్లు సంబంధిత అధికారులనుండి ఖచ్చితమైన నిదర్శనం దాఖలుపరిచినవుడే తగిన తరగతి నాన్-సి.పి.డబ్ల్యు.డి కంట్రాక్టర్లకు టెండరు ఫారములు జారీ చేయబడును.

davp 635(50)90

రజకులసమస్యలపట్ల నిర్లక్ష్యవైఖరి: సమాఖ్య విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 15: గతంలో ఒక రజక సంఘ నాయకుడు సంఘాన్ని తె.దే పార్టీకి అనుబంధం చేసినంత మాత్రాన రజకులంతా ఆ పార్టీవారేనని భావించరాదని ప్రభుత్వానికి రజకసంఘాల సమాఖ్య కార్యవర్గం స్పష్టం చేసింది. 12 తేదీన కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ సత్తారావు పాండు అధ్యక్షత వహించారు. ఏ పార్టీకి ఈ సంఘం అనుబంధం కాదనీ 40 లక్షల రజకుల కోర్కెలను ఈ సమాఖ్య ప్రభుత్వానికి తెలియజేస్తున్నదని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని రజకులను షెడ్యూల్డ్ జాబితాలో చేర్చాలని కోరింది. గ్రామాలలో షెల్టర్ హౌస్‌లు నిర్మించాలని, రజకులకు చెరువులు త్రవ్వించాలని, రజకవృత్తిని పరిశ్రమగా గుర్తిస్తూ రు.10 కోట్లు బడ్జెట్ కేటాయించాలని సూచించారు. రజకులకు గృహాల నిర్మాణానికై రు.15 వేలు సబ్సిడీగా ఇవ్వాలని రజకులకు ఉచిత బీమా సదుపాయం కలిగించాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

విజయవాడలో ఈ 14న డా. అంబేద్కర్ కటౌట్‌కు పూలమాలవేస్తున్న నగరపాలిక కమీషనర్ కె. అరవిందరావు

దళిత సమితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
విజయవాడ, ఏప్రిల్ 15: 'భారతరత్న' డా. బాబాసాహెబ్ అంబేద్కర్ శతజయంత్యుత్సవ ప్రారంభ శుభసందర్భంగా శనివారం దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా విజయవాడ నగరంలోనూ అనేక కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, విగ్రహావిష్కరణలు, గోష్ఠులు, నూతన సంస్థల ఆవిర్భావం వంటివి నిర్వహించబడ్డాయి.

రాష్ట్ర స్థాయి సాంఘిక సాంస్కృతిక సేవాసంస్థ ఆంధ్రప్రదేశ్ దళిత సమితి రాష్ట్రస్థాయిలో నూతనంగా శనివారం ఏర్పడింది.

వ్యవస్థాపక అధ్యక్షుడుగా శ్రీ సాంగా రవీంద్రవర్మ, ఉపాధ్యక్షుడుగా శ్రీ పాలవర్తి జాన్సన్ (ఒంగోలు) ప్రధాన కార్యదర్శిగా శ్రీ బలిమెల బుజ్జి (ఏలూరు) కార్యదర్శిగా శ్రీ బి. స్వామిదాస్, (అదిలాబాదు) కోశాధికారిగా శ్రీ కొత్తూరి శ్రీరామమూర్తిలతో కార్యవర్గం ఏర్పడింది. విద్యార్థి విభాగం కన్వీనరుగా శ్రీ నల్లకల్లు శామ్యూల్ ఆనందరావు, యువజన విభాగం కన్వీనరుగా శ్రీ మట్టా సత్యన్‌చంద్‌రాజ, న్యాయవిభాగం కన్వీనరుగా శ్రీ ఎస్. ఏసురత్నం నియమింపబడ్డారు.

రాజకీయాలతో అతీతంగా సంస్థ పనిచేస్తుందని శ్రీ వర్మ పత్రికలవారికి చెప్పారు.

హరిజన హిందువులతోపాటు రిజర్వేషన్ సౌకర్యాన్ని నయాబౌద్ధులకు కూడా ఇవ్వాలన్న నిర్లయంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ, హరిజన క్రైస్తవులకు కూడా అసౌకర్యం అందేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు.

అల్లర్లు అత్యాచారాలు జరిగినప్పుడు స్పందించడంగానక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరుపై ఎప్పటికప్పుడు నిఘా వేసివుంచడం, ఆ పథకాల వివరాలను క్రిందిస్థాయి వరకు విస్తృతంగా ప్రచారం చేయడం సంస్థ లక్ష్యాలుగా ఆయన చెప్పారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో షె.కు.ల ఆర్థిక నమోయ సంస్థకు శ్రీ వర్మ రెండేళ్ళపాటు డైరెక్టరుగా పనిచేసారు.

నాల్గవ తరగతి ఉద్యోగాల్లో మినహా, పైగ్రేడ ఉద్యోగాల్లో దళితులకు రావలసినమేరకు ప్రాతినిధ్యం రాలేదని ఆయన అన్నారు.

ఈతిరుగుబాటుగీతం ఆగదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 15:

నాదేశంలో నాప్రజలు ఎంతకాలం మనుషులుగా గుర్తించబడరో అంతకాలం తిరుగుబాటుగీతం పాడుతూనే ఉంటానని జననాట్యమండలి కళాకారుడు శ్రీ గద్దర్ అన్నారు. రాజ్యాంగనిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 99వ జన్మదినోత్సవ సందర్భంగా ట్యాంక్‌బండ్‌పైగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంవద్ద తన బృందంతో శనివారం మధ్యాహ్నం బ్రహ్మాండమైన ప్రదర్శనను ఇచ్చారు.

వరంగల్ జిల్లా భూస్వాములు గడగడలాడించిన గోపి వెంకన్నను పోలీసులు విచక్షణారహితంగా కాల్చిచంపారని ఆయన తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఎంత కాలం ఈ రాష్ట్రంలో పోలీసులు రాజ్యమేలుతారు ప్రజలంతా కదిలిరండి అని "కరం కదులుతున్నదా దండు కదులుతున్నదా" అనే పాటనుపాడి గోపి వెంకన్న మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. హరిజనులు విద్యా, సాంఘికరంగాలలో అభివృద్ధి చెందుతారనే ఉద్దేశ్యంతో తెలుగుదేశంపార్టీ అధినేత శ్రీ ఎన్.టి.రామారావు, హరిజనులు విద్యాభివృద్ధిచెంది ఎక్కడ నక్సలైట్లు అవుతారనే భయంతో ఎన్.సి, ఎన్.టి, బి.సి హాస్టళ్ళను రద్దు చేశాడని గద్దర్ విమర్శించాడు. ఈ విషయాన్ని ఎన్.టి.రామారావును అడగండి ఆయన దగ్గర నుండి ఎలాంటి సమాధానం రాదు అని అంటూ అలా అని మిమ్ముల్నందర్నీ నక్సలైట్లు కమ్మని అనడం లేదు అని గద్దర్ అన్నారు.

రాష్ట్రంలో ఇప్పటివరకు 200 మంది నక్సలైట్లను ప్రభుత్వం కాల్చివేసిందని, చనిపోయినవారిలో 75 మంది హరిజనులేనని గద్దర్ చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో భూస్వాముల ఇంటి ముందు చెప్పులేసుకొని తిరిగిన పాపానికి కూడా తమవారిని కాల్చిచంపారని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని సి.పి.ఐ, సి.పి.ఎం పార్టీలు సర్వనాశనం చేశాయని గద్దర్ విమర్శించారు. హరిజనులకు మేం అది చేస్తాం, ఇది చేస్తాం అని ప్రభుత్వాలు, నాయకులు ఏం చేయకపోగా వారిపై కారణం లేకుండా దాడులు చేయించడంపట్ల గద్దర్ తీవ్రంగా విమర్శించారు. దేశానికి నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించివుంటే ఇప్పటికీ నూటికి ఎనభైమందికి కూడు, గుడ్డ, ఇల్లు ఉండివుండేది, ఈ సౌకర్యాలు రాష్ట్రంలో నూటికి ఎనభై కాదు గదా! యాభైశాతం మందికి కూడా లేవని గద్దర్ అంటూ మనకు సిద్ధించింది స్వాతంత్ర్యంకాదని అన్నారు.

'చెన్నారెడ్డి'ఎవరండి

గద్దర్‌కు పూర్తిస్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఇచ్చాం, ఆయన తనకిష్టం వచ్చినట్లు ప్రోగ్రామ్స్ ఇవ్వగలడు, ఆయనకు ప్రభుత్వం ఎలాంటి ఆటంకం కల్పించదు అని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మాటలకు శ్రీ గద్దర్ సమాధానం చెబుతూ చెన్నారెడ్డి ఎవరండి? నాకు పర్మిషన్ ఇవ్వడానికి దేశంలో ప్రతిఒక్కరికి మాట్లాడే, పాటలుపాడే హక్కుందని అన్నారు. ముఖ్యమంత్రి చెన్నారెడ్డికి మా మీద ప్రేమవుంటే సికింద్రాబాద్ కుట్రకేసును ఎందుకు ఎత్తివేయలేదని గద్దర్ ప్రశ్నించారు.

రాష్ట్రంలో ఎన్.పి.లుగా పనిచేసిన వ్యాస్, దినకర ప్రసాద్‌లు నక్సలైట్లను చెట్లకు కట్టేసి, కండ్లలో గ్రుడ్లుతీసి దారుణంగా కాల్చిచంపారని అంటూ 'వందనాలు, వందనాలమ్మో మా బిడ్డలం'టూ పాట పాడారు.

పశ్చిమగోదావరి జిల్లాలో పాలిటెక్నిక్ చదువుతున్న కుమారి మద్దెలస్వర్లను పోలీసులు అడవిలోకి తీసికెళ్ళి దారుణంగా కాల్చిచంపారని శ్రీ గద్దర్ చెప్పారు.

పోలీసోడనీవు పేదోడివే

పోలీసులను గురించి గద్దర్ మాట్లాడుతూ పోలీసోడ నీవు పేదోడివే, నీ చేతిలో తుపాకీ మాత్రమే వుందికానీ ఫైర్ అనేమాట డబ్బున్నవాడి చేతిలో వుందని అన్నారు. ఓ పోలీసోడా నీవు పేదోడివయిండి నా లాంటి గోసోడిని ఎందుకు సంపుతుండ్రు అని గద్దర్ అంటూ "నాసా క్రింద, నీసా క్రింద నిన్ను జైళ్ళో పెట్టినారు, నీకు, నాకు తేడాలేదురో ఓ పోలీసోడా" అనే పాట పాడారు.

నిజామాబాద్‌లో ఒకరోజు కోర్టులో హాజరుపరచిన నక్సలైట్లను అప్పటి జిల్లా ఎస్.పి. శ్రీ వ్యాస్ కోర్టునుండి బయటకు తీసుకురాగానే కాల్చి చంపి కారులో నక్సలైట్లు పోతుంటే కాల్చిచంపానని బూటకపు ప్రకటనలు చేశాడని శ్రీ గద్దర్ అన్నారు. శ్రీ వ్యాస్ అక్రమంగా కలవ రవాణా చేశాడని ఓరోరి ఎన్.పి.గాడా అనే గేయాన్ని ఆలపించారు.

వ్యక్తిగా నేను ముఖ్యమంత్రి చెన్నారెడ్డికి, ఎన్.టి.రామారావుకు వ్యతిరేకినికాను వారు అవలంభిస్తున్న పద్ధతులకే తాను వ్యతిరేకినని అన్నాడు. 1989వ సంవత్సరంలో నగరంలోని ఉప్పల్ ప్రాంతంలో నాగరాజు అనే కామ్రేడ్‌ను, నరసింగర్ బెంజిమన్ అనే కామ్రేడ్‌ను పోలీసులు దారుణంగా కాల్చిచంపారని శ్రీ గద్దర్ చెప్పారు. శ్రీ ఎన్.టి.రామారావు మా ఉసురు తగిలే ఓడిపోయిండని అంటూ "పోతివిరో రామన్న పేదోళ్ళ ఉసురు తగిలి పోతివిరో రామన్న" అని పాట పాడారు.

రాష్ట్రంలో గిరిజనులకు మేం ఎంతో చేశాం, దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన ప్రభుత్వాలు చేయని పనులన్నీ మేం చేశాం అని గద్దర్ చెప్పారు. రాష్ట్రంలో గిరిజనులకు కనీసం కట్టుకోడానికి బట్ట కూడాలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. అడవుల్లో మమ్మల్ని జూసి పారెస్టు అధికారులు, రేంజర్లు "లాగులు ఊసిపోయేలాగా ఉరికిండ్రు" అని గద్దర్ అన్నారు.

తిరుపతి సమీపంలోని నగరి పట్టణంలో శకుంతల అనే హరిజన స్త్రీని పోలీసులు హత్య చేశారని ఈ విషయంలో చెన్నారెడ్డి ప్రభుత్వం న్యాయవిచారణ ఎందుకు జరిపించడం లేదని ఆయన అన్నారు. ఈ సంఘటనలో మంత్రి చెంగారెడ్డి హస్తం ఉందని, ప్రభుత్వం ఈ విషయంలో న్యాయవిచారణ జరిపించకపోతే ప్రజాకోర్టులు పెట్టి సరైన తీర్పు చెప్తామని గద్దర్ అన్నారు.

ఖాకీచకుడిని సస్పెండ్ చేయండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 15: కరీంనగర్ జిల్లా టోయినపల్లిలో ఒక మహిళను మానభంగం చేసిన పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పుల్లారావును వెంటనే సస్పెండ్‌చేసి చట్టపరమైన చర్యలు తీసికోవాలని సి.పి.ఐ(ఎం.ఎల్) శాసనసభ్యుడు శ్రీ ఎస్వీ. కృష్ణయ్య డిమాండ్ చేశారు. శ్రీ కృష్ణయ్య ఈ మేరకు ఒక పత్రికాప్రకటనను విడుదల చేస్తూ పుల్లారావుపై చర్య తీసికోకపోతే జిల్లాలో తలెత్తే తీవ్రపరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సివస్తుందని హెచ్చరించారు.

పుల్లారావును వెంటనే డిస్మిస్ చేయాలని రాష్ట్ర మహిళ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ శ్రీమతి అంబిక పేరొక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

క్వెట్టాలో కుట్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: కొందరు తిరుగుబాటుదారులు క్వెట్టాలో పోరాటం లేవదీయటానికి ప్రయత్నిస్తున్నారని బలూచిస్తాన్ ముఖ్యమంత్రి నవాబ్ మహ్మద్ అక్బర్‌ఖాన్ బక్తి తెలియచేశారు.

తన ప్రభుత్వం క్వెట్టా ప్రాంతంలోని సాంస్కృతిక కార్యకలాపాలపై ఎటువంటి నిర్బంధం విధించలేదని ముఖ్యమంత్రి తెలియచేశారు.

పాకిస్తాన్-ఇరాన్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న బలూచిస్తాన్‌లో షియా ప్రజలే ఎక్కువమంది ఉన్నారు. ఈ ప్రాంతంలో ఇటీవల షియా-సున్నీ గొడవలు సంభవించాయి.

"జ్రిస్" అని పిలువబడే 1.5 మిలియన్ మెస్లిమ్ జనాభా రంజాన్ పండుగ జరుపుకోవడానికి పెద్దఎత్తున సన్నద్ధమౌతున్నారు. అయితే ఇటువంటి ఉత్సవాలపై నిషేధాజ్ఞలు జారీచేయాలంటూ సన్నీ ఉగ్రవాదులు డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ లి.

(రాష్ట్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)

డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీసువారి కార్యాలయం ఆవరణలో, సైఫాబాద్, హైదరాబాద్-500004

టెండరు నోటీసు

నెం.55/89-90 తేది:26-3-1990

ఈ క్రింది తెలిపిన పనులుచేయుటకై ఇటువంటి స్వభావంగల పనులుచేయుటకు అనభవం కలిగియుండి కాలము 8 నందు తెలిపిన పి.డబ్ల్యు.డి. రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుండియు పేరుగల సంస్థలనుండియు మరియు మానేజింగ్ డైరెక్టర్, ఎ.పి.స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, సైఫాబాద్, హైదరాబాద్-500004 వారిచే అంగీకరించబడు కాంట్రాక్టర్ల నుండి సీలుపేసిన టెండరు ఏ.పి. స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్-500004 వారిచే 11వ కాలంలో తెలిపిన తేదీనాడు మ. 2 గంటలవరకు వారి కార్యాలయంనందు అందుకొనబడి అదేరోజు మ. 2-30 గంటలకు ఆ సమయంలో హాజరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పనిపేరు	కాంట్రాక్టు స్వభావం	ధరావత్తు సొమ్ము టెండరుపెట్టు సమయంలో 1 1/2%	అగ్రిమెంటుచేయు సమయంలో 1%	టెండరు షెడ్యూలు ఖరీదు (తిరిగి యివ్వబడదు)	టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు అందుకొను ఆఖరుతేది	కావలసిన రిజిస్ట్రేషను తరగతి	టెండరు షెడ్యూలు జారీచేయబడుతేది	కాల పరిమితి	టెండర్లు అందుకోబడు తేది
1	2	3	4	5	6	7	8	9	10	11
1.	అనంతపురం జిల్లాలోని కల్యాణదుర్గంవద్ద 1సిజ, 1ఎస్‌ఇ, మరియు 20హెచ్‌సి/పిసిల క్వార్టర్లు నిర్మాణం (మిగులు పని)	ఎల్ఎన్ మరియు టర్న్‌కీ పద్ధతి	13,500	7000	533	30.4.90	IIIతరగతి (కొత్తది) మరియు ఆపైన	15.5.90 నుండి 17.5.90	9 నెలలు	21.5.90
2.	కడపజిల్లా పెనగలూరువద్ద 1ఎస్‌ఇ, 16 హెచ్‌సి/పిసిల క్వార్టర్ల నిర్మాణం.(మిగులు పని)	-డిటో-	9,000	6000	533	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-

1. టెండరు డాక్యుమెంట్లు సప్లయి కొరకు దరఖాస్తులు మానేజింగ్ డైరెక్టర్ ఎ.పి.స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, డిజిపి ఆఫీస్ కాంపౌండ్, సైఫాబాద్, హైద్రాబాద్-500004 చిరునామాకు పంపవలెను. వాటితోపాటు టెండరు షెడ్యూల్లు ఖరీదు క్రింద మేనేజింగు డైరెక్టర్ ఎ.పి.స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్‌వారి పేర్న ఏదేని షెడ్యూల్లు బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్టును పొంది జతపరచి పంపవలెను. ఈ విషయములో నగదు అంగీకరించబడదు.
2. టెండరు షెడ్యూళ్ళకై పంపు దరఖాస్తులతోపాటు రిజిస్టరు కాంట్రాక్టర్‌గా, తెలుపు నిదర్శన పత్రము మరియు గత మూడేండ్లకాలంలో ఈ తరహా పనులు నిర్వహణలో తమకుగల అనుభవమును తెలుపు నిదర్శన పత్రములు జతపర్చి పంపవలెను. లేనిచో దరఖాస్తులు తిరస్కరించబడును.
3. ఏ కారణం చేతనయినా గడువుతేది దాటిన పిదప చేరిన దరఖాస్తులు పరిశీలించబడవు.
4. టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపబడవు. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ఒకసారి చెల్లించిన సొమ్ము చేయబడదు మరియు తదుపరి పిలుపులకు లేదా యితర ఖాతాలకు సర్దుబాటు చేయడంగాని జరుగదు.
5. టెండర్లు అందుకొనుటకై నిర్ణయించిన గడువుతేది ఎదురుచూడని ఏదేని కారణముచేత సెలవు దినమయినచో టెండర్లు తదుపరి పనిదినమున నిర్ణయించిన వేళలో తీసుకొనబడును.
6. టెండరు షెడ్యూళ్ళలో తెలిపినవిధంగా నిర్ణీతరీతిలో దరావత్తుసొమ్ము లే

రైళ్ళ రాకపోకలు

జంటనగరాలలో రైళ్ళరాకపోకల వివరాలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

నెం.	రైలు వివరం		పోక		రాక
7054/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	3.15	ఉ.	7.30
325/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్ పాసెంజర్	సా.	5.30	ఉ.	9.50
7429/7430	హైదరాబాద్-తిరుపతి రాయలసీమఎక్స్‌ప్రెస్	సా.	5.00	ఉ.	8.00
6060/6059	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	సా.	6.30	ఉ.	8.30
7008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా.	5.15	ఉ.	6.45
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ లైవీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ.	7.40 (బుధ, ఆదివారాలు)	సా.	4.10 (మంగళ, శుక్రవారాలు)
7056/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా.	9.20	ఉ.	6.15
7021/7022	హైదరాబాద్-హాజరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్	రా.	8.00	ఉ.	7.15
7032/7031	హైదరాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా.	7.35	ఉ.	6.30
349/350	హైదరాబాద్-వర్లి వైద్యనాథ్ పాసెంజర్	రా.	9.30	ఉ.	9.00
330/329	హైదరాబాద్-పూనే పాసెంజర్	మ.	2.30	మ.	12.00
7085/7086	హైదరాబాద్-బెంగుళూరు సిటీ ఎక్స్‌ప్రెస్	సా.	5.50	ఉ.	9.15
8046/8045	హైదరాబాద్-హౌరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7.00	సా.	6.55
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ బైవీక్లీఎక్స్‌ప్రెస్	ఉ.	10.15 (సోమ, శుక్రవారాలు)	మ.	2.25 (బుధ, ఆదివారాలు)

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

2723/2724	సికింద్రాబాద్-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ.	6.45	సా.	4.50
7406/7405	సికింద్రాబాద్-తిరుపతి క్రిష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ.	5.45	రా.	9.05
2120/2119	సికింద్రాబాద్-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్	మ.	12.40	మ.	3.10
7202/7201	సికింద్రాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ.	2.15	మ.	1.35
7054/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ.	3.45	ఉ.	6.40
2102/2101	సికింద్రాబాద్-బొంబాయి మీనార్ ఎక్స్‌ప్రెస్	మ.	3.35	మ.	12.15
325/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్ పాసెంజర్	సా.	6.00	ఉ.	9.05
6060/6059	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	రా.	7.00	ఉ.	7.55
7008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా.	5.45	ఉ.	6.00
7048/7047	సికింద్రాబాద్-కాకినాడ గౌతమి ఎక్స్‌ప్రెస్	రా.	8.40	ఉ.	7.00
[illegible]	[illegible]-నరసాపూర్ [illegible]ప్రెస్	రా.	9.50	ఉ.	5.25
7021/7[illegible]	[illegible]-హాజరత్ [illegible] ఎక్స్‌ప్రెస్	రా.	8.30	ఉ.	6.15
347/348	[illegible]-వర్లి [illegible] పాసెంజర్	ఉ.	8.50	రా.	9.15
351/352	[illegible]-వడికూడి [illegible] పాసెంజర్	ఉ.	8.30	సా.	5.25
7033/7034	సికింద్రాబాద్-సిర్‌పూర్‌కాగజ్-నగర్ ఎక్స్‌ప్రెస్	సా.	4.30	ఉ.	11.05
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ లైవీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ.	8.20 (బుధ, ఆదివారాలు)	మ.	3.30 (మంగళ, శుక్రవారాలు)
8046/8045	హైదరాబాద్-హౌరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ.	7.30	సా.	6.10
2732/2731	సికింద్రాబాద్-రాక్‌కోట వీక్లీ ఎక్స్‌ప్రెస్	మ.	2.10 (మంగళవారం)	ఉ.	11.10 (శుక్రవారం)
7030/7029	హైదరాబాద్-కొచ్చిన్ బైవీక్లీ ఎక్స్‌ప్రెస్	ఉ.	10.45 (సోమ, శుక్రవారాలు)	మ.	1.50 (బుధ, ఆదివారాలు)

సికింద్రాబాద్ (మీటర్‌గేజ్)

7597/7598	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	3.30	ఉ.	9.20
7551/7552	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	6.25	ఉ.	10.15
7570/7569	కాచిగూడ-అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7.40	ఉ.	8.10
7507/7508	సికింద్రాబాద్-కర్నూల్‌టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ.	7.35	రా.	8.20
561/562	సికింద్రాబాద్-మన్మాడ్ పాసెంజర్	ఉ.	5.50	రా.	10.15
7505/7506	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	8.00	ఉ.	6.05
573/574	సికింద్రాబాద్-నిజామాబాద్ పాసెంజర్	మ.	12.20	ఉ.	9.40
582/581	కాచిగూడ-అజ్మీర్ ఫాస్ట్ పాసెంజర్	సా.	4.35	మ.	1.15
563/564	కాచిగూడ-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా.	10.45	ఉ.	4.00
7591/7592	సికింద్రాబాద్-పూర్లా ఎక్స్‌ప్రెస్	ఉ.	8.00	మ.	3.00

కాచిగూడ (మీటర్‌గేజ్)

7597/7598	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ.	3.55	ఉ.	8.55
7551/7552	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా.	5.45	ఉ.	10.55
7570/7569	కాచిగూడ-అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా.	7.00	ఉ.	8.50
7507/7508	సికింద్రాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ.	7.50	రా.	7.55
7505/7506	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా.	8.25	ఉ.	5.30
553/554	కాచిగూడ-ద్రోణాచలం పాసెంజర్	ఉ.	6.10	రా.	9.40
571/572	కాచిగూడ-మహబూబ్‌నగర్ పాసెంజర్	ఉ.	9.15	సా.	5.40
555/556	కాచిగూడా-కర్నూలుటౌన్ పాసెంజర్	సా.	6.00	మ.	12.40
582/581	కాచిగూడ-అజ్మీర్ ఫాస్ట్ పాసెంజర్	మ.	3.50	మ.	1.55
563/564	కాచిగూడ-మన్మాడ్ ఫాస్ట్ పాసెంజర్	రా.	10.05	ఉ.	4.40

అధికారుల అండతో అక్రమరవాణా

మిర్యాలగూడ, ఏప్రిల్ 15: జిల్లాలోని కొందరు విజిలెన్స్ అధికారుల అండదండలతో ధాన్యం అక్రమరవాణా కొనసాగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. జిల్లాలో లైసెన్స్‌లు వున్న వ్యాపారస్తులకంటె లైసెన్స్‌లు లేని వ్యాపారులు అధికంగా వున్నారు. లైసెన్స్‌లు లేని వ్యాపారులు గ్రామాలలోని రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులపేరుతో ధాన్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ధాన్యాన్ని ఇతర జిల్లాలకు రవాణా చేసే సమయంలో ఆదాయ వాణిజ్యపన్నులు ఎగవేసి కేవలం మార్కెటు ఫీజుమాత్రమే చెల్లిస్తున్నారు.

ధాన్యం ఎక్కువ రవాణా అయ్యే ప్రాంతాలలో అధికారులు పెద్ద వ్యాపారస్థుల నుండి అధికమొత్తంలో మామూళ్ళు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో అక్రమ రవాణా యదావిధిగా కొనసాగడంతో లైసెన్స్‌లు లేని వ్యాపారులు అధికంగానే ఉన్నారు.

లైసెన్స్‌లు లేని చిన్న వ్యాపారులు ధాన్యాన్ని బియ్యంగా మార్చి మిర్యాల గూడ, హుజూర్‌నగర్, మాచర్ల, తదితర ప్రాంతాలలో అమ్ముతున్నారు. లైసెన్స్‌లు లేని ఈ వ్యాపారస్థులు రైతుల పేరు మీద వేబిల్ తీసుకువచ్చి ఒకే వేబిల్ పై రెండుమూడుసార్లు ధాన్యం రవాణా చేస్తున్నారు. కొందరు వ్యాపారస్థులు యస్.ఓ.సి. తీసుకున్న వెంటనే చెక్‌పోస్టుల వద్ద మామూళ్ళు చెల్లించి దగ్గరలోనే వున్న మిల్లుకు ఆ ధాన్యాన్ని చేరవేసి మరోసారి అదే ఎస్.ఓ.సి. పై తిరిగి ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు పంపిస్తుంటారు. ఈ విధంగా మిల్లర్లకు పెద్ద ఎత్తున వాణిజ్య పన్ను మినహాయింపు జరుగుతుంది. వ్యాపారస్థులు సంవత్సరంలో వందల సంఖ్యలో లారీలను ఇతర జిల్లాలకు తరలిస్తు సగానికిపైగా వాణిజ్య పన్నును ఎగవేస్తున్నారు.

టెలిఫిలిం "దేశోద్ధారక"

మద్రాసు, ఏప్రిల్ 15:: దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల జాబితాలో ఆంధ్రులలో పేరెన్నికగన్న అత్యుత్తమ వ్యక్తి దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు. ఆ మహనీయుని జీవితం ఆధారంగా నిర్మిస్తున్న టెలి ఫిలిం ఇది. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల్ని దేశంనుండి తరిమికొట్టే వరకు ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులు ఎంతో పౌరుష చూపారు. ఆనాడు ఆంధ్రపత్రికను స్థాపించి ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా పత్రికను తీర్చి దిద్దారు శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు. ఆంగ్లేయులపై రాజీలేని పోరును తన పత్రికద్వారా ఈ మహా వ్యక్తి సాగించారు.

అమృతాంజన్ లిమిటెడ్ వారు ఈ టెలి ఫిలింను నిర్మిస్తున్నారు. ఇందులో కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి పాత్రను జి. వి. సి. శేఖర్, వారి అర్ధాంగి రామాయమ్మగా లక్ష్మీప్రియ, కుమార్తెగా ఆశీప్రియ నటిస్తుండగా, శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గా శ్రీ పి. హెచ్. నరసింహమూర్తి, ప్రకాశం పంతులుగా పి. హెచ్. కృష్ణమూర్తి నటిస్తున్నారు. నల్లంరెడ్డి ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్న "దేశోద్ధారక"కు సంగీతం: సుందరనాథ్, కెమెరా: ఎ. మబ్రహ్మణ్యం, మాటలు: ఎన్. సుందరేశ్వరరావు, పాటలు: అరికిశ్రీ, టి. ఆర్. జయదేవ్, ఆనంద్ గానం. టెలిఫిలిమ్ ప్రారంభ కార్యక్రమానికి శ్రీ శివలెంక రాధాకృష్ణ, శ్రీ శివలెంక నాగేశ్వరరావు, డా. మూర్తి ఇంకా ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

సమీక్షా సమావేశం

కరీంనగర్, ఏప్రిల్ 15: (నవవార్త) కరీంనగర్‌లో అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల ప్రాంతీయ సమీక్షా సమావేశం గత ఆదివారంనాడు జరిగింది. ఈ సమావేశంలో శ్రీ తుర్లపాటి సత్యనారాయణ, డా. శ్రీ గురుకుల మిత్ర, శ్రీ తోట బిపిన్ చంద్రపాల్, శ్రీ పి.నర్సింహారావు రాష్ట్రస్థాయి సమావేశకర్తలతో పాటు ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎ. రామరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

సమాజంలో ఉన్న 80శాతం హరిజన, గిరిజన, వెనుకబడిన బలహీనవర్గాలకు సంబంధించిన అధిక సంఖ్యాక ప్రజలకు రాజకీయాధికారము సిద్ధించేదాకా వివిధ వేదికల ద్వారా ఉద్యమాలను నడపాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

సమావేశంలో రైతుసంఘర్షణ సమితి అధ్యక్షులు శ్రీ గజానందరావు, వనాలు-వన్యప్రాణుల మాసపత్రిక సంపాదకులు శ్రీ పాన్నం రాజేశంగౌడ్, నాయిబ్రాహ్మణ సంఘం కార్యదర్శి శ్రీ మోహన్ రావు, హరిజన సేవాసంఘం అధ్యక్షులు శ్రీ కె. పోచయ్య తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో మూడు జిల్లాలనుండి దాదాపు వందకు పైగా కార్యకర్తలు పాల్గొని చర్చలద్వారా దేశ, కాల పరిస్థితులను సమీక్షించారు. శ్రీ కమాల్ కరీంనగరీ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి శ్రీ యం. సత్యనారాయణ స్వాగతం చెప్పగా శ్రీ వెంపటి మధుసూదన్ వందన సమర్పణ చేశారు.

రుణాలుమాఫీ చెయ్యాల్సిందే

కర్నూలు, ఏప్రిల్ 15: వ్యవసాయదారులకు సహకార సంఘాలలో ఇచ్చిన పదివేల రూపాయలలోపు రుణాల్ని రద్దు చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కర్నూలు జిల్లా శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మార్చి 18వ తేదీ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, అయితే రాష్ట్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకుని, సహకార రుణాల్ని మాఫీ చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం కోరింది. కేంద్ర ప్రభుత్వం అనుమతితో కానీ, కేంద్ర ప్రభుత్వం సహకారంతో కానీ రుణాల మాఫీని అమలుచేసి, పేద, మధ్యతరగతి రైతాంగాన్ని ఆదుకోవలసినదిగా వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది.

గీతకార్మికుల గోడు వినండి

తుంగతుర్తి, ఏప్రిల్ 15: గీతకార్మికులు తాటిచెట్లు కల్లుగీసి దానిని అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటారు. కల్లుగీతకు చెట్లు ఎక్కేసందర్భాలలో అనేక ప్రమాదాలు జరుగుతుంటాయి. చెట్ల మీద నుంచి జారిపడి అంగవికలురు కావటం, మరణించటం కూడా జరుగుతుంటుంది.

గీత కార్మికులకు ప్రభుత్వం రాయితీలు సక్రమంగా అందటం లేదు. ప్రమాదవశాత్తు దెబ్బతిన్న కార్మికులకు చెట్లెంచే ఎక్స్‌గ్రేషియో కూడా నామమాత్రంగా వుంటోంది. అది కూడా సరిగా ఇవ్వటం లేదు. నల్గొండ జిల్లాలో ఇప్పటివరకూ 215 మంది గీత కార్మికులు తాటి, ఈత, చెట్లు ఎక్కి ప్రమాదాల పాలయ్యారు.

ఎండిపోతున్న తాటిచెట్లకు ఎక్సయిజ్ సుంకం చెల్లించాల్సివస్తోంది. అసలే పొట్టగడవక ఇబ్బంది పడుతున్న కార్మికులకు ఇది గోదుమట్టు మీద రోకటిపోటే ఎండిపోయిన చెట్లమీద ఎక్సయిజ్ సుంకం రద్దు చేయాలనీ, ప్రమాదంలో గాయపడ్డ గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియో వెంటనే చెల్లించాలని గీత కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

"సాగర గీతం"లో పూజిత

"సాగర గీతం"

సావిత్రి మూవీస్ వారు 'సాగర గీతం' అనే సంగీత భరిత-ప్రేమ కథా వస్తు చిత్రాన్ని నిర్మించారు.

ప్రేమ చాలా పవిత్రమైంది. ఒకరి ప్రేమలో త్యాగం వుంది. ఒకరి ప్రేమలో స్వార్థం వుంది. వేరొకరి ప్రేమలో అంకిత భావన వుంటుంది. ఈ మూడు హృదయాల ముక్కోణపు ప్రేమ కథకు రూప కల్పన ఈ 'సాగర గీతం' చిత్ర కథాంశం.

రఘు-ప్రభు-హీరోలుగా నటించిన ఈ చిత్రంలో 'పూజిత' అనే నూతన నటి నాయికగా నటించింది. శివకుమార్-అంబిక-సెంథిల్-రాజా-బాదర్-శ్రీనివాసన్-ఇతర ముఖ్య పాత్రలు ధరించారు.

ఈ చిత్రానికి మాటలు: రాజశేఖరరెడ్డి, పాటలు: సిరివెన్నెల సీతారామశాస్త్రి, సంగీతం: ఇళయరాజా, కూర్పు: నందకుమారరెడ్డి, దర్శకత్వం: షణ్ముఖప్రియ, నిర్వహణ: గోగినేని బోసుబాబు, నిర్మాత:కల్లేపల్లి రామరాజు.

బాలకృష్ణ కొత్త చిత్రం

యువరత్న నందమూరి బాలకృష్ణ శ్రీ గీతాంజలి ఆర్ట్స్ అనే సంస్థకి

చిత్రం చేస్తానని గతంలో మాట ఇచ్చారు. యిప్పుడు ఆ సంస్థ చిత్రంలో నటించేందుకు అంగీకారం తెలిపారు.

"మలయాళంలో ప్రేక్షాదరణ పొందిన 'చిత్రనోం' ఆధారంగా ఈ చిత్రాన్ని అక్టోబరు నెల నుండి ప్రారంభించబోతున్నాము. రెండు షెడ్యూల్లలో చిత్రీకరణ పూర్తవుతుందని

సినిమా

నిర్మాత ఎమ్. ఎ. రెడ్డి చెప్పారు.

బాలకృష్ణ కథానాయకుడుగా నటించే ఈ చిత్రాన్ని వారువాసన్ సమర్పిస్తున్నారు. ఒరిజినల్ చిత్రానికి దర్శకత్వం వహించిన ప్రియదర్శక దర్శకత్వంలో రూపొందించబడుతుంది. ఈ చిత్రానికి గణేష్‌పాత్రో మాటలు, ఇళయరాజా సంగీతం.

- కె. ఉమామహేశ్వరరావు

ఉపాధ్యాయులనియామకాల నిషేధం పునరాలోచన

విశాఖపట్టణం, ఏప్రిల్ 15.(నవవార్త) ఆంధ్రా యూనివర్శిటీలో ఉపాధ్యాయ నియామకాల నిషేధం విషయంలో జరుగుతున్న ఆందోళన గురించి, ఆర్థిక విద్యాశాఖల మంత్రి శ్రీ రోశయ్యను విలేఖరులు ప్రశ్నించగా అన్ని యూనివర్శిటీలలో ఈ సమస్య ఉందని ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తోందని, తర్వాత తాము ఒక నిర్ణయం తీసుకుంటామని, ఆయన అన్నారు.

మెరిట్ ఉన్న వ్యక్తిగత కేసులను ఈ నిషేధానికి సంబంధంలేకుండా పరిశీలిస్తూనే ఉన్నామని అన్నారు. నిషేధ వుత్తర్వుల ఉపసంహరణ విషయంకూడా తగు నిర్ణయం త్వరలో ప్రభుత్వం తీసుకోగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

అసెంబ్లీ సమావేశాల్లో జరుగుతున్న సభాకార్యక్రమాల అల్లర్లపై మాట్లాడుతూ ఈ విషయంలో ప్రజలు విమనుకుంటున్నారోనన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందని దీనికి పరిష్కారంగా, గౌరవప్రదంగా, ప్రాముఖ్యత గల విషయాలనే చేపడుతూ నడుచుకోడానికి తాను అంగీకరిస్తూన్నానని అన్నారు.

నిబంధనలకు అనుగుణంగా ఏ విషయం ప్రస్తావనకు వచ్చినా తగు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉందని నియమనిబంధనలు మార్చుకోదలిస్తే అందరు కూర్చుని చర్చించి మార్పులు చేసుకోవచ్చని ఆయన అన్నారు.

సహకార రోగాల మాఫీపై ఒక విలేకరి ప్రశ్నించగా ఎన్నికలలో నేషనల్ ఫ్రంట్ ఇచ్చిన హామీని ఆ ప్రభుత్వమే నిలబెట్టుకోవాలని కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మేము వారికి అప్పీనం పలికి వారు మంజూరు చేసిన కార్యక్రమాలు అమలుజరుపుతున్నామని అయితే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అంగీకరించిన ఆర్థిక బరువును మాపెత్తిన రుద్దితే భరించే స్థితిలోలేమని ఆయన అన్నారు.

అయితే ప్రజలకు సాయంచెయ్యాలనే తపన మాకు ఉందని అన్నారు. కేంద్రంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రాష్ట్రాలను సమాహేశపరచి చర్యలు జరిపిన కారణంగా ఈ సమస్య పరిష్కారంలో కేంద్రం చిత్తశుద్ధిని శంకించవలసి వస్తుందని అన్నారు.

"వారు చెప్పారుకనుక మేము పరిష్కరించకూడదని అనడంలేదు. అయితే మేము మాత్రం ఈ విషయంలో సహకరించే పరిస్థితిలోలేమని ఆయన అన్నారు."

విద్యుత్‌పై మాట్లాడుతూ ఉత్పత్తి పెంపుదల విషయం ప్రధానితో చర్చించడానికి పార్లమెంటరీ సమావేశాలు ముగిసేలోగా తాము ప్రయత్నిస్తున్నామని శ్రీ రోశయ్య తెలిపారు.

ప్రధానివద్దకు ప్రతినిధివర్గం

గ్యాస్ ఆధారిత థర్మల్ స్టేషన్ల నిర్మాణం విషయంలోనూ కొత్తగూడెం, మణుగూరు థర్మల్ స్టేషన్ల విషయంలోనూ సత్వర చర్యలు తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ మండి పార్లమెంటు సభ్యుల ప్రతినిధి బృందం ప్రధానివిత్వరలో కలుసుకుంటుందని మంత్రి శ్రీ రోశయ్య తెలిపారు.

ఆ ప్రతినిధి బృందానికి తాను నాయకత్వం వహిస్తానని దీని విషయంలో ఇప్పటికే ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కి తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

విలేఖరులు అడిగిన ఘరోక్ష ప్రశ్నకు శ్రీ రోశయ్య సమాధానం చెబుతూ హాస్సెన్‌సాగర్ ఏటిలో నుండి బుద్ధుని విగ్రహాన్ని తీసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బుద్ధప్రతిష్ఠానకు చాలా తొందరపడుతోందని, ప్రతిమను వెలికి తీయడానికి రెండర్లను పిలవడం జరిగిందని శ్రీ రోశయ్య తెలిపారు.

సోవియట్‌లో ఉమ్మడి వ్యాపారం ముమ్మరం

మాస్కో, ఏప్రిల్ 15: సోవియట్ యూనియన్‌లో సమారైన ఉమ్మడి వ్యాపార సంస్థల సంఖ్య 15 వందలకు దాటింది. వీటిలో మెజారిటీ [illegible] మాట్లాడుతూ తాము సివిల్ కేసుల్లో [illegible] క్రిమినల్ కేసులో [illegible] చేసినవి, ప్రధానంగా ఉత్పత్తి ప్రారంభించినవన్నటికి ఉత్పత్తి ప్రారంభించిన సంస్థలు 1989లో వెయ్యి మిలియన్ డాలర్లు విలువచేసే వస్తువులను ఉత్పత్తిచేశాయి. ఈ ఏడాది మధ్య వాటిలో 'వందల సంస్థలు ఉత్పత్తిని ప్రారంభించడంవల్ల గత ఏడాది కంటే ఈ ఏడాది ఉమ్మడి వ్యాపార సంస్థల్లో ఉత్పత్తి పెరగవచ్చని భావిస్తున్నారు.

అనేక చట్టాలను రూపొందించడంతో ఉమ్మడి వ్యాపార సంస్థలు ఏర్పడడానికి చట్టపరమైన ప్రాతిపదిక నెలకొనివున్నదని విదేశీ ఆర్థిక వ్యవహారాల డెప్యూటీ చైర్మన్ డాక్టర్ ఇవాన్ ఇవనోవ్ తెలిపారు. అన్నులకు సంబంధించి సోవియట్ యూనియన్‌లో చేసిన చట్టాల్లో విదేశీ అన్నులకు అనుమతి కల్పించడం, ఉమ్మడి వ్యాపార సంస్థలకు పన్ను రాయితీలు కల్పించడం, ద్రవ్యమారకం, బ్యాంకింగ్ సర్వీసులకు సంబంధించినవి ఉన్నాయి.

ఉమ్మడి వ్యాపార సంస్థల సమస్యల గురించి ప్రస్తావిస్తూ ఆ సంస్థలకు ముడి సరుకులు సమకూరడం సమస్యగా ఉన్నదని ఆయన అన్నారు. హార్డ్ కేష్ వర్తక, వ్యాపార సంబంధాలు సమర్థవంతంగా రూపుదిద్దుకున్నప్పుడు ఈ సమస్య పరిష్కార మవుతుందని ఆయన భావించారు. మరో [illegible] విషయమై సుప్రీం సోవియట్ చేసిన చట్టం బహిరంగా ఉందని ఆయన అన్నారు. జాతి పరమైన [illegible] కూడ ఈ సమస్యకు కారణమయ్యాయి. విదేశీవ్యాపారస్థులు తమ చిన్న దేశాలలో పెట్టుబడి పెట్టడానికి బదులు విస్తృతమైన పెద్ద మార్కెట్‌లో పెట్టడానికి ఇష్టపడుతున్నారు. అందువల్లనే సోవియట్ రిపబ్లిక్ లన్నింటిలో, కల్లా లిథువేనియాలో ఉమ్మడి వ్యాపార సంస్థలు తక్కువగా ఉన్నాయని డాక్టర్ ఇవనోవ్ అన్నారు.

బంగ్లాదేశ్‌లో గాలివాన

ఢాకా, ఏప్రిల్ 15: తూర్పు బంగ్లాదేశ్‌లోని అరు గ్రామాలలో గాలులతోకూడిన వర్షాలు పడటం వల్ల 100 మంది గాయపడ్డారు.

ఈ వర్షాలవల్ల చెట్లు, ఇళ్లు కూలిపోవడంతో వీరు గాయపడ్డారు.

ఈ తుఫాను సంబంధంగా 300 పైగా గృహాలు నీటిలో మునిగిపోయినట్లు కూడా వార్తలందాయి.

కరీంనగర్‌లో కళాశాల

కరీంనగర్, ఏప్రిల్ 15: [illegible] బీదా, గొప్ప తారతమ్యాలు అందరినీ ఆనందింపజేసే శక్తి [illegible] మాత్రమే వుందని బదిలీ అయిన జిల్లా కలెక్టర్ శ్రీ ఐ.వి. సుబ్బారావు అన్నారు. నెహ్రూ యువ కేంద్రంలో స్థానిక ఊర్వశి కళాసమితి వారు ఇటీవల ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ప్రసంగించారు.

కళలు కళకోసమే కాక సామాజిక స్పృహకోసం పనిచేసినట్లయితే ఆ కళలకు సార్థకత ఏర్పడుతుందని ఆయన అన్నారు. జిల్లాలో కళల అభివృద్ధికి కళాసంస్థలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

కళాచైతన్యం కలిగిన కరీంనగర్ జిల్లాలో సంగీత కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని, ఎక్కడవున్నా జిల్లాలోవున్న కళాసంస్థలకు చేయుతనందిస్తానని శ్రీ సుబ్బారావు హామీ ఇచ్చారు. జిల్లాలో 13 మాసాలు మాత్రమే కలెక్టర్‌గా పనిచేసినప్పటికి తన స్వంత ఊరులా అనుభూతిని పొందగల్గినానని ఆయన అన్నారు. సభకు అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ కె.దేవేందర్‌రావు మాట్లాడుతూ శ్రీ ఐ.వి. సుబ్బారావు జిల్లా ప్రజలలో చెరగని స్థానాన్ని సంపాదించుకొన్నారని, దీనికి కారణం ఆయన మంచితనమేనని అన్నారు. శ్రీ సుబ్బారావు కళాసంస్థల అభివృద్ధికే కాకుండా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమని, [illegible] విషయమై సుప్రీం సోవియట్ చేసిన చట్టం బహిరంగా ఉందని ఆయన అన్నారు. జాతి పరమైన [illegible] కూడ ఈ సమస్యకు కారణమయ్యాయి. విదేశీవ్యాపారస్థులు తమ చిన్న దేశాలలో పెట్టుబడి పెట్టడానికి బదులు విస్తృతమైన పెద్ద మార్కెట్‌లో పెట్టడానికి ఇష్టపడుతున్నారు. అందువల్లనే సోవియట్ రిపబ్లిక్ లన్నింటిలో, కల్లా లిథువేనియాలో ఉమ్మడి వ్యాపార సంస్థలు తక్కువగా ఉన్నాయని డాక్టర్ ఇవనోవ్ అన్నారు.

న్యూఢిల్లీ [illegible]

ఇటీవల 41 మంది [illegible] లను నిర్బంధించవలసిందిగా ఆదేశిస్తు బంధించినవారికి రు.40,000 బహుమతినిస్తామని అంటూ పంజాబ్ పోలీస్ [illegible] పెట్రెక్, డా. రఘుపతిరావు, శ్రీ పి. ప్రభాకర్‌రావు, తదితరులు ప్రసంగించారు. సంస్థ తరపున మెమెంటోను శ్రీమతి రేణాసుబ్బారావు, శ్రీ ఐ. వి. సుబ్బారావుకు అందజేశారు. అంతకు ముందు శ్రీ నరేందర్ రెడ్డి, శ్రీ నివాసరాజు, శ్రీ రాధాకృష్ణ, శ్రీ మధు పాడినపాటలు శ్రోతలు ఆకట్టుకున్నాయి. తొలుత సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. సత్యనారాయణ స్వాగతంచెప్పగా నెహ్రూ యువకేంద్రం ప్రతినిధి శ్రీ విద్యాసాగర్‌రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

కవిసమ్మేళం

ఇటీవల స్వరాజ్ భవ్‌లో సారస్వత జ్యోతి మిత్రమండలి,కరీంనగర్ జిల్లా రచయిత సంఘం ఉమ్మడిగా కవిసమ్మేళనం నిర్వహించాయి ఈ సమావేశానికి శ్రీ బోయినపల్లి లంకటరామారావు అధ్యక్షత వహించారు 1950 నుంచి సారస్వత జ్యోతి మిత్రమండలి వారు చేస్తున్న కృషినీ, శ్రీ బోయినపల్లి తన ప్రసంగంలో ప్రశంసించారు. ఈ సభలో జిల్లాకవులంధించిన 30 మంది కవులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో తీవ్రవాదులచే బస్సు దోపిడి

నిర్మల్, ఏప్రిల్ 15:(నవవార్త) ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో [illegible] ఇటీవల [illegible] గ్రూపుకు చె[illegible] న్యూఢిల్లీ, [illegible] పోడీ చేసి ఒక ఆర్టీసి కాంగ్రెస్(ఐ) ఇన్స్‌పెక్టర్ శ్రీ నట్లు నిర్మల్ గిరిధర్‌ను, మాజీ ఎంపీ సోయం బా

సినిమా ముచ్చట్లు

సస్పెన్స్‌చిత్రం 'కోకిల'

క్రైం చిత్రం విజయం ప్రధానంగా 'సస్పెన్స్' 'పోషించిన తీరుపై ఆధారపడి వుంటుంది. దానితోపాటు కథ నడపిన తీరుకూడా ఆసక్తి కలిగించాలి.

కళ్యాణి ఎంటర్‌ప్రైజెస్ - 'కోకిల' కారులో ఒక డి.ఎస్.పి హత్యతో ప్రారంభమవుతుంది. 'కోకిల' అనే అమ్మాయి ఆడుతూ పాడుతూ హీలో 'సిద్ధార్థ' తటస్థపడగా అతన్ని ప్రేమించేస్తుంది. అన్నయ్యను ధిక్కరించి అతన్ని పెండ్లాడుతుంది. కాపురం అనందంగా సాగుతుంటగా 'సిద్ధార్థ' సైకిలును ఒక వ్యాన్ ఢీకొంటుంది. అతనికి తీవ్రగాయాలయి కంటి - చూపు పోతుంది. తెందు

కళ్ళు ఎవరయినా దానం చేయాలంటాడు అనుపమ ఇన్‌ఛార్జి మురళీమోహన్‌రావు, డబ్బుకోసం 'కోకిల' తంటాలుపడి వెంటనే తెస్తుంది. అతనికి అంతకుముందు కొద్దిసేపు హత్యకుగురయిన భగవాన్ ఋషీకేశ్ స్వామీజీ కళ్లు అమర్చుతారు. కాని ఆ కళ్లు తెరుచుకోగానే సిద్ధార్థ భయంకరంగా విలవిల్లాడిపోతూ "నన్ను చంపకండ్లు....నన్ను చంపకండ్లు" అంటూ మొత్తుకుని మెలికలు తిరుగుతూ పడిపోతాడు. ఆ కళ్లకు ఒక యివ్వాల్సిన కనుపించడం మీదకు దూసుకొస్తున్నట్లుండడం ఇందుకు కారణం.

డాక్టర్ అతనికి మత్తు ఇంజక్షన్ ఇస్తాడు. ఇలా రెండు మూడుసార్లు జరుగుతుంది. పోలీసులకు ఈ వార్త అందింది. సిద్ధార్థ కళ్లు ఇంకా ఏంచూశాయి? అతనేం చెప్పాడు? అలా దర్యాప్తు ప్రారంభిస్తారు. ఇంతలో తిరుపు 'కోకిల'కు ఒక ఫోను వస్తూవుంటుంది. "నీ చర్త కళ్ళు పీకెయ్.....మాకివ్వు లేదా అతను బ్రతకడు" అని ఆ అకాశవాణిన్న ఫోన్ హెచ్చరిక! సిబిఐ అధికారి రతీశ్వర్ రంగంలోకి దిగుతాడు. అనుపమ భవనానికి పోలీసు రక్షణ అధికంగా వుంటుంది. అయినా భవనంలో జరిగే వరుస సంఘటన, వరుస హత్యలకు వెంటవెంటనే అందుతుంది.

అదెలా సంభవం? ఎవరెవరు ఎముంతో హత్యకు? తోటమాలి, వంటవాడు, పనిపిల్ల ఈ ముగ్గురిపైన ప్రేక్షకులకు అనుమానం కలగడం సహజమేమరి, వారి ప్రవర్తనతీరు చూస్తే. ముగ్గురూకాక మరెవరు? మురళీమోహన్‌రావా? పోలీసు అధికారియా? సిబిఐ అధికారిగారుగదా!

"కాదు.....మీరెవరూ కాదు.....ఆ హత్య నేనే చేశాను" అన్నది ఒక పరివిత స్త్రీ కంఠం! ఎవరామె? ప్రేక్షకుల ఊహలు, అంచనాలు పూర్తిగా తారుమారు! నిజంగా ఆ హత్య చేసింది ఆమేనా? మళ్లీ కథ ఇంకో మలుపు తిరగదుగదా? చూడండి.....చివరిదాకా.....

చిత్రంలో రెండు పాటలు బాగున్నాయి. ప్రకృతి సౌందర్యాన్ని కెమెరా బాగా చూపగలిగింది.

సిద్ధార్థగా నరేష్ నటన ప్రశంసలు అందుకుంటుంది. సిబిఐ అధికారిగా శరత్‌బాబు నిర్వికుడైన అధికారిగా నటించాడు. శోభన హీరోయిన్ 'కోకిల'గా, నేరస్తుల కాల్పులకు బలైపోయిన నిజాయితీపరుడయిన పోలీసు అధికారిగా శివకృష్ణ, అనుపమ ఇన్‌ఛార్జిగా రంగనాథ్, సైకియాట్రిస్టుగా సి.ఎస్.రావు, అనిత, డబ్బింగు జానకి, మున్నగువారు నటించిన ఈ సినిమాస్కోప్ చిత్రానికి దర్శకుడు గీతా కృష్ణ, నిర్మాత మహేశ్వరరావు, సంపిణీ వెంకటపద్మావతి ఫిలిం స్.

ఈ చిత్రం ఇంటనగరాలలో సుదర్శన్70, మీరా, సత్యం, కోణార్క్, నరేష్ థియేటర్లలో విడుదలయినది. (డి.కె.ఎం)

యమధర్మరాజు

కొటేషన్‌గా వచ్చే పార్టుల్లో చిత్రాలు అనేకం. బోరుకొడుతూ వుంటాయి. [illegible] తెప్పిస్తుం [illegible] దక్కుకు, ఆదర్శయువకుడు. అందుకే 'రాధ' అనే అల్లరిపిల్ల అతన్ని గాఢంగా ప్రేమించేసింది. యమధర్మరాజును [illegible] కూతురు డాక్టర్ స్పందన [illegible] ద్వేషించి, పిడప నిజం తెలు [illegible] తరువాత [illegible]

[redacted]

[illegible] ప్రాణాలు [illegible] కృష్ణంరాజు, రాధ, సత్యనారాయణ, [illegible] నూతన [illegible] నాదిగా పని [illegible] పంచిన కార్య [illegible] నైపాల్ ఆమోదం [illegible]

మోహన్‌బాబు, డి.సరోజాదేవి, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, సుహాసిని, జగ్గయ్య తదితరులు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు వేలంగి నరసింహారావు, నిర్మాత యు.శివకుమారి, సమర్పణ కృష్ణంరాజు, సారథ్యం యు.వి.సూర్యనారాయణరాజు, విడుదల గోపీకృష్ణా కంబైన్సు.

ఈ చిత్రం ఓడియన్ 70; మీరా, అంజలి, సనరంగ్, శ్రీదేవి తదితర థియేటర్లలో విడుదలయినది. (డి.కె.ఎం)

శ్రీరాజరాజేశ్వరిదేవిఫిలిం

హైదరాబాద్ చలనచిత్ర పరిశ్రమ నిలదొక్కుకోవడానికి చిన్న నిర్మాతలకి ప్రోత్సాహంగా ప్రకటించిన రాయితీలు దృష్టిలో వుంచుకొని నమునూరి నాగేశ్వర్ శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం పతాకంపై "ప్రొడక్షన్ నెంబర్-1" చిత్రనిర్మాణానికి సన్నాహాలు గావిస్తున్నారు.

ఈ చిత్రానికి కథ చిత్ర దర్శకుడు జ్యోతిరామచంద్రం సమకూర్చగా, మాటలు ప్రముఖ కవయిత్రి మన్నెం శారద రాస్తున్నట్లు నాగేశ్వర్ చెప్పారు.

మే మొదటివారంలో పాటల రికార్డింగ్ జరుపుతున్నామని జూన్, జులై, ఆగస్టు మాసాల్లో వరుసగా మూడు షెడ్యూల్స్‌తో చిత్రం పూర్తిగా అవుట్‌డోర్ వాతావరణంలో షూటింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతుందని పాటల చిత్రీకరణ మాత్రం విశాఖపట్నం, కాకినాడ ప్రాంతాలలో జరుగుతుందని చెప్పారు. ప్రేమ, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ, ఇతివృత్తంతో చెక్కబడి వుంటుందని చెప్పారు. మొత్తం నాలుగుపాటలు వుంటాయి.

ఈ చిత్రానికి మాటలు మన్నెం శారద, అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.ఎం జనేయులు, బండి పారిశంకరం, కథ, దర్శకత్వం శ్రీపాదజ్యోతి రామచంద్ర, నిర్మాత నమునూరి నాగేశ్వర్.

ఈ చిత్రాన్ని ప్రసన్నకుమార్ సమర్పిస్తున్నారు.

టి.వి.
16-4-1990
సోమవారం

ఉ. 6.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు	సా. 7.00	వరుడుకావాలి-సీరియల్
7.00	ఉదయంప్రసారాలు	7.30	వార్తలు
9.00	స్కూల్	7.55	అసెంబ్లీసమావేశాల విశేషాలు
మ. 12.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు	8.05	రాజ బుజ్జి-సీరియల్
1.00	మధ్యాహ్నంప్రసారాలు	8.20	వైద్యవారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం
సా. 5.30	విశాల్‌రావు, పేరిణి శివతాండవం		జాతీయకార్యక్రమాలు
6.00	కళావాహిని	8.40	సమాచార్
6.30	వయోజనవిద్య	9.00	ఎసేరా-సీరియల్
6.45	వ్యవసాయదారుల కార్యక్రమం	9.30	ది న్యూస్
		9.50	స్పోర్ట్స్‌సమాచార్
		10.00	ఆత్మకథ
		10.30	పార్లమెంట్‌న్యూస్

లక్నోలో అంబేద్కర్ కాంస్యవిగ్రహం

లక్నో, ఏప్రిల్ 15:

బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని త్వరలో లక్నో నగరంలో నెలకొల్పుతామని, ఇలాగే అయన ముఖ్యమైన హిందీ రచనలను ప్రచురిస్తామని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్ ప్రకటించారు. అంబేద్కర్ జయంత్యుత్సవాల సందర్భంగా జరిగిన వివిధ సభలలో శ్రీ సింగ్ పాల్గొన్నారు. అంబేద్కర్ బాటలో మనం కూడా న్యాయంకోసం పోరాడాలని, పేదల సముద్ధరణకు పాటుపడాలని, పేదలకు అర్థికన్యాయం చేకూర్చాలని అయన అన్నారు. అంబేద్కర్ అన్యాయాన్ని ప్రతిఘటించి, అందుకు వ్యతిరేకంగా పోరాడేవాడని ఆయన తెలిపారు.

భూమికి చేరువగా మే నెలలో 'ఆస్టిన్' తోకచుక్క

కలకత్తా, ఏప్రిల్ 15:

'ఆస్టిన్ 1989' తోకచుక్క ప్రస్తుతం సూర్యుడికీ, భూమికీ మధ్యవున్నదని, మే 25 తేదినాటికి. ఈ తోకచుక్క భూమికి అతిచేరువకి వస్తుందని బిర్లాప్లానిటోరియం డైరెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ తోకచుక్క తిరిగి ఎప్పుడూరాదని ఆయన అన్నారు. ఈతోకచుక్క సూర్యునికి చెందిన ముఖ్యమైన గమ్యం నుంచి ఏప్రిల్ 9 వ తేదీన దాటి, మే నెలకి భూమి సమీపానికి వస్తుందని ఆయన తెలిపారు

ఎస్తోనియాలో కొత్తపార్టీ ఏర్పాటు వాయిదా

తాలిన్‌ఎస్తోనియా, ఏప్రిల్ 15:

సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో నుండి విడిపోయి స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఎస్తోనియా కమ్యూనిస్టులు ఆరు నెలల వరకు వాయిదా వేసుకున్నారు.

ఈ ఆరునెలల సమయంలో ఎస్తోనియా కమ్యూనిస్టుపార్టీ సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో భాగంగానే కొనసాగాలని వారి 20 వ మహాసభలలో నిర్ణయించుకున్నట్లు టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఉత్పత్తిలో, లాభాలలో 'స్పాంజ్ ఐరన్' రికార్డు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15:

ఖమ్మం జిల్లా పాల్వంచలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ 1989-90లో రికార్డు స్థాయిలో ఉత్పత్తిని, లాభాలను సాధించింది.

నిన్న రాత్రి జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ శ్రీ పి.సి.గుప్తా పై విషయాన్ని తెలిపారు. 1989-90 ఆర్థిక సంవత్సరంలో తమ సంస్థలో 54 వేల టన్నుల స్పాంజ్ ఐరన్ ఉత్పత్తి అయిందనీ, 88-89లో 51,500 టన్నులు ఉత్పత్తి అయిందని అయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం వార్షిక టర్నోవర్ రు.19 కోట్లకు చేరుకుందని శ్రీ గుప్తా చెప్పారు.



పాల్వంచలోని స్పాంజ్ ఐరన్‌ప్లాంట్

గతంలో ఎన్నడూ లేని విధంగా తమ సంస్థ రెండు కోట్ల రూపాయల నికర లాభాన్ని సాధించిందని ఆయన తెలిపారు. ఈ కారణంగా గతంలో పేరుకపోయిన నష్టాలన్నీ తీరి కొంతమొత్తాన్ని రిజర్వులకు తరలించామని ఆయన చెప్పారు.

ఎన్.ఎం.డి.సికి చెందిన బైలదిల్లా గనులలోని ఐరన్‌హోర్‌ను ఉపయోగించినందువల్లే అధికోత్పత్తిని సాధించగలిగామని ఆయన పేర్కొన్నారు. బొగ్గుతో స్పాంజ్ ఐరన్‌ను ఉత్పత్తి చేసేందుకు పలుదేశాలు ఆసక్తి చూపుతున్నాయని ఆయనంటూ నేపాల్, నైజీరియా, జాంబియాలాటి వర్ధమాన దేశాలు తమ సంస్థ రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానంద్వారా స్పాంజ్ ఐరన్ యూనిట్లను నెలకొల్పే ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పారు.

పాల్వంచలో పదికోట్ల రూపాయల వ్యయంతో దుక్కు ఇనుము ప్లాంట్లను నెలకొల్పనున్నట్లు శ్రీ గుప్తా తెలిపారు. దీనికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ సంస్థే రూపొందించిందని ఆయన చెప్పారు.

స్పాంజ్ ఐరన్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ పి.సి.గుప్తా

ఈ ప్లాంట్ల నిర్మాణం పనులు మొదలయ్యాయనీ, 1991 డిసెంబర్‌నాటికి ఉత్పత్తి ప్రారంభమవుతుందనీ, దీనికి అవసరమైన విద్యుత్తుకోసం వ్యర్థ పదార్థాలనుంచి విద్యుదుత్పత్తి చేసే కాస్టిక్ విద్యుత్ ప్లాంట్‌ను నెలకొల్పుతామని ఆయన వివరించారు.

కొన్ని ప్రైవేటురంగ సంస్థలతో కలిసి తమ సంస్థ సంయుక్తంగా స్పాంజ్ ఐరన్ ప్లాంట్లు నెలకొల్పేందుకు యోచిస్తున్నదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నల్గొండ జిల్లాలో కుమార్ మెటలర్జికల్ కంపెనితో కలిసి 60 వేల టన్నుల ఉత్పాదకశక్తిగల ప్లాంట్‌ను, మధ్యప్రదేశ్‌లోని రాయపూర్, కర్నూలులోని బళ్ళారి జిల్లాలో ప్లాంట్లు నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఒక్కో ప్లాంట్ నిర్మాణానికి రు.35 కోట్లు ఖర్చు అవుతుందని ఆయన పేర్కొన్నారు.

భారతదేశంలో అభ్యమవుతున్న స్పాంజ్ ఐరన్‌కు సంబంధించిన సాంకేతిక విజ్ఞానాన్ని వివరించేందుకు అక్టోబర్, నవంబర్ నెలల్లో ఒక అంతర్జాతీయస్థాయి సదస్సు నిర్వహిస్తామనీ, ఇందులో 20 వర్ధమానదేశాల ప్రతినిధులు పాల్గొంటారని ఆయన చెప్పారు.



స్పాంజ్ ఐరన్ ఇనిజం

వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాల ఖ్యాతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15:

గత ముప్పై ఏళ్ళుగా కూడా శిశు సంక్షేమం, కుటుంబ నియంత్రణ మొదలగు వైద్య ప్రజారోగ్య కార్యక్రమాలలో పాల్గొంటూ గ్రామీణ ప్రాంతాలలో ఎంతో సేవ చేసిన ఆర్మీలిడీ నర్సులకు, హెల్త్ విజిటర్లకు ప్రమోషన్ అవకాశాలు కల్పించటంలో రాష్ట్ర ప్రభుత్వం నవతితిల్ల ప్రేమను చూపెడుతుందని రాష్ట్ర ఆర్మీలిడీ నర్స్, విడ్‌వైవ్స్, హెల్త్ విజిటర్స్, పబ్లిక్ హెల్త్ నర్సుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఓ. సరస్వతీదేవి ఒక పత్రికా ప్రకటనలో ఆరోపించారు.

తమచే వెట్టి చాకిరి చేయించుకుంటూ రాబాల్సిన ప్రమోషన్లను ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా తాము ఈ నెల 16 నుండి డైరెక్టర్ ఆఫీసుముందు యూనిఫామ్‌లో నిరాహారదీక్ష చేస్తామని, ట్రిబ్యునల్ హైకోర్టుల ఉత్తర్వులను అమలుచేసేంతవరకు, హి.హెచ్.సి., కో-పి.హెచ్.ఎన్ పోస్టు విషయం తేలేవరకూ ఈ నిరాహారదీక్షను కొనసాగిస్తామని ఆమె పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఆస్తుల అమ్మకం నిరోధానికి చట్టం

అహ్మదాబాద్, ఏప్రిల్ 15:

హింసాత్మక సంఘటనలు చెలరేగిన ప్రాంతాలలో భయం కొద్దీ జరుగుతున్న ఆస్తులు అమ్మకాన్ని నిరోధించడానికి త్వరలో ఒక చట్టాన్ని గుజరాత్ ప్రభుత్వం తీసుకొస్తుందని రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ కె.ఎమ్. ఖాన్ పత్రికల వారికి తెలిపారు.

చాలా మంది వ్యక్తులు తమ ఆస్తులను తక్కువ ధరకు అమ్ముకోవటానికి దళారీలు ఒత్తిడి తెస్తున్నారని, ఉద్రిక్త ప్రాంతాలలో ఇటువంటి భూముల, ఆస్తుల అమ్మకాన్ని అపటానికి ఒక చట్టం అత్యవసరమని ఆయన అన్నారు.

ఈ విషయంపై రాష్ట్ర మంత్రివర్గం త్వరలో [illegible] నిర్ణయం తీసుకోగలదని ఆయన [illegible] అన్నారు.

అర్హత కలిగిన అధికారుల అనుమతితోనే ఆస్తుల అమ్మకం, కొనుగోలు జరిగేటట్టు చట్టంలో ఏర్పాటు చేయనున్నట్టు శ్రీ ఖాన్ తెలిపారు.

ఇటీవల మత హింసాకాండతో మూతపడిన బట్టలమిల్లులలో పనిచేసే నేత కార్మికుల పునరావాస చర్యలు చేపట్టానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయన అన్నారు.

నగరంలో హింసాకాండ చెలరేగడానికి ఆర్థికవిషయాలే ప్రధానకారణమని శ్రీఖాన్ వెల్లడించారు.

నగర పరిసరాలలో నేతన సహకార సంఘాలను ఏర్పాటు చేసే యోచన ఉన్నదని కూడా ఆయన అన్నారు.

రాష్ట్ర జవులిసంస్థ ఈ మొత్తం కార్యక్రమాన్ని సమన్వయం చేస్తుందని, నేత కార్మికులకు మగ్గాలు, దారం అందజేస్తారని ఆయన అన్నారు.

ప్రథమంగా ఈ పథకం ద్వారా దాదాపు నాలుగువేల మంది నేత కార్మికులకు లాభం చేకూరగలదని ఆయన చెప్పారు.

హింసాత్మక సంఘటనలు చెలరేగిన అహ్మదాబాద్, బరోడా లాంటి ప్రాంతాలలో పోలీసు యంత్రాంగాన్ని పూర్తిగా ప్రక్షాళనచేసి, నూతన అధికారులను నియమిస్తామని ఆయన ప్రకటించారు.

హింసాకాండ ప్రజ్వరిల్లిన ఫలితంగా చాలా మంది పోలీసు అధికారులను గత జనవరిలో బదిలీ చేశామని, కొంతమంది అధికారులు హింసాకాండను అపడంలో విఫలమయ్యారని ఆయన తెలిపారు.

చాలా ప్రాంతాలలో పోలీసులు సమర్థవంతగా వ్యవహరించలేదని ఆయన అంగీకరించారు.

ఇటీవలి సంవత్సరాలలో తరుచుగా బదిలీలు జరుగుతున్న పోలీసు ఉన్నతాధికారులను మాత్రం స్థిరంగా ఉంచడానికి నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు.

మార్చి 10 నుండి ఏప్రిల్ 14 వరకు జరిగిన హింసాకాండలో వివిధ ప్రాంతాలలో 66 మంది చనిపోయినట్టు ఆయన తెలిపారు.

దాదాపు 285 మంది గాయపడగా, 125 మందికి తీవ్రమైన గాయాలయ్యాయి. గాయపడిన చాలామందికి ఆర్థికసాయం అందజేశామని ఆయన తెలిపారు.

ఈసారి జరిగిన హింసాదౌర్జన్యకాండ గ్రూపుల మధ్యతగాదాలుగా, సామూహిక హింసరూపంలో జరగలేదని ఆయన అన్నారు. 81 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని ఆయన చెప్పారు.

దొంగసారావ్యాపారులు, మోసగాళ్ల సంఘ వ్యతిరేకశక్తులపై పోలీసులు తీసుకున్న చర్యల మూలంగా ఆకస్మికంగా హింసాకాండ చెలరేగిందని ఆయన అన్నారు. దొంగసారా వ్యాపారాన్ని నిరోధించడానికి పోలీసు యంత్రాంగంలోనే ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

ఇటీవల జరిగిన హత్యలపై పరిశోధన జరిపి, దోషులను పట్టుకోవాలని రాష్ట్ర నేర పరిశోధన విభాగాన్ని ఆదేశించామని ఆయన తెలిపారు.

ఇటువంటి క్లిష్టపరిస్థితులలో ఉగ్రవాద, విద్రోహ కార్యకలాపాల నిరోధకచట్టాన్ని ఉపయోగిస్తే మంచిదని శ్రీ ఖాన్ తన అభిప్రాయంగా తెలిపారు.

ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు ఒత్తిడులకు లొంగకుండా దోషులను పట్టుకోవాలని, ఎవ్వరిని ఉపేక్షించరాదని పోలీసులు సూచనలిచ్చినట్టు ఆయన తెలిపారు.

పశ్చిమ జర్మనీకి భారత్ నిరసన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:

భారతదేశానికి విక్రయించిన హెచ్.డి. డబ్ల్యు జలాంతర్గాముల వివరాలను దక్షిణాఫ్రికాకు తెలియజేసి రహస్య నిబంధనను ఉల్లంఘించిన పశ్చిమజర్మనీ ప్రభుత్వానికి భారత్ త్వరలో అధికారికంగా నిరసన తెలుపుతుంది.

ఈ మేరకు నిరసన ప్రకటన తయారవుతోందని, దీనిని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ద్వారా పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి అందజేస్తారని విశ్వసనీయవర్గాలవారు తెలిపారు.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం భారతదేశంతో కుదుర్చుకున్న జలాంతర్గామి సాంకేతిక వివరాల రక్షణ ఒప్పందాన్ని ఉల్లంఘించి వాటి బ్లూప్రింట్లను దక్షిణాఫ్రికాకు అందజేసిందని భారత్ ఆరోపిస్తోంది.

ఇలా వుండగా ఈ జలాంతర్గాములను ఉత్పత్తి చేసే హెచ్.డి.డబ్ల్యు సంస్థ జాత్యాహంకారాలున్న దక్షిణాఫ్రికాకు ఆయుధాలు [illegible] ఐక్యరాజ్యసమితి [illegible] నాన్ని కూడా [illegible]

తియనాన్మెన్ స్క్వేర్ "రచనలు" పదిలం

న్యూయార్క్, ఏప్రిల్ 15:

గత సంవత్సరం చైనాలోని తియానన్మెన్ స్క్వేర్‌లో విద్యార్థులు జరిపిన ప్రదర్శనల సందర్భంగా జరిగిన హింసాకాండ వివరాలను, రచనలను చరిత్రకారుల కోసం అమెరికాకు చెందిన ఒక సాహసయువకుడు సేకరిస్తున్నాడు.

కరపత్రాలు, తీర్మానాలు, కవిత్వం, లేఖలాంటి దాదాపు 700 వ్రతులను రాబిన్ ముర్రో చైనాలో సేకరించాడు. ఆసియా విషయాల మానవహక్కుల బృందానికి చెందిన ఈ పరిశోధకుడు ఈ వ్రతులను సేకరించాడు.

న్యూయార్క్‌లోని పబ్లిక్ గ్రంథాలయం తోపాటు ప్రపంచంలోని అన్ని గ్రంథాలయాలకు వీటిని ఉచితంగా అయన అందజేస్తున్నాడు.

చైనా విద్యార్థులు నిరాహారదీక్ష చేసిన మరునటిరోజు చైనా వచ్చిన ముర్రో జూన్ 3,4 తేదీలలో ప్రదర్శనలపై హింసాకాండ జరిగిన రెండువారాల తర్వాత అక్కడి నుండి అమెరికాకు తిరిగి వచ్చాడు

"రాజకీయంగా నిష్పక్షపాతంతో ఉండాలనుకుంటున్న మేము, ప్రభుత్వ వ్యతిరేక సమాచారాన్ని మాత్రమే సేకరించదలచుకోలేదు. చైనా ప్రభుత్వం అందజేసే సమాచారాన్నికూడా స్వీకరిస్తాం" అని న్యూయార్క్‌లోని చైనా సమాచార గ్రంథాలయ భాషా విభాగానికి చెందిన అధికారి జాన్ టేమా. తెలిపారు.

బెదిరింపునకు జడవని లిథువేనియా

మాస్కో, ఏప్రిల్ 15:

లిథువేనియా తన స్వతంత్ర రిపబ్లిక్ ప్రకటనను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆర్థిక దిగ్బంధనం విధిస్తామని రష్యా అధ్యక్షులు గోర్బచెవ్ ప్రకటించిన దరిమిలా లిథువేనియా అధికారుల ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించటం మొదలుపెట్టారు. గోర్బచెవ్ విధించిన గడువు ఆదివారం సాయంత్రంతో ముగిసిగలదు.

ఈ దిగ్బంధం మూలంగా చాలా పరిశ్రమలు మూసపడే అవకాశం వున్నదని, కాని, సోవియట్ రిపబ్లిక్‌లు మైఖేల్ గోర్బచెవ్ ప్రకటనను పాటించరని, ఆ విధంగా ఆర్థిక దిగ్బంధనం విఫలమవుతుందని అధికారులు తెలియజేశారు.

రష్యా నిత్యావసరకుల రవాణాను ఆపివేసి ఆర్థిక బ్రంధనం విధిస్తే పశ్చిమ దేశాలతోఆర్థిక సంబంధాలు ఏర్పరచుకుంటామని, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్‌లతో చలు జరిపి లిథువేనియా ప్రత్యేక కరెన్సీ ముద్రిస్తుందని లిథువేనియా ప్రధాన మంత్రి కజిమిరా ప్రున్స్‌కెనె తెలిపినట్టు వియుట్ వార్తా సంస్థ టాస్ శనివారరాత్రి తెలియజేసింది. సరుకుల రవాణాకోసం రష్యాలోని వివిధ వాణిజ్య సంస్థలతో లిథువేనియా నేరుగా ఒప్పందాలు చేసుకుంటుందని మాజీ అధ్యక్షుడు వైటవుటస్ లాండ్స్‌బెర్గిస్ చెప్పారు.

మార్చి 11న లిథువేనియా చేసిన స్వేచ్ఛ రిపబ్లిక్ ప్రకటననుఉపసంహరించుకోవాలని, లేనిపక్షం నిత్యావసర సరుకుల రవాణాను ఆపివేయాల్సివస్తుందని, 48 గంటల గడువును విధిస్తూశుక్రవారం గోర్బచెవ్ చివరి హెచ్చరిక చేశారు. కాని లిథువేనియా అధికారులు స్థిరంగా తమ అభిప్రాయానికే కట్టుబడి ఉన్నారు.

సోమవారం ఈస్టర్ సెలవు దినం సందర్భంగా ఉత్సవాలు జరుగుకుంటున్నందున మంగళవారంవరకు గోర్బచెవ్ అల్టిమేటంపై చర్చించటానికి కూడ సమయంలేదని శ్రీ లాండ్స్‌బెర్గిస్ తెలిపారు.

రెండు రోజులలో దీనికి సమాధానం ఇవ్వటం అసాధ్యమని ఆయన టెలివిజన్‌లో ప్రసారమయిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

స్వేచ్ఛా ప్రకటనను తిరగదోడే సమస్యేలేదని ఆయన పదేపదే తెలియజేశారు. సోవియట్ యూనియన్‌కు గుండెకాయవంటి లిథువేనియా చర్యలు అభిప్రాయాలు కలిగిన రిపబ్లిక్‌ల అస్థిరతకంటె ధైర్యాన్ని ప్రదర్శించింది.

మార్కెట్‌లో 'వెల్వెట్' ఫేస్‌పౌడర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15:

వెల్వెట్ షాంపు తయారుచేసే ఫార్మాకెమ్ ప్రైవేట్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 'ఫేస్‌పౌడర్'ను విడుదల చేస్తున్నట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.కె.రాజ్‌కుమార్ చెప్పారు. ఈ పౌడరును ఇప్పటికే తమిళనాడు రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెడుతున్న ఈ



పౌడరు ప్రస్తుతం రెండు ప్యాక్‌లలో అభ్యమవుతుందనీ, 100 గ్రాముల ప్యాక్‌ధర 13 రూపాయలుకాగా 400 గ్రాముల ప్యాక్‌ధర 31 రూపాయలనీ ఆయన చెప్పారు. ఫార్మ్‌కెమ్ సంస్థ గత పది సంవత్సరాలుగా వెల్వెట్ షాంపు ప్యాకెట్లలో విక్రయిస్తున్నదనీ అయితే ఇటీవలే షాంపును సీసాలలో కూడా పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

'గూండాభర్త' నుంచికాపాడండి!

అంబర్‌పేట, ఏప్రిల్ 15:

'శివ' సినిమాలో గూండాగా నటించి, నిజజీవితంలో కూడా గూండాగా జీవిస్తున్న తన భర్త లక్ష్మీనారాయణ తనను హింసిస్తున్నాడని అంబర్‌పేటకు చెందిన

ఉమారాణి

శ్రీమతి ఎదిరి ఉమారాణి పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది.

తనభర్త అనేకసార్లు తన కడుపుపై తన్నడం మూలంగా గర్భస్రవం అయిందని, పిల్లలుపుట్టరని తెలుసుకొని పెళ్ళిలో పెట్టిన బంగారునగలను అమ్ముకున్నాడని ఇంకా తెమ్మని ఇంటి నుండి వెళ్ళగొట్టాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

గత నాలుగు సంవత్సరాల క్రితం దెబ్బయిచేల వ్యయంతో ఘనంగా పెళ్ళి జరిపిందినా నెల రోజుల తర్వాత తన కూతురును పలురకాల హింసలకు గురిచేస్తూ, ఇంకా నగలు డబ్బులు తెమ్మని తను అల్లుడు లక్ష్మీనారాయణ ప్రతిరోజు వేధిస్తుండేవాడని ఉమారాణి తల్లి శ్రీమతి గార్లపాటి వీరమణి కూడా పోలీసులకు తెలియజేసింది.

ఒకసారి వరుసగా మూడురోజులపాటు హింసలకు గురిచేసి ఇల్లంతా కిరోసిన్ పోసి కాల్చివేస్తానని బెదిరించి, కాపురం ఉండడానికి వేరొకప్రాంతానికి రమ్మనికోరాడని, తన ప్రాణానికి ముప్పులేదని తన తల్లిదండ్రులకు వ్రాసి ఇవ్వాలని

పోలీసులకు అడపడుచు మొర

ఉమారాణి కోరిందని, అందుకు నిరాకరించిన లక్ష్మీనారాయణ నీ అంతుచూస్తానని నీవాళ్ళను చంపివేస్తానని బెదిరించివెళ్ళి పోయాడని శ్రీమతి వీరమణి తెలిపింది.

పెళ్ళినాడు తనవాళ్ళు పెట్టిన ఐదు తులాల బంగారు నెక్లెసును అమ్మి ఆలో, ఆ తర్వాత జావాసైకిల్ మోటారు కొని, అదికూడా అమ్మివేసి మిత్రులతో కలిసి త్రాగి డబ్బంతా ఖర్చుచేశాడని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో శ్రీమతి ఉమారాణి పేర్కొన్నది.

తన బావ శ్రీనివాసు, అన్న చంద్రశేఖర్ సహాయంతో ఒక కిరాణాషాపు నడిపేదాన్నని, రోజు 20 రూపాయలు ఇవ్వకపోతే నా ఒళ్ళు హోనం చ